వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
ఆదివారం 29, డిసెంబర్ 2024
16 పేజీలు

## ఉద్యానవనంలో సౌకర్యాలు కల్పించాలి

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



ప్రభాతవార్త ప్రతినిధి జయశంకర్ భూపాలపల్లి : ఉద్యానవనంలో సౌకర్యాలు కల్పించాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. శనివారం భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధి సుభాష్ కాలనిలోని ఆచార్య జయశంకర్ ఉద్యానవనాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ శనివారం పరిశీలించారు.

16లో...

# ఈ ఆహ్లాదం.. ఎంతో అద్భుతం



బ్లాక్ బెర్రీ ఇక నుంచి ఆహ్లాదానికి నో వర్రీ

హైమాస్ లైట్లు విరాజిల్లె వెలుతురు

మొండ్యాల తోగులో అటవీ అందాలు విరబూసె

లవ్వాల బస్టాండ్ ఎదురుగా కాలినడకన దారి

తాడ్వాయి, ప్రభాతవార్త (డిసెంబర్ 28): ఈ ఆహ్లాదం ఎంతో అదుతమని మంచె (బ్లాక్ బెర్రీ)ని సందర్శించిన వాళ్లు అంటున్నారు. ఇంతటి కనువిందు చేసే ప్రాంతం మరెక్కడా లేదనుకుంటా అనేవిధంగా ఉంది. అడవిలో విహరిస్తూ, అటవి అందాలను చూసెందుకు వచ్చే పర్యాటకులు కోసం అటవీశాఖ పసందైన వెన్నెల కురిపించే విధంగా హరివిల్లును మురిపించే హైమస్ లైట్లను పెట్టారు. ములుగు జిల్లాలోని తాడ్వాయి, పస్రా మధ్యలో లవ్వాల బస్టాంట్ ఎదురుగా అడవిలో వాహనాలు ఏడు కిలో మీటర్లు వాగులు వంకలు దాటితే మొండ్యాలతోగు ఓడ్డున మంచె ఉంటుంది. ఈ మంచె ఎక్కి చూస్తే ఎటు చూసినా 50 కిలో మీటర్ల విస్తీర్ణంలో అడవీలో ఏం జరుగుతుందో తెలుస్తుంది.

2 లో..

## లక్షల్లో అద్దె బకాయిలపై ఆర్టీసి కన్నెర్ర

- ఆర్టీసి అధికారుల హైడ్రామా మధ్య ఆక్రమణలు తొలగింపు
- రూ.11లక్షల అద్దె బకాయి కట్టని వ్యాపారస్తులు
- అక్రమంగా వ్యాపారం నిర్వహిస్తున్న 10 దుకాణాలను జేసీబీ సహాయంతో కూల్చివేసిన ఆర్టీసీ అధికారులు



వెంకటాపురం అర్బన్: భద్రాచలం ఆర్టీసీ డిపో వెంకటాపురం బస్టాండు నందు అద్దె ప్రాతిపదికన దుకాణాల నిర్వహణకు టెండర్లు దక్కించుకున్న వ్యాపారులు 11 నెలలుగా అద్దె చెల్లించడం లేదు.

2 లో..

## ప్రజలతో కలిసి శాంతిభద్రతలు కాపాడుదాం

2 లో..

- గత సంవత్సరం కంటే 3.21 తగ్గిన క్రైం రేట్
- 2023లో 14731 కేసులు నమోదు
- 2024లో 14406 కేసులు నమోదయ్యాయి
- 2023లో 48 మర్డర్లు జరగగా..
- 2024లో 40 మర్డర్ కేసులు నమోదయ్యాయి
- ఈ ఏడాది కిడ్నాప్ కేసులు 7.45 తగ్గాయి
- రోడ్ ఆక్సిడెంట్లు 1558 నుండి 1434కు తగ్గాయి
- ముందస్తు చర్యలతో వరంగల్ కమిషనరేట్‌లో నేరాల అదుపు
- 2024 అన్యువల్ క్రైమ్ డాటా
- వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

హన్మకొండ బ్యూరో, డిసెంబరు 28,ప్రభాతవార్త: ప్రజలతో కలిసి శాంతిభద్రతలు కాపాడుదాం అని వరంగల్ సీపీ అన్నారు. శనివారం వరంగల్ పోలీసు హెడ్ క్వార్టర్స్ లో 2024 ఆన్యువల్ క్రైమ్ డాటా రిపోర్టు విలేఖరుల సమావేశంలో విడుదల చేశారు.



# ఈ ఆహ్లాదం.. ఎంతో అద్భుతం





మొదటి పేజీ తురువాయి..

అందాలువిరబూసె రివిల్లు!!రిఇల్లు అంటేఇదేనేమో అనెవిధంగా అటవీశా అదికారులు రూపొందించారు. మిరుమిట్లుగొలిపె విధంగా హైమస్ లైట్లవెలుతురు వస్తుంది. చల్లని వాతావరణం కలిగిస్తోంది ఆవిధంగ ఈ మంచను తీర్చిదిద్దారు. ఈమంచెను ఎవరైన సందర్శిస్తె బృందావనం లొఉన్నామఅనిపిస్తుంది. గతంలోకానినడకన వెల్లేది. కానిఇప్పుడు మాత్రం ప్రధినరోడ్డునుంచి మంచెదాక వాహనం వచేవిదంగారోడ్డు వేశారు. అందాలు, ఆహల్లాదం ప్రకృతిసిద్ధమైనవి లభించె ఈబ్లాక్ బెర్రీ మంచె మరొక దీవిని తలపిస్తుంది. ఈఅడవిలోకి వచ్చి ఒకరోజంతా ఉన్నచో ఆయుష్య పెరుగుతుందని మనశాస్త్రవేత్తలు అనడంమనం ఎప్పుడోకసారి వినెఉంటాము. మొండ్యాలతోగు పక్కనెదీనిని పారెస్టుఅధికారులు రూపొందించారు. అదృష్టంఏమిటంటె తెలంగానజిల్లాల్లోనె ఇటివంటిదిలేదు. ఆస్ట్రేలియలో చలికాలంలో బాగామంచు కురిస్తె ఇగ్లూలు ఇలాంటిగూడారాలె ఇసుకలో వేసుకోని రక్షించుకుంటారు. అదేతరహలో అటవీశాఖ అధికారులు మొండ్యాలతోగులో అనుకూలమైన ప్రాంతంఉంది. కాబట్టి ఆహల్లాదాన్ని ఏర్పాటు చేశారు. ..మంచెనుసందర్శించినమంత్రి తక్క, కలెక్టర్!!అటవీలో ఉన్నటువంటి మంచె(బ్లాక్ బెర్రి)ను మంత్రి సీతక్క, ములుగుకలెక్టర్ దివార్ సందర్శించారు. రాత్రిచాలాసమయం అక్కడఉండటం మంచెను పర్టకకేంద్రంగ ఏర్పాటు చేయించారు కోట్లనిధులు కేంద్రంమంజూరి చేశారు ఈనిధులతొ బ్లాక్ బెర్రీని పర్యటకులకు దోహదపడేవిధంగా తయారుచేశారు. మంచెనురూపొందించిన పనులు అన్నిమంత్రి, కలెక్టర్ పరశీలించి పారెస్టు అధికారులను అభినందిచారు. ఇలాంటి పర్యాటకకేంద్రం ఉమ్మడివరంగల్ జిల్లాలోనె కాదు హైద్రాబాద్ రాష్ట్రంలో రెండుమాత్రమె ఉన్నాయని అటవీశాఖ పైఅధికారులు అంటున్నారు. దీనిలోకిందిబాగాన ఇసుకలో గూడారాలు కూడఏర్పాటు చేశారు. ఇద్దరు వ్యక్తులు మాత్రం ఈఆహల్లాదకరమైన అటవీలో విహరించ వచ్చును. ..పర్యాటకులకు మంచి ఆహ ల్లాద ప్రాంతం!! ఏజెన్సీప్రాంతమైన ఈఅటవీలో పర్యాటకులు వచ్చెవిధంగా ఏర్పాట్లు చేయడం మంచిశుభసూచకమని అంటున్నారు దేశ, విదేశాల పర్యాటకులు విహరించేందుకు వీలుకలుతుంది. ఈవిషయం వెలుగులోకి వస్తె మాత్రం పొరుగుదేశాలనుంచి చాలామంది వస్తారని అంటున్నారు. విధేస్తులు అడవిలొ విహరించుటకు సౌకర్యాలు లేకపోవడంతొ పస్రాతర్వాత జలగలంచవాగు, కొండపర్తి దామెరవాయిలోని సూరగొండయ్య గుట్టను సందర్శించి, రాతిగుహలని చూసి ఆహల్లాదాన్ని పొందుతున్నారు. ములుగుజిల్లాలొనె బోగొత జలపాతం బాగుంటుందని వెల్తున్నారు. హైవేరోడ్డుకు ఈఅద్భుతమైనది ఉండటం ఇక్కడ రెస్టారెంటును కూడాఏర్పాటుచేసినట్లు అంటున్నారు ఇక్కడికివచ్చిన సందర్శకులు తినుబండారాలకోసం ఎక్కడికి వెల్లవలసిన అవసరంలేదని ఇక్కడఉన్నాయని తెలుపుతున్నారు. ..ఇంకాఏర్పాటుచేసె పనులు!! రలోనె ప్రారంభం అడవీలో తాడ్వాయి సమీపంలొ అటవీశాఖ రూపొందించిన మంచె బ్లాక్ బెర్రీ ని అన్నివిధాలురూపొందించి అన్నిహంగులు ఉండెవిధంగా ఈబ్లాక్ బెర్రీ దోహదపడుతుంది. దేశ,విదేశాలకు చెందిన వారేకాకుండా ఉమ్మడివరంగల్ జిల్లాల్లాలకు చెందిన వాళ్లుఈబ్లాక్ బెర్రీని సందర్శించి ఆనందాన్ని, ఆహల్లాదాన్ని పొందవచ్చును. ఇంకాఏర్పాటు చేసెపనులు చాలాఉన్నాయని అటవీశాఖ ఉన్నతాదికారులు తెలిపారు. త్వరలోనె దీనినిప్రారంబించడం జరుగుతుందని తెలిపారు. ఓఏడాదికాలంగా అడవిలో బ్లాక్ బెర్రీని రూపొందించాలని అనుకుని మాష్టర్ ప్లాన్ వేసుకుని అందరంకలసి ఈఆహల్లదకరమైన దీవినఏర్పాటు చేశారు ..కోరుకున్నబోజనం, క్రీడా ప్రాం గనం,,!! డ్లాలతోగులో పర్యటకశాఖ ఏర్పాటుచేసి మరోహనిమూన్ లో రకరకాలవంటకాలు ఉన్నాయి. అంతెకాకుండా షటిల్, బాలీబాల్ ఆడుకునెందుకు క్రీడామైదానం కూడఏర్పాటు చేశారు. మంత్రిసీతక్క ట్రాయల్ రన్ కూచేశారు. ఈప్రాంతం పర్యటకంగ ఎంతఅద్భుతంగా ఉంటుందో ఒక్కసారిసందర్శిస్తెనె తెలుస్తుందని అంటున్నారు. హైమస్ లైట్లవెలుతురులో పందిరికింద చల్లటిఆహల్లాదంలో విహరిస్తుంటె స్వర్గలోకంలొ ఉన్నట్టుందని అంటున్నారు. ఈక్రీడలతో శరీరమంతా ఉల్లాసంగా ఉంటుంది.



# ప్రజలతో కలిసి శాంతిభద్రతలు కాపాడుదాం



మొదటి పేజీ తురువాయి..

నేరాల నియంత్రణలో భాగంగా పోలీసులు తీసుకున్న ముందస్తూ చర్యలతో వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఈ ఏడాది నేరాలు అదుపులో వుండటంతో పాటు తగ్గు ముఖం పట్టినట్లుగా వరంగల్ పోలీస్ కమిషనర్ తెలియజేసారు. పోలీస్ కమికషనర్ వరంగల్ పోలీస్ కమిషనరేట్ 2024 సంబంధించి క్రైమ్ రౌండప్ మీడియా సమావేశాన్ని శనివారం కమిషనరేట్ కార్యాలయములో ఏర్పాటు చేసారు. ఈ సమావేశంలో పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ. వరంగల్ కమిషనరేట్ పోలీసులు ముందస్తూ ప్రణాళికలు, సమాచారంతో నేరాలను పూర్తి స్థాయిలో నియంత్రించడం జరిగిందని. ముఖ్యంగా పోలీసులు నేరాలను కట్టడి చేయడంతో పాటు, నేరస్తులను పట్టుకోవడంలో సాంకేతిక పరిజ్ఞానం కీలకంగా మారిందని పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ గత ఏడాదితో పాటు ప్రస్తుత ఏడాది జరిగిన నేరాలకు వ్యత్యసాలను పోలీస్ కమిషనర్ మీడియా ప్రతినిధులకు వివరించారు. ఇందులో ప్రధానంగా ప్రస్తు త సంవత్సరం 14,406 కేసులు నమోదు కాగా గత ఏడాది కన్న 3.21 శాతం కేసులు తక్కువగా నమోదు కాబడ్డాయని. అదే విధంగా గత సంవత్సరణ గణాంకాల అధారంగా చేసుకోని ప్రస్తుత సంవత్సరంలో హత్య లు 16.67 శాతం తగ్గాయని, అలాగే ఆస్తినేరాలకు సంబంధించి స్వల్పంగా 2.23 శాతం తగ్గడంతో పాటు 11 కోట్ల81 లక్షల రూపాయల విలువ గల చోరీ సోత్తును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వీటితో పాటు వరంగల్ కమిషనరేట్ పోలీసులు వివిధ రాష్ట్రాలకు చెందిన 18 అంతరాష్ట్ర దొంగలను అరెస్టు చేయడం జరిగిందని. మహిళలపై నేరాలకు సంబంధించి 11 శాతం, మోసాలు 16 శాతం, అపరహణ 7.45 శాతం చోప్పున గత సంవత్సరం కన్నా తక్కువ కేసులు నమోదయినాయి. అలాగే పోలీసులు తీసుకున్న ప్రత్యేక చోరవ వలన ఏడాది రోడ్డు ప్రమాదాలను నివారించడంలో కమిషనరేట్ పోలీసులు విజయం సాధించారు. ఇందులో గతే ఏడాది 1558 రోడ్డు ప్రమాదాలు జరగగా, ప్రస్తుత సంవత్సరంలో 1434 రోడ్డు ప్రమాదాల కేసులు నమోదయినాయని, అలాగే ఈ రోడ్డు ప్రమాదాల్లో గత సంవత్సరం 499 మంది మరణించగా, ఈ ఏడాది 417 మంది మరణించారు. గత సంవత్సరం కన్నా 12.30 శాతం తక్కువగా రోడ్డు ప్రమాదాల కారణంగా సంభవించే మరణాలు తగ్గించబడ్డాయని. సైబర్ నేరాలకు సంబంధించి 772 కేసులు నమోదు కావడంతో పాటు సైబర్ నేరాగాళ్ళ నుండి సుమారు ఒక కోటి 30 లక్షల రూపాయలను తిరిగి స్వాధీనం చేసుకోబడిరదని. మత్తు పదార్థాల నియంత్రణలో భాగంగా పోలీసులు తీసుకున్న చర్యల్లో భాగంగా 147 కేసుల్లో సుమారు 2కోట్ల 63లక్షల రూపాయల విలువ గల గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకోవడంతో పాటు 321మంది నేరస్తులు అరెస్టు కాబడ్డారు. నేరాలకు సంబంధించి పోలీసులు ౖనెపుణ్యంతో కూడిన దర్యాప్తు చేయడంతో పాటు తగిన సాక్ష్యాధారాలు కోర్టుకు సమర్పించడంతో 2462 మందిపై నేరాలు నిరూపణ కావడంతో శిక్షలు విధించబడ్డాయి. ఇది గతే ఏడాది కంటే 42 శాతం ఎక్కువగా నమోదయిందని పోలీస్ కమిషనర్ తెలియజేసారు. ఈ సమావేశంలో ఈస్ట్‌జోన్ డిసిపి రవీందర్, ఎ.ఎస్పీ మనాన్ భత్, అదనపు డిసిపి రవి, ఎసిపిలు జితేందర్ రెడ్డి, డేవిడ్‌రాజు, ఇన్స్‌స్పెక్టర్లు శ్రీనివాస్, కరుణాకర్ పాల్గోన్నారు.



# లక్షల్లో అద్దె బకాయిలపై ఆర్టీసి కన్నెర్ర

మొదటి పేజీ తురువాయి..

అద్దె చెల్లించకుండా అక్రమంగా వ్యాపారం చేస్తూన్న దుకాణదారులను ఆర్టీసీ అధికారులు పలుమార్లు హెచ్చరించిన స్పందించడం లేదని తెలిసింది. ఈ క్రమంలో భద్రాచలం డిపో నుంచి శనివారం 80 మంది వచ్చిన ఆర్టీసీ డిపో అధికారులు,సిబ్బంది హైడ్రామా మధ్య అద్దె కట్టకుండా అక్రమంగా వ్యాపారం చేస్తున్న పది దుకాణాలను జెసిబితో కూల్చివేశారు. భద్రాచలం డిపో టీజీఎస్‌ఆర్టిసి పరిధిలోని వెంకటాపురం బస్టాండ్ నందు 21 దుకాణాలకు 10 ఉంటూ 10 ఖాళీ స్థలంలో వ్యాపారాలు నిర్వహించుకునేందుకు టెండర్ల ద్వారా ఎంపిక చేశారు.



అందులో 19 నవంబర్ 2023న 4 దుకాణాలకు టెండర్ అగ్రిమెంట్ గడువు ముగిసింది. అద్దె సక్రమంగా చెల్లించడం లేదంటూ 1 డిసెంబర్ 2023న ఒక దుకాణం, 9జనవరి 2024న మూడు దుకాణాలు ఆర్టీసీ అధికారులు టెర్మినేట్ చేశారు. పది దుకాణాల నిర్వహణకు సంబంధించి ఆరు నెలల క్రితం టీజీఎస్‌ఆర్టిసి అధికారులు భద్రాచలం ఆర్టీసీ డిపో నందు టెండర్లు నిర్వహించారు. ఆ టెండర్ల నిర్వహణలో షాప్ నెంబర్ 4, 5, 11, 12, 19 ,21 దుకాణాలకు టెండర్లు పడ్డాయి. మిగతా ఐదు షాపుల నిర్వహణ కొరకు ఎవరు ముందుకు రాలేదు. మరొక ఐదు దుకాణాలకు టెండర్లు నిర్వహించకపోవడంతో ఎవరు ముందుకు రాలేదు. అధికారులు బకాయలు చెల్లించాలని హెచ్చరించినా... గడువు పెట్టిన వ్యాపారులు...గడువు ముగిసిన దుకాణాలు ఆర్టిసి కాంప్లెక్స్ నందు స్వచ్ఛందంగా తొలగించుకోవాలని లేదంటే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వ్యాపార సముదాయాల నిర్వాహకులను డిపో మేనేజర్ బి.తిరుపతి పలుమార్లు సున్నితంగా హెచ్చరించారు. అయినా ఎవరు స్పందించకపోవడంతో బస్టాండ్ ఆవరణలో దుకాణదారులతో సమావేశం ఏర్పాటు చేశారు. దుకాణాల తొలగింపుకై పలుమార్లు నోటీసులు అందించినా ఎవరు స్పందించకపోవడంతో అద్దె బకాయిలు చెల్లించకుండా అక్రమంగా వ్యాపారం నిర్వహిస్తున్న దుకాణాలను శనివారం జెసిబి తో కూల్చివేత పనులు చేపట్టారు.

# ఫ్లెక్సీలతో పార్టీ కార్యాలయాన్ని తలపిస్తున్న పోలీస్ స్టేషన్

**పోటా పోటిగా పాలకవర్గ ఫ్లెక్సీలు**

**అంబేడ్కర్ సెంటర్‌లో సైతం**

**ఇదే పరిస్థితి**

**ఇబ్బందికరంగా ఫ్లెక్సీలు వెలుస్తున్నా**

**అధికారులు పట్టించుకోవడం**

**లేదని ఆరోపణ**



నెల్లికుదురు,డిసెంబర్ 28,(ప్రభాతవార్త:

మండల కేంద్రంలో పండుగలు, పుట్టిన రోజులు,వచ్చే పండుగలు, అడ్వాన్సు శుభాకాంక్షల పేరుతో ప్రభుత్వ స్థలాల్లో, ప్రజలకు ఇబ్బందిగా మారే ప్రదేశాల్లో, నడి రొడ్డు అంబేడ్కర్ విగ్రహం వద్ద ఒక్క ఫ్లెక్సీ పోతే మరో ఫ్లెక్సీ ఈ జాగ నాదే,ఈ ఫ్లెక్సి కట్టె ప్రదేశం నాదే అనే రీతిలో పాలకపార్టీలో పోటా పోటీగా ఫ్లెక్సిలను ఏర్పాటు చేసుకుంటున్నారని ప్రజలకు ఇబ్బంది కలిగించే ప్రదేశాల్లో ఫ్లెక్సిలు ఏర్పాటు చేసుకోవడానికి గ్రామపంచాయతీ ఏలా పర్మిషన్ ఇస్తుందని, ఒక వేళ ఇచ్చినా ఎన్ని రోజులు ఫ్లెక్సి ఉండాలనే నిబంధనలు లేకుండా మండల కేంద్రంలో ఫ్లెక్సిలు ఏర్పాటు చేస్తున్న వైనంపై మండల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ప్రజలకు ఇబ్బందిగా ఉన్నా ఈ ఫ్లెక్సిలు నెల్లికుదురు గ్రామ ప్రత్యేక అధికారికిగానీ,పంచాయతీ కార్యదర్శికి గాని కనపడుట లేదా అని,ప్రమాధాలు జరిగితే బాద్యులు ఎవ్వరని ప్రజలు ప్రశ్నిస్తున్నారు?

**ఫ్లెక్సీలతో పార్టీ కార్యాలయాన్ని తలపిస్తున్న పోలీస్ స్టేషన్ ఆవరణ :** మండల కేంద్రంలో భస్టాండ్ ఆవరణతోపాటు పోలీస్‌స్టేషన్ ప్రవారిగోడ ముందు వివిద సైజులతో కూడిన ఫ్లెక్సిలు ఏర్పాటు చేస్తుండటం,దానికి తోడు నెలలుగా ఫ్లెక్సిలు తొలగించడక పోవడంతోపాటు పుట్టిన రోజు,అనంతరం పండుగలు, ప్రత్యేక శుభాకాంక్షల పేరుతో ఫ్లెక్సిలు ఏర్పాటు చేసుకున్న ప్రదేశాన్ని శాశ్వతంగా ఫ్లెక్సిలతో నిండే ఉంటున్నాయని,దీనితో ఇది పోలీస్‌స్టేషనా..? పాలకపార్టీ కార్యాలయం అనే రీతిలో తయారైందని పలువురు మేధావులతోపాటు ప్రజలు గ్రామాల్లో చర్చనీయాంశంగా చర్చించుకోవడం విశేషం. ఇంతా జరుగుతున్న పోలీస్‌లు కనీసం తమ కార్యాలయ ఆవరణ ప్రవారిగోడ ముందుగా ఉన్న ఫ్లెక్సిల ఏర్పాటుపై నియంత్రించిదం లేదని కారణమేమై ఉంటుందనే సందేహాలు ప్రజల్లో వెలువెత్తుతున్నాయి.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

గార్ల, డిసెంబర్28 (ప్రభాతవార్త:



ఇటివల మృతిచెందిన మండల పరిధి ముల్కనూరు గ్రామానికి చెందిన రాసమల్ల తిరుపతమ్మ కుటుంబానికి సొసైటి చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్ యూత్ ఆద్వర్యంలో ఆర్థిక సహాయం అందజేశారు. శనివారం యూత్ ఆద్వర్యంలో ముల్కనూరు గ్రామంలోని మృతురాలి కుటుంబాన్ని సందర్శించి ఆమే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు. ఈసందర్భంగా అధైర్యపడోద్దని మనోధైర్యం అందిస్తు కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలిపి దశదిన కర్మలకు గాను 50కేజీల బియ్యంను అందించారు. ఈకార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల అద్యక్షులు అందనాల రాజీవ్‌నాయుడు, యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు షేక్ యాకూబ్‌పాష, కిష్టాపురం యూత్ నాయకులు భూక్య రామ్‌కుమార్, యూత్ కాంగ్రెస్ నాయకులు అవదుర్తి రాము, ముల్కనూరు కాంగ్రెస్ పార్టి నాయకులు సతీష్, మదార్, వీరబాబు, తదితరులున్నారు.

## విద్యార్థి పోరాటాల వేగుచుక్క ఎస్ఎఫ్ఐ

**ఎస్ఎఫ్ఐ 55వ ఆవిర్భవ వేడుకలు**

**- ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎల్.మూర్తి**

ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 28 (ప్రభాతవార్త :



విద్యార్థి ఉద్యమాల పోరాటాల వేగుచుక్క ఎస్ఎఫ్ఐ అని ఉస్మానియా యూనివర్సిటీ రీసెర్చ్ స్కాలర్ ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎల్.మూర్తి తెలిపారు. శనివారం ఎస్ఎఫ్ఐ కాకతీయ యూనివర్సిటీ కమిటీ ఆధ్వర్యంలో యూనివర్సిటీ మొదటి గేటుముందు ఎస్ఎఫ్ఐ 55వ ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మూర్తి ముఖ్యఅతిథిగా హాజరై స్వాతంత్రం ప్రజాస్వామ్యం సోషలిజం అనే నినాదంతో ఉన్న జెండాను ఆవిష్కరించారు. అనంతరం స్వీట్లు పంచుతూ సంబరాలు జరుపుకున్నారు . ఈసందర్భంగా వారు మాట్లాడుతూ 1970లో డిసెంబర్ నెలలో ఎస్ఎఫ్ఐ కేరళ రాష్ట్రంలోని త్రివేంద్రంలో ఏర్పడిందన్నారు. విద్యార్థుల సమస్యలే లక్ష్యంగా ఎన్నో విజయాలు సాధిస్తూ పోరాటాలను కొనసాగిస్తూ ఈ భారతదేశంలో అతిపెద్ద విద్యార్థి సంఘంగా అవతరించిందన్నారు. నాటినుండి నేటివరకు విద్యారంగ సమస్యలపై నిరంతరం పోరాటాలు నిర్వహిస్తూ ఈ భారతదేశంలో కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలను ప్రశ్నిస్తూ ముందుకు వెళుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం దాటిన కూడా ఇప్పటివరకు తెలంగాణ రాష్ట్రానికి విద్యశాఖమంత్రి లేకపోవడం సిగ్గుచేటు అన్నారు. ఇప్పటికైనా కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు దేశంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై స్పందించి విద్యారంగానికి అధిక నిధులు కేటాయించి ప్రభుత్వ విద్యసమస్యలను బాగుచేయలన్నారు. ఎస్ఎఫ్ఐ విద్యార్థినాయకులు స్టాలిన్, మంద శ్రీకాంత్, కళ్యాణ్, ప్రశాంత్, పరిమళ, జశ్వంత్, అరుణ్‌కుమార్, మల్లేష్, రాహుల్, సందీప్, రాజ్‌కుమార్, లయ, అనూష, ప్రవళిక, రవళి, రమ్య తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే చల్లా పరామర్శ

నడికూడ,ప్రభాతవార్త:



మండలంలోని పులిగిల్ల గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు నల్ల రాజిరెడ్డి అనారోగ్యంతో బాదపడుతూ వరంగల్ ఎంజిఎమ్‌లో బాదపడుతున్నందున పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి వరంగల్ ఎంజిఎమ్‌లో రాజిరెడ్డిని కలిసి పరామర్శించారు.ప్రస్తుత ఆరోగ్య పరిస్తితిని డాక్టర్‌లను అడిగి తెలుసుకున్నారు.మాజీ ఎమ్మెల్యే వెంట పరామర్శించిన వారిలో బీఆర్ఎస్ నాయకులు నిమ్మగడ్డ వెంకటేశ్వరావు ఉన్నారు.

## విద్యార్థుల పొలం బాట

నడికూడ,ప్రభాతవార్త:



హన్మకొండ జిల్లా నడికూడ మండలం చర్లపల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థులు నో బ్యాగ్ డే సందర్బంగా పొలం బాట పట్టి పొలంలో నాటు వేసే విదానాన్ని సందర్శించారు.ఆహార ఉత్పత్తుల కోసం రైతు పడే కష్టాన్ని విద్యార్థులు స్వయంగా చూసేందుకు పొలం బాట నిర్వహించినట్టు పాఠశాల ప్రధానోపాద్యాయులు అచ్చ సుదర్శన్ తెలిపారు.విద్యార్థి దశ నుండే వ్యవసాయపై అవగాహన ఉండాలని తమ ప్రాంతాల్లో పండే పంటలపై క్షేత్ర స్థాయి సందర్శన చేయడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాద్యాయులు అచ్చ సుధర్శన్‌తో పాటు గ్రామ మాజీ సర్పంచ్ చాడా తిరుపతి రెడ్డి,ఉపాద్యాయులు లకావత్ దేవా,కంచు రాజుకుమార్,అంగన్వాడి టీచర్లు లక్ష్మి,సంధ్య విద్యార్థులు పాల్గొన్నారు.

**స్కూల్ డ్రెస్‌లో ప్రధానోపాద్యాయులు :** ఇందులో భాగంగా ఈ కార్యక్రమంలో ప్రధానోపాద్యాయులు అచ్చ సుదర్శన్ స్కూల్ డ్రెస్‌లో కనిపించడం పలువురు అభినందనలు తెలియజేశారు.

## 20 కుటుంబాలు సిపిఎం పార్టీలో చేరిక

వెంకటాపురం అర్బన్, ప్రభాతవార్త :



వెంకటాపురం మండలం కే.కొండపురం గ్రామంలోని వివిధ పార్టీలకు చెందిన 20 కుటుంబాలు ములుగు జిల్లా సిపిఎం పార్టీ కార్యదర్శి బిరెడ్డి సాంబశివ ఆధ్వర్యంలో చేరారు. శనివారం గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజల కొరకు అనునిత్యం ప్రజా పోరాటాలు నిర్వహించే సిపిఎం పార్టీ పేద ప్రజానీకానికి ఎల్లవేళలా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. రాష్ట్రీయ రహదారి అత్యంత దారుణంగా ఉందని రోడ్డు నిర్మాణాన్ని చేపట్టడంలో ప్రభుత్వ అధికారులు నిర్లక్ష్యం కారణంగా ప్రజల అనేక అవస్థలు పడుతున్నారని, అనేక శ్వాసకోశ వ్యాధులకు గురికావాల్సి వస్తుందని, రోడ్డు నిర్మాణానికి కొరకు దశల వారి ఆందోళన చేపట్టాలని పిలుపునిచ్చారు. కే. కొండాపురం గ్రామస్తులకు గత కొద్ది సంవత్సరాలుగా నాయక పోడు (ఎస్టీ) సర్టిఫికెట్లు పొంది ఉన్నారని, కొద్ది రోజులుగా వీరంతా ఎస్టీలు కాదని ఎస్టీ సర్టిఫికెట్ ఇచ్చేందుకు రెవెన్యూ అధికారులు ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. సర్టిఫికెట్ పొందే వరకు పోరాట నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి గ్యానం వాసు, మండల కమిటీ నాయకులు కట్ల నరసింహాచారి, చిట్టెం ఆదినారాయణ, పరిశీల రాంబాబు, కాపుల వెంకటేశ్వర్లు, గ్రామస్తులు బాణారి సమ్మయ్య, గణేషు, శ్రీనివాసరావు, సురేష్, రాణి, ప్రభావతి, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## యాసంగిలో యాజమాన్య పద్ధతులతో అధికదిగుబడి సాధించాలి

గార్ల, డిసెంబర్28 (ప్రభాతవార్త:



యాసంగి వరిపంటలలో యాజమాన్య పద్దతులను అవలంభించి అధికదిగుబడి సాధించాలని మండల వ్యవసాయ అధికారి కావటి రామారావు రైతులకు సూచించారు. శనివారం ఆయన మండల పరిధి సత్యనారాయణ పురం గ్రామంలోని యాసంగి వరినాటును క్షేత్రస్థాయిలో సందర్శించి రైతుకలు పలు సూచనలు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు కాంప్లెక్స్ ఎరువులు సిఫారస్ మేరకే వినియోగించాలని, నేలలో కరగలేని బాస్వరం ఎరువులను కరిగించడానికి ఫోసాన్బబాక్టిరియా(పిఎస్‌బి)ని ఎకరాకు లీటరు ఆఖరు దుక్కిలో వేయాలని సూచించారు. జింకులోపంతో మొక్కలో ఎదుగుదల కోసం జింకుసల్ఫేట్‌ను ఎకరాకు 10కేజీలు కాంప్లెక్స్ ఎరువులో కలపకుండా విడిగా వేయాలని, మొక్కలోని రోగనిరోధక శక్తి పెరగడానికి మూరేట్ ఆఫ్ పోటాష్‌ను ఎకరాకు 30కేజీలు రెండు దఫాలుగా, యూరియాను 3సార్లు మోతాదుకు మించకుండా వేయాలని, తొలిదశలో ఉల్లికోడు, కాండం తొలిసే పురుగులు ఆశించకుండా కార్టాప్ హైడ్రోక్లోరైడ్ గులికలను వేసుకోవాలని రైతులకు సూచించారు.

## ఉపాధ్యాయులకు రెమ్యునరేషన్ చెల్లించాలి

గూడూరు, డిసెంబర్ 28, ప్రభాతవార్త



సమగ్ర ఇంటింటి సర్వేలో విధులు నిర్వహించిన ఉపాధ్యాయులకు రెమ్యునరేషన్ వెంటనే చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని టిపిటిఎఫ్ మండలశాఖ డిమాండ్ చేసింది. ఈమేరకు శనివారం గూడూరు ఎంపిడిఓ వీరస్వామికి సంఘ ప్రతినిధులు వినతిపత్రం అందజేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్వే నిర్వహణ విజయవంతంగా పూర్తయిందని, సర్వేలో సూపర్‌వైజర్లు, ఎన్యుమరేటర్లుగా వ్యవహరించిన వారికి రెమ్యునరేషన్ ఇస్తామని అప్పట్లోనే ప్రకటించిన ప్రభుత్వం సర్వే పూర్తయి నెల రోజులు కావస్తున్నా చెల్లింపు ప్రక్రియ చేపట్టలేదన్నారు. ఇప్పటికైనా సర్వేలో పాల్గొన్న ఉపాధ్యాయులకు రెమ్యునరేషన్‌తో పాటు డ్యూటీ సర్టిఫికెట్లు జారీ చేయాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ మండల అధ్యక్ష, కార్యదర్శులు ఈక ఆదినారాయణ, గండి ఉదయ్‌కిరణ్, ఊకె శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, రాజశేఖర్ పాల్గొన్నారు.

# కాటారం వార్త

## టీ షర్ట్ లు పంపిణీ

కాళేశ్వరం,డిసెంబర్ 28, ప్రభాతవార్త



మహాదేవపూర్ మండలం కాళేశ్వరం లోని శ్రీ లక్ష్మి దేవర ఆలయ పూజరులకు గ్రామానికి చెందిన ఎర్రోళ్ల స్వప్న రమేష్ దంపతులు సుమారు 30 టీ షర్ట్ లు పంపిణి చేశారు శ్రీ లక్ష్మి దేవర తల్లికి మొక్కుబడిగా ప్రతి సంవత్సరం ఆలయ సభ్యులకు టీ షర్టు పంపిణీ చేస్తానని అన్నారు రమేష్ దంపతులకు పూజారి కండెల చందు, ఇనుముల వెంకటేష్, పోలం లస్మయ్య, కండెల లచ్చయ్య,ఇనుముల కిష్టయ్య,ఇనుముల రాకేష్ సన్మానించారు.

## స్వామి వారి ఆలయానికి భక్తుల తాకిడి

కాళేశ్వరం, డిసెంబర్ 28, ప్రభాతవార్త



మహాదేవపూర్ మండలం కాళేశ్వరం పవిత్ర పుణ్యక్షేత్రమైన శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి వారి ఆలయానికి భక్తులు పోటెత్తారు ధనుర్మాసం శనిత్రయోదశి సందర్బంగా భక్తులు అధికంగా నవగ్రహా, కాలసర్ప, పూజలు నిర్వహించారు శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామివారికి అభిషేకం, శుభానంద అమ్మవారికి కుంకుమార్చనలు వివిధ పూజ కార్యక్రమాల ప్రసాదాల ద్వారా సుమారు 4,38, 000 ఆదాయం సమాకూరినట్టు ఆలయ అధికారులు తెలిపారు.

## కొనసాగుతున్న సిపిఐ శతజయంతి ఉత్సవాలు

రేగొండ, డిసెంబర్ 28 ప్రభాతవార్త :

భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 100 సంవత్సరాల ఉత్సవాలును పురస్కరించుకొని రెండవ రోజు జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండలం లో ఆ పార్టీ నాయకులు జెండా ఆవిష్కరించారు. జెండా ఆవిష్కరణను సిపిఐ జిల్లా సీనియర్ నాయకులు మామిడాల సమ్మిరెడ్డి ఎగురవేశారు. అనంతరం సిపిఐ సీనియర్ నాయకులు గుంటి చంద్రమోళి మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 26 డిసెంబర్ 1925లో కాన్పూర్ లో నిర్మాణం జరిగింది అని అన్నారు. దేశ స్వతంత్ర ఉద్యమంలో పాల్గొని బ్రిటీ సామ్రాజ్యవాదుల వ్యతిరేకంగా ప్రజలను సమీకరించి సంపూర్ణ స్వతంత్ర ఉద్యమానికి పిలుపునివ్వడం జరిగింది అని అన్నారు. కాన్పూర్ లో కమ్యూనిస్టులపై బ్రిటిష్ వారు అనేక కేసులు పెట్టారని, అయినా కూడా వాటిని ఎదిరించి కమ్యూనిస్టులు స్వతంత్ర ఉద్యమంలో పాల్గొన్నారు. స్వతంత్ర అనంతరం కూడా కమ్యూనిస్టు పార్టీ అనేక ప్రాంతాలలో భూమికోసం భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం అనేక పోరాటాలు నిర్వహించి పేద ప్రజల అండగా కమ్యూనిస్టు పార్టీ నిలిచింది అని అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో 4500 మంది కమ్యూనిస్టులు రక్తాన్ని చిందించి ప్రాణాలర్పించి లక్షలాది ఎకరాలు పేద ప్రజలకు పంచడం జరిగింది అని అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో నేటికీ పేద బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం ప్రభుత్వాలపై పోరాటాలు చేస్తూనే ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పైళ్ల శాంతి కుమార్, రేగొండ మండల కార్యదర్శి పెంట రవి, అన్నారపు రాజేందర్, చిగురుమామిడి మోహన్, కూరాకుల లలిత, భాగ్య, రాజమ్మ, కుదారి భవాన ఎడ్ల రాజయ్య కర్రు రఘుపతి, సాదు సారంగపాణి తదితరులు పాల్గొన్నారు.



## గోల్డ్ మెడల్ సాధించిన పసుల శ్రీకాంత్

మహాముత్తారం, డిసెంబర్ 28, ప్రభాతవార్త



పల్లెల నుంచి ప్రపంచ స్థాయి విజేతల కోసం సీఎం కప్ ను జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలంలోని స్థంభంపల్లి(పీపీ) గ్రామనికి చెందిన పసుల శ్రీకాంత్ డిసెంబర్ 16నుండీ 17డిసెంబర్ వరకు అథ్లెటిక్స్ లాంగ్ జంప్ మెన్ విభాగంలో గోల్డ్ మెడల్ సాధించి కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్ చేతుల మీదుగా మెమంటో అందుకున్నట్లు శనివారం ప్రకటించారు. డిసెంబర్ 30నుండీ జనవరి1 వరకు వరంగల్ జీల్లా లోని జే ఎన్ ఎస్ క్రీడా మైదానంలో జరిగే రాష్ట్రస్తాయి క్రీడాల్లో పాల్గొంటున్నారని జీల్లా క్రీడాల అధికారి చిర్ర రఘుతెలిపారు. శ్రీకాంత్ కోచ్ నాగరాజు పీఈ టీ ప్రభాకర్ స్థంభంపల్లి కార్యదర్శి బంటు సమ్మరాజు, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవి నాయక్ రాష్టస్థాయిలో కూడా మెడల్స్ తేవాలని అభినందనలు తెలిపారు.

## నల్లబెల్లిలో కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

నల్లబెల్లి, డిసెంబర్ 28, ప్రభాతవార్త



మండల కేంద్రం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ 140వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నల్లబెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిట్యాల తిరుపతిరెడ్డి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి మ ఆలోతు రమేష్, నల్లబెల్లి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వైనాల అశోక్, ప్రధాన కార్యదర్శి చార్ల శివారెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు పురుషోత్తం సురేష్, మండల కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ మాలోతు మోహన్, మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాలోతు చరణ్‌సింగ్, నల్లబెల్లి గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు బత్తిని మహేష్, రుద్రగూడెం అధ్యక్షులు అజ్మీర తిరుపతి, నందిగామ అధ్యక్షులు జంగిలి మోహన్, నారక్కపేట గ్రామ వర్కింగ్ ప్రెసిడెంట్ పోగుల కుమారస్వామి, బీసీ సెల్ మండల వైస్ ప్రెసిడెంట్ వైనాల పవన్, మాజీ ఎంపిటిసి మాలోతు ప్రతాప్‌సింగ్, తిప్పని లింగమూర్తి, కన్నెబోయిన సురేష్ పాల్గొన్నారు.

**నెక్కొండలో....**

మండల కేంద్రంలోని స్థానిక ఆర్అండ్‌బి గెస్ట్‌హౌస్‌లో కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ వేడుకలను నెక్కొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన నెక్కొండ మార్కెట్ కమిటీ ఛైర్మన్ రావుల హరీష్‌రెడ్డి కేక్ కట్‌చేసి మాట్లాడుతూ స్వాతంత్ర్యం తెచ్చిన పార్టీ తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన పార్టీ కాంగ్రెస్ అని గుర్తు చేశారు. స్వాతంత్ర్య ఉద్యమంలో ప్రత్యేక గొప్ప చరిత్ర కలిగిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట కోర్టు ఏజిపి అడ్వకేట్ బండి శివకుమార్, ఓబీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈదునూరి సాయికృష్ణ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రావుల మహిపాల్‌రెడ్డి, బొమ్మెరబోయిన రమేష్‌ద, ఓబీసీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి ఎడ్ల వెంకన్న, యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు ముద్రబోయిన శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## దొంగతనం కేసులో నిందితుడి అరెస్టు

పాలకుర్తి, డిసెంబరు 28 ప్రభాతవార్త :

పాలకుర్తిలోని చారగుండ్ల మల్లయ్య కాలనీలో లలితనివాసంలో ఇటీవల దొంగతనం చోటుచేసుకుంది. పోలీసులు కేసు నమోదు చేసి నిందితుడిని శనివారం అరెస్టు చేశారు. వివరాలను డీసీపీ రాజమహేంద్ర నాయక్ వెల్లడించారు. పాలకుర్తి మండలంలోని వావిలాలకు చెందిన సాయికుమార్ చెడు వ్యసనాలతో చోరీలకు అలవాటు పడ్డాడు. ఇటీవల లలిత నివాసంలో ఎవరూలేని సమయం చూసి రాత్రి దొంగతనానికి పాల్పడ్డాడు. తలుపులు పగలగొట్టి నివాసంలోని నగదుతోపాటు సుమారు నాలుగులక్షల విలువ చేసే బంగారు ఆభరణాలను ఎత్తుకెళ్లాడు. బాధితురాలు చేసిన ఫిర్యాదు మేరకు అట్టి ఆభరణాలను నిందితుడి నుంచి స్వాధీనం చేసుకున్నామన్నారు. నిందితుడు గతంలో కూడా లింగాలఘణపూర్‌లో రెండు, రాయపర్తిలో ఒకటి, జవహర్‌నగర్, కీసర, మేడిపల్లి తదితర పోలీస్‌స్టేషన్ల పరిధిలో దొంగతనాలకు పాల్పడ్డారన్నారు. ఈఏడాది ఫిబ్రవరిలో జైలుకు వెళ్లి సెప్టెంబర్లో బయటికి వచ్చాడని, అయినా తన నేరప్రవృత్తిని మానక మరల దొంగతనాలు చేస్తున్నాడన్నారు. ఏసీపీ వర్ధన్నపేట, స్పెషల్ టీంని ఏర్పాటు చేసి ముద్దాయిని పట్టుకుని అరెస్టు చేశామన్నారు. పాలకుర్తి సీఐ నిందితుడిని కోర్టుకు రిమాండ్ తరలించారన్నారు.

## కస్తూర్బా గాంధీ గురుకుల పాఠశాల విద్యార్థులకు తరగతులు నిర్వహించాలి

నల్లబెల్లి, డిసెంబర్ 28, ప్రభాతవార్త



కస్తూర్బా గాంధీ గురుకుల పాఠశాల విద్యార్థులకు తరగతులు నిర్వహించాలని నల్లబెల్లి డిప్యూటి తహసీల్దార్ ద్వారా కలెక్టర్‌కు ఏబీఎస్ఎఫ్ టీడీవీపీ ఆధ్వర్యంలో శనివారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా బట్టు సాంబయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా, ఉమ్మడి జిల్లా వరంగల్ జిల్లా వ్యాప్తంగా ఉన్న కస్తూర్బా గాంధీ గురుకుల పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయ బృందం గత 20 రోజుల నుంచి సమ్మెలో పాల్గొన్న తరుణంలో కస్తూర్బా గాంధీ గురుకుల పాఠశాలలో చదువుతున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ పేద విద్యార్థులకు తరగతులు లేకపోవడం వలన విద్యార్థులు తీవ్ర ఇబ్బంది పడుతూ విద్యను కొనసాగించే పరిస్థితి నెలకొందని అన్నారు. అదేవిధంగా రాష్ట్ర వ్యాప్తంగా కస్తూర్బా గురుకుల పాఠశాలలో పదో తరగతి విద్యార్థులు, ఇంటర్మీడియట్ విద్యార్థులు మార్చిలో పబ్లిక్ ఎగ్జామ్స్ ఉన్నందున విద్యార్థులకు ప్రతి రోజు స్పెషల్ క్లాస్ నిర్వహించవలసిన ఉపాధ్యాయులు సమ్మెలో ఉండడంతో విద్యార్థులకు తరగతులు నిర్వహించకపోవడం వలన విద్యార్థులు పరీక్షలో అర్హత సాధించలేని స్థితిలో నెలకొంటుందని అన్నారు. కావున రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి కస్తూర్బాలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించి కస్తూర్బాగాంధీ గురుకుల పాఠశాలలో యదావిధంగా క్లాసులు నిర్వహించే విధంగా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో చిరంజీవి, సురేష్, రామానాయకుడు, కనకరాజు, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఏజెన్సీ దళితులకు భూహక్కు రాజ్యాంగ బద్ధం

### తడికల శివకుమార్ బిఎస్పీ జిల్లా ఇన్ చార్జ్

వాజేడు ప్రభాత వార్త

భారత రాజ్యాంగం లోని ఆర్టికల్ 14 సమానత్వాన్ని తెలియ జేస్తుందని, ఇది రాజ్యాంగ ప్రాథమిక హక్కు అని చట్టం ముందు అందరూ సమానులే అని అది విషయాలకు వర్తిస్తుందని బహుజన్ సమాజ్ పార్టీ భద్రాద్రి జిల్లా ఇన్ చార్జ్ అన్నారు. వాజేడు మండలంలో బహుజన్ సమాజ్ పార్టీ మండల స్థాయి కార్యక్రమాలలో పాల్గొనటానికి వచ్చిన ఆయనకు వాజేడు మండలం లోని మండపాక గ్రామ ప్రజలు తమకు ఉన్న నివసించే భూమి,వ్యవసాయ భూమి విషయంలో అనేక ఇబ్బందులు ఉన్నాయని ఆయన దృష్టికి తీసుకురాగా భారత రాజ్యాంగం లోని జీవించే హక్కు,సమానత్వపు హక్కు ప్రకారం నివాసం,జీవన భృతికై చేసే వ్యవసాయ భూమిపై హక్కులు ఉన్నాయని...పాలకులు దళితులు,బిసిలు ఇతరత్రా పేదలు భారతదేశంలో ఎక్కడైనా హక్కులు కలిగి ఉంటారన్న విషయాన్ని మర్చిపోయారని అన్నారు. ఐదవ షెడ్యూల్ ప్రాంతంలో ఆదివాసీ ప్రజల హక్కులను కాపాడుతూనే బహుజన నిరుపేద వర్గాల సమస్యలను మానవతా దృక్పదంతో పరిష్కరించాలని అన్నారు.ఏజెన్సీ ప్రాంతాలలో బహుజన జనజాతులకు ఎదురవుతున్న భూ సమస్యలకు గత పాలక ప్రభుత్వాలే కారణమని,బాబా సాహెబ్ అంభేథ్కర్ ఐదవ షెడ్యూల్ ఏర్పాటు చేసే నాటికి అక్కడే నివసిస్తున్న వారందరినీ కొండా గిరిజనులను గా ఎస్టీ జాబితాలో చేర్చాలని సూచించినా అది అమలు కాకపోవడం వల్ల ఈ ఇబ్బందులు ఎదురవుతున్నాయని ప్రాథమిక హక్కులకు విఘాతం కలిగిస్తున్న ఈ నిర్ణయాలను బిఎస్పీ ప్రశ్నిస్తుందని,ప్రభుత్వాలు పరిష్కరించని ఎడల న్యాయ పోరాటాలకు ప్రజలను సన్నద్ధం చేస్తుందని,రాజకీయ అధికారం సాదించిన తర్వాత శాశ్వత పరిష్కారాలను చూపిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం నియోజక వర్గ అద్యక్షుడు కొండా చరణ్,నియోజక వర్గ ఉపాద్యక్షుడు కుమ్మరి రాంబాబు,నియోజక కార్యదర్శి సువ్వా వెంటేష్ , జాడి లక్ష్మయ్య కృష్ణయ్య , జాడి యాగయ్య కుమ్మరి సమ్మయ్య నాగేశ్వరావు సమ్మయ్య , మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



# రిజర్వేషన్‌ను వ్యతిరేకించిన కేయూ విద్యార్థి సంఘాలు

*ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 28 ప్రభాతవార్త :*

ఇడబ్ల్యుఎస్ రిజర్వేషన్‌వల్ల ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాల్లో తీవ్రమైన నష్టం జరుగుతుందని సమాజంలో వెనుకబడి ఉన్న బడుగు బలహీన వర్గాలకు ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల వల్ల ఆర్థికసామాజిక రాజకీయ రంగాలలో తీవ్రనష్టం జరుగుతుందని, జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు అమలు చేయాలని వివిధ విద్యార్థి సంఘలనాయకులు అన్నారు. కాకతీయ యూనివర్సిటీ ఎస్‌డీఎల్‌సీఈలోనీ జాఫర్ నిజాంసెమినార్ హాల్లో జరిగిన ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ వల్ల ఓబీసీ, ఎస్సీ, ఎస్టీ మైనారిటీ వర్గాలకు అన్యాయం అనే అంశంపై జరిగిన రౌండ్‌టేబుల్ సమావేశంలో పాల్గొన్న ఎంఎస్ఎఫ్ సీనియర్ నాయకులు



మందభాస్కర్, మందనరేష్, బొట్ల మనోహర్, హుస్సేన్‌నాయక్, గాదెపాక అనిల్‌కుమార్, అరేగంటి నాగరాజు, కామగోని శ్రావణ్, చాతర్ల సదానందం, వంశీకృష్ణ, మహారాజ్, సుభద్రశ్యామల, తిరుపతినాయక్, శ్రీధర్, బొట్ల కార్తీక్, వేణుగోపాల్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రాయపర్తి మండల కేంద్రంలో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన ఎస్ ఆర్ ఆర్ అధినేత

*రాయపర్తి ప్రభాతవార్త డిసెంబర్ 28*

వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలో ప్రగతి స్కూల్ ఆవరణలో... టాస్ వేసి క్రికెట్ ప్రారంభిస్తున్న బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు బిల్లా సుధీర్ రెడ్డి గారి సహాయ సహకార సారథ్యంలో నిర్వహిస్తున్న రాయపర్తి క్రికెట్ లీగ్ టోర్నమెంట్ ను కొబ్బరికాయ కొట్టి ప్రారంభించిన... శీళీళి ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి గారు ఈ కార్యక్రమం లో తీళీళీ మండల పార్టీ అధ్యక్షుడు మునవత్ నర్సింహా నాయక్, మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి,మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్ మాజీ రైతు బంద్ అధ్యక్షుడు



ఆకుల సురేందర్ రావు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి ..పూస మధు,మండల పార్టీ ఉపాధ్యక్షుడు ఎండీ నయీమ్ శీళీళి ఫౌండేషన్ ప్రతినిధి సురేందర్ రాథోడ్, స్థానిక మాజీ సర్పంచ్ గారే నర్సయ్య,మండల పార్టీ నాయకులు ముద్రబోయిన సుధాకర్, పోగులకొండ వేణు, సంకినేని ఎల్లస్వామి, ఉబ్బని సింహాద్రి, చందు సతీష్, ఐత రవి, ఎండీ మన్నాను,..తదితరులు పాల్గొన్నారు

## బిఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం ప్రథమ సంవత్సరం కాంటాక్ట్ తరగతులకు హాజరు కావాలి

### ఆచార్య సుంకరి జ్యోతి, ప్రిన్సిపాల్

*: ప్రభాతవార్త హనుమకొండ (విద్యా విభాగం)డిసెంబర్ 28:*

ఈ ఆదివారం డిసెంబర్ 29 వ తేదీన అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం కాంటాక్ట్ తరగతులను నిర్వహిస్తున్నట్లు ఆర్ట్స్ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ మరియు కోర్సు కోఆర్డినేటర్, అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం, ఆచార్య సుంకర జ్యోతి, కోఆర్డినేటర్ నిమ్మల రాజు తెలిపారు. ఇందులో భాగంగా ప్రథమ సంవత్సరం ఎంఏ ఇంగ్లీష్, తెలుగు, హిస్టరీ, ఎకనామిక్స్, సోషియాలజీ, పొలిటికల్ సైన్స్, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ అలాగే ఎమ్మెస్సీ ఫిజిక్స్, కెమిస్ట్రీ, బోటనీ, జువాలజీ మరియు మ్యాథమెటిక్స్, ఎం కామ్, లీలి.ళ్లీ మరియు తీలి.ళ్లీ తరగతులు ఉదయం 9:30 నుండి సాయంత్రం 5:00 గంటల వరకు నిర్వహిస్తామని విద్యార్థులు అందరూ సకాలంలో హాజరు కావలసిందిగా కోరారు.

## జాగృతి పోలీస్ కళాబృందం ఆధ్వర్యంలో డ్రగ్స్ గుట్కా మత్తుపదార్థాలపై అవగాహన కార్యక్రమం

*ప్రభాతవార్త సుబేదారి:*



శనివారం రోజు జాగృతి పోలీస్ కళా బృందం, వరంగల్ నగర పోలీస్ కమీషనర్ శ్రీ అంబర్ కిషోర్ ఝా ।శిళీ గారి ఆదేశాల మేరకు మధ్యాహ్నం 2:15 నుండి 4:00 గంటల వరకు సుబేదారి పోలీస్ స్టేషన్ పరిధిలోని శాయంపేట జాగీర్దు లో టీనేజ్ విద్యార్థులు గంజాయి డ్రగ్స్,గుట్క మత్తు పదార్థాల బారిన పడవద్దని,గంజాయి అమ్మిన సేవించిన 8712584473 మొబైల్ నెంబరుకు సమాచారమందించాలని చెప్తు, చదువు యొక్క ప్రాముఖ్యత,రోడ్డు ప్రమాదాలు, డయల్100,షీ టీమ్స్, తల్లితండ్రులు చెప్పిన విధంగా నడుచుకోవాలని,మరియు సైబర్ క్రైమ్స్ గురించి వివరంగ తెలియపరుస్తు, సైబర్ హెల్ప్ లైన్ నంబర్ 1930 గురించి తెలుపుతు పలు అంశాలపై పాటలు పాడినాము్ఱ్ర. అలాగే మ్యాజిక్ షో చేసినాము్ఱ్ర. ఈ కార్యక్రమానికి సుబేధారి శీ । ఫణి గారు,తిళీ। గార్లు ఇద్దరు,పోలీస్ కానిస్టేబుల్ ఆఫీసర్స్, స్కూల్ హెడ్ మాస్టర్ మేడమ్ గారు,టీచర్లు మరియు కళాబృందం ఇంచార్జి జూతిళీ। శ్రీమతి నాగమణి గారు, సభ్యులు,బీద్బి విలియమ్, వెంకటేశ్వర్లు, రత్నయ్య శిది పూల్ సింగ్ బ్ణీ, శ్రీనివాస్, నారాయణ, విక్రమ్ రాజు, చిరంజీవి,మరియు హై స్కూల్ విద్యార్థిని, విద్యార్థులు, కలిపి మొత్తం 180 మంది పాల్గొన్నారు.

## బీసీలకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

*ప్రభాతవార్తబాలసముద్రం*



:గత ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ బీసీలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, కామారెడ్డి డిక్లరేషన్ పేరిట ఇచ్చిన హామీలు అమలుపరచాలని ఈరోజు హనుమకొండ జిల్లా కేంద్రంలోని ధర్నా చౌక్ లో బీసీ ఆజాది యూత్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్ నేతృత్వంలో సత్యాగ్రహ దీక్ష చేపట్టారు, ఈ కార్యక్రమానికి రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు కుడికాల భాస్కర్ అధ్యక్షత వహించగా సీనియర్ జర్నలిస్టులు గడ్డం కేశవమూర్తి ప్రారంభించారు. దీక్షకు ప్రెస్ క్లబ్ జాయింట్ సెక్రటరీ బుర్ల నరేందర్, సీనియర్ జర్నలిస్టు సోమ శ్రీనాథ్ దీక్షకు మద్దతు తెలిపారు. బీసీ ఆజాది యూత్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్ మాట్లాడుతూ బీసీలం సంఘటితంగా ఉండి పోరాటం చేస్తామని అన్నారు, రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఇచ్చిన మాట ప్రకారం స్థానిక సంస్థల్లో బీసీలకు 42శాతానికి రిజర్వేషన్లు పెంచాలని డిమాండ్ చేశారు, లేని పక్షంలో ఉద్యమాలను విస్మృత పరుస్తామని తెలిపారు, జనాభాలో సగ భాగం ఉన్న బీసీలను అన్ని పార్టీలు మోసం చేస్తున్నయని, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చాలని అన్నారు, జనాభా ప్రాతిపదికన బీసీలకు అవకాశాలు లేక విద్య, ఉద్యోగ, వ్యాపార, రాజకీయ రంగాలలో నష్ట పోతున్నామని అన్నారు, బడ్జెట్ లో బీసీలకు చాక్లెట్ కొనుకున్నె డబ్బులు ఇవ్వడం లేదని, 7600 కోట్ల రూపాయల ఫీజు బకాయిలు పెండుగ్ లో ఉన్నాయని, రాష్టంలో బీసీ హాస్టల్స్, గురుకులాలలో విద్యార్థులు ప్రాణాలు పోతున్నాయని కానీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని అన్నారు, బీసీల పట్ల రేవంత్ రెడ్డి మోసపూరిత వైఖరి మార్చుకోవాలని అన్నారు. కూడా మాజీ చైర్మన్ సుందర్ రాజు యాదవ్, అల్ ఇండియా ఓబీసీ జేఏసీ చైర్మన్ సాయిని నరేందర్, ్ణ( పార్టీ రాష్ట్ర అధ్యక్షులు జిలుకర శ్రీనివాస్, బీసీ సంక్షేమ సంఘం బుట్టి శ్యామ్ యాదవ్, వడ్లకొండ వేణు గోపాల్, బీసీ ఉద్యోగుల సంఘం సందె మల్లయ్య, బీసీ ఐక్య సంఘర్షణ సమితి అధ్యక్షులు ఎదునూరి రాజమౌళి, బి ఆర్ ఎస్ నాయకురాలు పుస్పిత లయా, గౌడ సంఘం అధ్యక్షులు బొనగాని యాదగిరి గౌడ్ నాయకులు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ ఆజాది యూత్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వ్యాసబట్టు మధుసూదనా రాజు, ఉమ్మడి జిల్లా ఇన్చార్జ్ జినుకల లక్ష్మణరావు, వరంగల్ జిల్లా అధ్యక్షులు గజవెల్లి మనోహర్, రాష్ట్ర కార్యదర్శి బోయిని సంపత్ ముదిరాజ్, భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు ఖ్యాతం మహేందర్, ములుగు జిల్లా అధ్యక్షులు ఊరకొండ మురళి గౌడ్, హనుమకొండ డివిజన్ అధ్యక్షులు మహేందర్ తదితర నాయకులు పాల్గొన్నారు.




## కేయు మహిళల ఖోఖో జట్టు ఎంపిక

*ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 28 ప్రభాతవార్త :*



కాకతీయ యూనివర్సిటీ సౌత్‌జోన్ ఇంటర్ యూనివర్సిటీ మహిళల ఖోఖో జట్టును ఎంపిక చేసినట్లు క్రీడా కార్యదర్శి ఆచార్య వై వెంకయ్య శనివారం ఒకప్రకటనలో తెలిపారు. కాలికట్‌లోని యూనివర్సిటీ ఆఫ్ కాలికట్ నిర్వహించే పోటీలలో ఈ జట్టు పాల్గొంటుందని క్రీడా కార్యదర్శి తెలిపారు. ఈ సందర్భంగా క్రీడాకారులకు వైస్ ఛాన్సలర్ ఆచార్య కే . ప్రతాపరెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి అభినందనలు తెలిపారు.

## ఏబీవీపీ రాష్ట్ర మహాసభలు విజయవంతం

*ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 28 ప్రభాతవార్త :*



కాకతీయ విశ్వవిద్యాలయంలో ఏబీవీపీ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు పూజిత మాట్లాడుతూ సిద్దిపేటలో జరిగిన 43వ అఖిల భారత విద్యార్థి పరిషత్ మహాసభలు విజయవంతమైనట్లు తెలిపారు. రాష్ట్రంలో ఉన్నటువంటి విద్యారంగ స్థితి ప్రభుత్వ స్థితి అదేవిధంగా గురుకులాలపై తీర్మానాలు చేశారన్నారు. రాష్ట్రంలోని గురుకులాల్లో విద్యార్థులు పిట్టల్లా రాలిపోయినా కనీసం స్పందన కూడా లేకపోవడం దురదృష్టకరమన్నారు. ఈ కార్యక్రమంలో సాయి, సెక్రెటరీశివ, హరికృష్ణ, ఈశ్వర్, విష్ణు, సాయిప్రియ, అఖిల్, అభి, ఫణీంద్ర, పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మైలారం గ్రామంలో పెద్దమ్మ తల్లి గుడికి భూమి పూజ ప్రారంభించిన ముదిరాజులు

### పాల్గొన్న ఎస్ ఆర్ ఆర్ అధినేత

*రాయపర్తి ప్రభాతవార్త డిసెంబర్ 28 రాయపర్తి*

మండల కేంద్రంలోని మైలారం గ్రామంలో ముదిరాజుల ఆరాధ్య దైవమైన పెద్దమ్మతల్లి గుడి నిర్మాణం కోసం ముదిరాజులు పెద్ద ఎత్తున బయలుదేరి భూమి పూజ నిర్వహించారు. పెద్దమ్మ తల్లి గుడి నిర్మాణంలో భాగంగా తన వంతు సహాయం చేస్తానని ఎస్ఆర్ఆర్ అధినేత పరుపాటి శ్రీనివాస్ రెడ్డి భూమి పూజ చేసి, గుడి నిర్మాణం అలాగే చుట్టు ప్రహరి నా వంతు సహాయం సహాయం చేస్తా నేను చిన్నప్పటి నుంచి తిరిగిన పెద్దమ్మతల్లి గుడి వెంబడి నడుచుకుంటూ వెళ్లే వాళ్ళం పెద్దమ్మ తల్లి గుడి చూడగానే



భయం అనిపించేది, ఇప్పుడు అదే పెద్దమ్మ తల్లి గుడికి నేను భూమి పూజ చేసి నా పుట్టిన ఊరు యొక్క రుణం తీర్చుకున్నట్టు అనిపిస్తుంది. ముదిరాజులకు నేను ఎల్లవేళలా అండగా ఉంటానని తెలియజేస్తున్నానని మాట ఇచ్చారు. త్వరలో పూర్తి ఏ విధంగా అన్ని సహాయ సహకారాలు అందిస్తానని తెలియజేశారు ఇట్టి కార్యక్రమంలో, మైలారం గ్రామస్తులు, ఈదులకంటి రవీందర్ రెడ్డి కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు, ముదిరాజ్ సంఘం సభ్యులు, బోయిని కుమార్, బోయిని పెద్ద కుమార్, కుక్కల శ్రీను, కుక్కల కళ్యాణ్, ముదిరాజ్ సంఘం ఆడబిడ్డలు వివిధ గ్రామాల నుంచి ముదిరాజ్ బంధువులు పాల్గొన్నారు.

# విద్యార్థులు లక్ష్యాలను సాధించే దిశలో కృషి చేయాలి

ఇంటెలిజెన్స్ ఎస్పీ రమేష్



**ములుగు, డిసెంబర్ 28, ప్రభాతవార్త :** జడ్పీహెచ్ఎస్ వెంకటాపూర్ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ కార్యక్రమము మరియు వ్యక్తిత్వ విక్నాస నైపుణ్యం గూర్చి ప్రత్యేక కార్యక్రమం నిర్వహించుటకు డి రమేష్ సార్ ఇంటలిజెన్స్ ఎస్పీ గారు వెంకటాపూర్ గ్రామ వాస్తవ్యులు ఈ పాఠశాల పూర్వ విద్యార్థి తేదీ 28.12.2024 శనివారం రోజున విచ్చేసినారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రమేష్ సార్ మాట్లాడుతూ పిల్లలు స్వీయ క్రమశిక్షణ పట్టుదల, అంకిత భావంతో విద్యను అభ్యసించినట్లయితే ఉన్న స్థానము నుండి ఉన్నత స్థాయికి ఎదుగుతారని ప్రతి ఒక్కరు లక్ష్యాన్ని నిర్దేశించుకుని ఆ లక్ష్యాన్ని కనుగుణంగా అడుగులు వేయాలని పిలుపునిచ్చారు ప్రతిభకు పేదరికం అడ్డుకాకూడదని ఇష్టపడి కష్టపడి అనుకున్న లక్ష్యాన్ని సాధించాలని మీరు ఎదగాలని ఆసక్తి ఉంటే మిమ్మల్ని ఏ శక్తి కూడా ఆపలేదని రామాయణాన్ని ఉదాహరణగా తీసుకుంటూ తెలుగు భాష యొక్క మాధుర్యాన్ని విద్యార్థులకు వివరిస్తూ ఆద్యంతం ఉల్లాసంగా ఉత్సాభరితంగా విద్యార్థులను స్ఫూర్తి పొందేలా ఉదాహరణలతో సహా వివరిస్తూ మాట్లాడడం జరిగింది ఈ పాఠశాలలో పదవ తరగతి చదివి ఐఐటి బాసరలో సీట్లు సాధించిన బుస అక్షిత, కొట్టే శివకుమార్లకు పూర్ణ ఆనంద్ గోల్డ్ మెడల్స్ రమేష్ అంద జేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మరొక అతిథి ములుగు డిఎస్పి ఎన్. రవీందర్ గారు మాట్లాడుతూ టెక్నాలజీ వినియోగము సైబర్ నేరాల పట్ల విద్యార్థులు యువత జాగ్రత్తగా ఉండాలని పిలుపునిచ్చారు. పుస్తక పఠనం ద్వారా అపార జ్ఞానాన్ని సంపాదించు కోవచ్చని పోటీ పరీక్షల్లో మెలకువతో సాధన ద్వారా సాధించని దంటు ఏమి ఉండదని విద్యార్థులు ప్రతి ఒక్కరు తల్లిదండ్రుల నమ్మకాన్ని వమ్ము చేయకుండా కష్టపడి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాధిక, ములుగు డిఎస్పి రవీందర్ గారు అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ జరీనా బేగం, స్థానిక ఎస్సై సతీష్ పాఠశాల ఉపాధ్యాయులు జనగాం బాబురావు, అంబేద్కర్, మహేష్, సంధ్య, కిషోర్, జగన్మోహన్ రిటైర్డ్ ఉపాధ్యాయులు జగన్నాథం రమేష్ సార్ మిత్ర బృందం తదితరులు పాల్గొన్నారు.

# రైతుల భూములను ప్రైవేటుపరం చేయడం నిలిపివేయాలి

ఏఐకేఎఫ్ కోశాధికారి గుండెబోయిన చంద్రయ్య



**ములుగు, డిసెంబర్ 28 ప్రభాతవార్త :** భారతదేశ రైతుల భూములను ప్రైవేట్ పరం చేయడం ఆపాలి ఏఐకేఫ్ అఖిలభారత కిసాన్ ఫెడరేషన్ ఈరోజు బీహార్ స్టేట్ ముజఫర్పూర్ పట్టణములో అఖిలభారత కిసాన్ ఫెడరేషన్ జాతీయ కమిటీ సమావేశాలు జరుగుతున్నాయి. ఈ సమావేశానికి అధ్యక్ష వర్గంగా అనుభవదాస్ శాస్త్రి కృష్ణమోహన్ అధ్యక్ష వర్గంగా ఎన్నుకుని దేశవ్యాప్తంగా రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు రాబోయే రోజుల్లో సంఘాన్ని బలోపేతం చేసేసి కేంద్ర రాష్ట్ర కమిటీలను ఎన్నుకోవాలని దేశంలో సభ్యత్వాన్ని పెద్ద మొత్తంలో చేర్పించాలని చండీగఢ్లో ఆగస్టు 17న జాతీయ కమిటీ తీసుకున్న నిర్ణయాలు అమలు చేయాలని ఎజెండాతో ఈరోజు రేపు రెండు రోజులు కేంద్ర కమిటీ సమావేశాలు జరుగుతున్నాయి ఈ సందర్భంగా తెలంగాణ స్టేట్ కమిటీ కోశాధికారి గుండెబోయిన చంద్రయ్య మాట్లాడుతూ భారతదేశంలో సామ్రాజ్యవాదులు జాతీయగుతా పెట్టుబడిదారులు మీలాగా తై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి భారతదేశం వ్యవసాయ రంగాన్ని వారి కబంధహస్తాలులో తీసుకోవాలని బిజెపి ప్రభుత్వం ప్రయత్నాలు మొదలుపెట్టిందని అన్నారు. స్వాతంత్రానికి పూర్వం ఈస్టిండియా కంపెనీ జాతీయ పెట్టుబడిదారులు జాగిర్దారులు భూస్వాములు చేతిలో ఉన్న భూమిని ఎందరో మహనీయులు వారి ప్రాణాలను అర్పించి సాధించుకున్న స్వాతంత్రం జాతి సంపదను భూమిని తెలంగాణ సాయుధ పోరాటం జాతి విముక్తి పోరాటంలో ప్రాణాలర్పించి ఈ భూమిని భారతదేశ రైతులకు అందించినారని అన్నారు. ఇప్పుడు సామ్రాజ్యవాదం గుత్తా పెట్టుబడిదారులు జాతీయ పెట్టుబడుదారులు కలిసి భూమిని రైతుల చేతుల్లో నుండి లాక్కోవాలని ప్రయత్నాలు మొదలెట్టిందని దీనికి బిజెపి ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి నల్ల చట్టాలు తీసుకొచ్చి అగ్రి బిజినెస్ పేరుతో కుట్రలు చేస్తున్నారని అన్నారు. దేశంలో జాతి విముక్తి పోరాటాలు తెలంగాణ సాయుధ పోరాటం స్ఫూర్తిగా తీసుకొని కార్మికులు రైతులు సమిష్టిగా పోరాటాలు చేయాలని అన్నారు. ఇట్లు గుండెబోయిన చంద్రయ్య అఖిలభారత కిసాన్ ఫెడరేషన్ తెలంగాణ స్టేట్ కమిటీ కోశాధికారి పాల్గొన్నవారు తెలంగాణ నుండి సంగతి మల్లికార్జున్ మంద రవి ఎన్ రెడ్డి హౌస్ రెడ్డి నాగలి కొమురయ్య పాల్గొన్నారు.

# మెపా ములుగు జిల్లా ఉపాధ్యక్షులుగా భూమ నరేష్ ముదిరాజ్, కల్లెబోయిన కిరణ్ ముదిరాజ్ ల నియామకం

నియామక పత్రం అందజేసిన రాష్ట్ర కమిటీ.

ములుగు, డిసెంబర్ 28, ప్రభాతవార్త : ముదిరాజుఖిలు అన్ని రంగాల్లో రాణించాలి. శనివారం నాడు "లీనిశితిమెపా" (ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ ములుగు జిల్లా) కార్యాలయంలో ములుగు జిల్లా అధ్యక్షుడు అచ్చునూరి కిషన్ ముదిరాజ్ అధ్వర్యంలో.... రాష్ట్ర కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి మెపా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్ ముఖ్య అతిథిగా హాజరై ములుగు జిల్లా మెపా ఉపాధ్యక్షులుగా భూమ నరేష్ ముదిరాజ్, కల్లెబోయిన కిరణ్ ముదిరాజ్ఖిలను రాష్ట్ర కమిటీ కార్యవర్గం సూచన మేరకు రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు పొన్నం రాజు ముదిరాజ్ఖిలు ఎన్నిక చేశారు. అనంతరం రాష్ట్ర కమిటీ చేతుల మీదుగా రమేష్, కిరణ్ఖి కు నియామక పత్రాలు అందజేశారు. అనంతరం నూతంగా ఎన్నికైన నరేష్, కిరణ్ ముదిరాజ్ సంయుక్తంగా మాట్లాడుతూ.... ములుగు జిల్లా లో అన్ని మండల కమిటీ లు ఏర్పాటు చేస్తానని, జాతి అభివృద్ధి, ఐక్యత కోసం, రిజర్వేషన్ సాధన కోసం, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ముదిరాజు ల గెలుపు కోసం కృషి చేస్తామని, ఈ ఎన్నికఖికు సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి బోట్ల పల్లి సంజీవన్ కుమార్ ముదిరాజ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు పొన్నం రాజు ముదిరాజ్, జిల్లా అధ్యక్షుడు అచ్చునూరి కిషన్ ముదిరాజ్, జిల్లా ప్రధాన కార్యదర్శి కుక్కల నాగరాజు ముదిరాజ్, జిల్లా గౌరవ అధ్యక్షులు బండి రాజు ముదిరాజ్ఖిలకు, రాష్ట్ర, ములుగు జిల్లా కమిటీ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఈ సమావేశ ముఖ్య అతిథిగా విచ్చేసిన మెపా రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ... రానున్న రోజుల్లో ముదిరాజ్ లు ఐక్యంగా ఉండి పోరాడాలని అన్నారు. ప్రభుత్వం పైన రిజర్వేషన్ కోసం పోరాటం చేయాలని అన్నారు. రాష్ట్ర ఉపాధ్యాక్షులు పొన్నం రాజు ముదిరాజ్ మాట్లాడుతూ.... ముదిరాజులు అన్ని రంగాల్లో అభివృద్ధి కోసం మెపా ఎల్లవేళలా ముందు నడుస్తుందని ముదిరాజుల విద్యా, ఉద్యోగాల కోసం కృషి చేస్తుందని, నూతనంగా ఎన్నికైన జిల్లా ఉపాధ్యక్షులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మెపా రాష్ట్ర ఉపాధ్యక్షులు పొన్నం రాజు, ములుగు జిల్లా అధ్యక్షులు అచ్చునూరి కిషన్, వరంగల్ జిల్లా అధ్యక్షులు తాళ్ళ రవిందర్, ముదిరాజ్, రాష్ట్ర కార్యదర్శి సింగారపు రామ కృష్ణ, దండు చిరంజీవి, మత్స్య శాఖ జిల్లా అధ్యక్షుడు సాధు రఘు, ఇంచర్ల మాజీ సర్పంచ్ మోర రాజన్న, వెంకటనర్సయ్య, సాంబయ్య లతో పాటు కుల బంధువులు, తదితరులు పాల్గొన్నారు.



# ములుగు వార్త

## లారీ ఓనర్స్ డ్రైవర్స్ కు న్యాయ సేవ అధికార సంస్థ అవగాహన సదస్సు

*ములుగు, డిసెంబర్ 28, ప్రభాతవార్త :*




ములుగు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో జాకారం గ్రామ సమీపంలోని లారీ ఓనర్స్ అసోసియేషన్ లో లారీ డ్రైవర్స్ మరియు ఓనర్స్ లను ఉద్దేశించి న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వ హించడం జరిగింది. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిధిగా చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మేకల మహేందర్ గారు పాల్గొని మాట్లాడుతూ మోటర్ వెహికిల్ చట్టం గురించి,లారీ డ్రైవింగ్ చేస్తున్నప్పుడు ఫోను మాట్లాడ వద్దని, మద్యం త్రాగి డ్రైవింగ్ చెయ్యవద్దని,డ్రైవింగ్ లైసెన్స్ మరియు ఇన్సూరెన్స్, రిజిస్ట్రేషన్ తప్పక ఉండాలని ,మరియు ఉచిత న్యాయం ఎలా పొందాలో, ఎవరికీ ఉచిత న్యాయం వర్తిస్తుందో వివరించడం జరిగింది. ఈ కార్యక్రమం లో డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ బానోత్ స్వామిదాస్, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ రాచర్ల రాజ్ కుమార్, డి.ఎల్. ఎస్. ఏ. సిబ్బంది మరియు లారీ ఓనర్స్, డ్రైవర్స్ , తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదకరంగ,,, జలగలంచ రోడ్డు

ప్రమాదహెచ్చరికలుపెట్టిన అధికారులు
..వేగంగ వాహనాలు వెల్తె బొల్తా ఫడవల్సిందె
..వంతెననిర్మాణంలొ పట్టెంపు లేనట్లెనా?
..ప్రయణికుల ప్రాణాలతొ చెలగాటం



**తాడ్వాయిప్రభాతవార్తడి(శంబర్ 28)** నిత్యంప్రయణికులు ప్రయణించె రోడ్డు ప్రమాదకరంగ ఉందని హెచ్చరికలు పెట్టడం ఆశ్చర్యంవేస్తుంది. తాడ్వాయికి సమీపంలోని జలగలంచరోడ్డుకు ఎడమవైపున మట్టి రాల్లుకొట్టుక పోయాయి. రెండువాహనాలు ఒకేసారి వస్తెమాత్రం అదుపుతప్పి వాగులోపడుతున్నాయి. ప్రతీరోజు ఇక్కడవాహనాలు డీకొనడమో, బోల్తాపడటమో ఏదోకప్రమాదం జరుగుతుంది ఈవిషయం సంబందిత అధికారులకు, ప్రజాప్రతినిధులకు జిల్లికలెక్టర్ కు ప్రయణికులకు తెలసినవిషయమె హైవె అధికారులు అయితె ఇన్నాల్లు పట్టించుకోలేదు పైనుంచి వత్తివచ్చినట్లుంది. అందికే రెండురోజుల క్రితం జలగలంచ వాగును సందర్సించారు కూలీలతొ తాడ్వాయినుంచి పస్రాకూవెల్లెవైపున ఖిఖివాగుకు తెల్లటిరాళ్లతొప్రమాదం" అనిహెచ్చరికలు ఏర్పాటు చేయించారు వాగువద్దకు వేగంగావచ్చిన వాహనాలు వాగువద్దకు రాగానే నిదానమై పోతున్నాయి. ఈరోడ్డును ఇప్పటికైన వాగుకు రెండువైపుల రక్షణకవచాలు కట్టకపోతె మినిజాతరకు వాహనాలు నడవలేని పరిస్థితులు ఉంటాయి. హైవేరోడ్డు అయినందున వాహనాల రద్దీ బాగాఉంట్టుంది. వానాలలో వెల్లె ప్రయణికులు ఇక్కడికిరాగానె భయ పడుతున్నారు. సంబందితశాఖ అధికారులు పట్టింపులేనట్లుగ ఉన్నారు. మంత్రి సీతక్క పట్టించుకున్నట్లయితె జలగలంచరోడ్డు మరమ్మత్తులు జరిగేఅవకాశాలు ఉన్నాయి.

# స్నిఫర్ డాగ్‌తో ముమ్మరంగా పోలీస్ తనిఖీలు

ఇది మామూలు డాగ్ కాదు
డ్రగ్స్ నీ పేలుడు పదార్థాలను పసిగడతాయి
ప్రతి రోజూ విస్తృతంగా తనిఖీలు చేపడతాం
సీసీ కెమెరా లా పర్యవేక్షణలో నిత్యం నిఘా ఏర్పాటు కట్టుదిట్టం
యువత మత్తుకు బానిస కావదు
డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దడమే పోలీసుల లక్ష్యం
ప్రశాంత వాతావరణంలో నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలి
చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే చూస్తూ ఊరుకునేది లేదు
ఏటూరునాగారం ఎస్సై తాజుద్దీన్..





**ఏటూరునాగారం రూరల్, డిసెంబర్ 28(ప్రభాతవార్త).**మారుమూల గ్రామీణ అటవీ ప్రాంతాలలోనీ ఏటూరునాగారం కేంద్రంగా శనివారం ములుగు జిల్లా ఎస్పీ శబరిష్ ఐపిఎస్ ఆదేశాల మేరకు ఏటూరు నాగారం సీఐ అనుముల శ్రీనివాస్ సూచనల మేరకు, ములుగు జిల్లా డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దడం పోలీసుల లక్ష్యంగా ఏటూరు నాగారం మండల కేంద్రంలో శనివారం స్థానిక ఎస్సై తాజుద్దీన్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది ప్రత్యేక శిక్షణ పొందిన స్నీఫర్ డాగ్ తో బస్టాండు పరిసర ప్రాంతాలలో విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై తాజుద్దీన్ మాట్లాడుతూ, ప్రత్యేక శిక్షణ పొందిన స్నిఫర్ డాగ్ హత్యలు దోపిడీల చిక్కుముడులను విప్పడానికి గంజాయి డ్రగ్స్ ను, పేలుడు పదార్థాలను పసిగట్టి పట్టించడం జరుగుతుందన్నారు. ఇవి మామూలు డాగ్స్ కాదు. పోలీసుల అవసరాలకు తగ్గట్టు వీటిని ఉపయోగించడం జరుగుతుందన్నారు. నిత్యం ప్రతిరోజు మండలంలో విస్తృతంగా తనిఖీలు చేపట్టడం జరుగుతుందన్నారు. నిత్యం సిసి కెమెరాల పర్యవేక్షణలో నిఘా ఏర్పాటు చేసి కట్టుదిట్టం చేయడం జరిగిందన్నారు. డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దడమే ఎస్పీ గ ముఖ్య ఉద్దేశమని, డ్రగ్స్ ను నిర్మూలించడం లక్ష్యంగా పోలీసుల ముఖ్య లక్ష్యం అన్నారు. గ్రామీణ ప్రాంత యువత మత్తు పదార్థాలకు బానిసై తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని యువతకు సూచించారు. ప్రశాంతత వాతావరణం లో నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలని, ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చూస్తూ ఊరుకునేది లేదని చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గంజాయి లాంటి మత్తు పదార్థాలు సరఫరా చేస్తున్న వ్యక్తుల సమాచారం తెలిస్తే పోలీసులకు తెలుపాలని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. ముత్తుకు బానిస అవుతున్న యువతను కాపాడడంలో ప్రతి ఒక్కరూ గంజాయి లాంటి మత్తు పదార్థాలు నిర్మూలించడంలో భాగస్వాములు కావాలని పోలీసు వారికి సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సివిల్, సిఆర్పీఎఫ్ పోలీసులు పాల్గొన్నారు.

# కాస్తులో ఉన్న రైతులకు పట్టాలు రైతుబంధు ఇవ్వాలి

తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో తాహసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా

తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు తుమ్మల వెంకటరెడ్డి




**గోవిందరావుపేట ప్రభాతవార్త** మండలం కేంద్రంలో తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో శనివారం నాడు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన రైతులు పెద్ద ఎత్తున తాహసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ ధర్నాను కార్యక్రమాన్ని ఉద్దేశించి తుమ్మల వెంకట్ రెడ్డి మాట్లాడుతూ, మండలంలో వందలాది మంది రైతు లకు పట్టలేక, ప్రభుత్వ పథకాలు వర్తించక బ్యాంకు రుణాలు రాక ఇబ్బంది పడుతున్నారని పేర్కొన్నారు. గత ప్రభుత్వం ధరణి పేరుతో కాస్తు కాలం తీసేయడం వల్ల అనేక మంది రైతులు అయోమయంలో పడ్డారని అన్నారు. అధికారంలోకి వచ్చిన కొత్త ప్రభుత్వం సంవత్సరం అయినా ఎన్నికల్లో రైతులకు న్యాయం చేస్తానని,పోడు భూములకు పట్టాలిస్తారని వాగ్దానం చేశారని అన్నారు.. ప్రభుత్వం ఎన్నికల్లో వాగ్దాన మేరకు మండలంలో ఎంజాయ్మెంట్ సర్వే చేసి కాస్తు కాలంలో ఉన్న ప్రతి రైతుకు పట్టా ఇవ్వాలని వారికి రైతు భరోసా వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీలో గౌరవ పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్క మాట్లాడుతూ, గత ప్రభుత్వం ధరణి తెచ్చి భూస్వాములకు గుట్టలకు, చెట్లకు రైతుబంధు తీసుకున్నారని, వాస్తవంగా కౌలు రైతులకు ,పేద రైతులకు రైతుబంధు వర్తించలేదని పేర్కొంటూ ఇప్పుడు ప్రవేశపెట్టిన భూభారతి చట్టంలో అర్హులైన పేద రైతులకు పోడు కౌలు రైతులకు న్యాయం చేస్తామని పేర్కొన్నారు .అందుకోసం మండలంలోని రైతులందరికీ పట్టా రైతుబంధు వర్తింపజేయాలని డిమాండ్ చేశారు.లేనియెడల భవిష్యత్తులో రైతుల సమీకరించి పెద్ద ఎత్తున ఢిల్లీ రైతుల పోరాట తరహాలో ఆందోళన నిర్వహిస్తామని పేర్కొన్నారు . అనంతరం తాహసిల్దార్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు గుండు రామస్వామి, రామచంద్రారెడ్డి, సోమ మల్లారెడ్డి, పొదిళ్ల చిట్టిబాబు ,మరియు పిఎసిఎస్ డైరెక్టర్ కన్నోజు సదానందం ,మహేందర్, మారబోయిన సారయ్య, కడారి నాగరాజు, గుండు లెనిన్ ,పల్లపు రాజు, ముమ్మిడి ఉపేంద్ర చారి మంత్య నాయక్ , సందు శీను, రాజయ్య, మోడెం కృష్ణ వంక నాగేష్, కోటే కృష్ణారావు, మోటం సాంబయ్య, ఏనుగు యాదిరెడ్డి, బొప్పాడి శీను, కోటేశ్వరరావు, కట్టా వెంకటేశ్వరావు, దండుగల కొండయ్య, బండారి రమేష్, జనగం రాములు తో పాటు 200 మంది రైతులు పాల్గొన్నారు.

# జాతీయ అవార్డ్ గ్రహీత దుర్గం నగేష్ కు ఘన సన్మానం

వాజేడు ప్రభాత వార్త

వాజేడు మండలంలోని మండపాక గ్రామం లో జాతీయ దళిత సాహిత్య అకాడమీ డిల్లీ వారి " భగవాన్ బుద్ద" అవార్డ్ గ్రహీత సమతా సైనిక్ దళ్ రాష్ట్ర నాయకులు దుర్గం నాగేష్ గారి ని వాజేడు మండల నేత కాని సామజిక వర్గ ప్రజల తరపున ఘనంగా పౌర సన్మానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదులుగా పలు పార్టీల నాయకులు,అంభేథ్కరిస్ట్ లు,సామాజిక సంఘాల నాయకులు మండపాక గ్రామ ప్రజలు హాజరై మార్షల్ దుర్గం నాగేష్ గారిని శాలువాతో సన్మానించి గౌరవించడం జరిగింది. ఈ సంధర్భంగా సన్మాన సమావేశానికి హాజరైన వక్తలు మాట్లాడుతూ దుర్గం నాగేష్ గారు అంభేథ్కర్ వాదం,సామాజిక పరిర్తన,సమాజ సేవా కార్యక్రమాలకు చేసిన సేవను గుర్తుచేసుకుంటూ ఆయన కు దక్కిన సరైన గౌరవంగా భావించారు. ఈ కార్యక్రమంలో బహుజన్ సమాజ్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇన్ చార్జ్ తడికల శివకుమార్,నియోజక వర్గ అద్యక్షులు కొండా చరణ్,ఉపాద్యక్షుడు కుమ్మరి రాంబాబు,కార్యదర్సి సువ్వా వెంకటేష్, ధర్మ సమాజ్ పార్టీ ఏటూర్ నాగారం మండల అధ్యక్షులు శేఖర్, ఎం జె ఎస్ జిల్లా నాయకులు సాంబశివరావు, జనగం కేశవరావు, కుమ్మరి షణ్ముఖరావు, జనగం ప్రసాద్, తదితర కుల బాంధవులు పాల్గొన్నారు.






# ఆత్మహత్య కి యత్నించిన మహిళను కాపాడిన ఏటూరు నాగారం పోలీసులు

ప్రభాతవార్త ఏటూరు నాగారం:



ఆత్మహత్య యత్నానికి పాల్పడిన మహిళను కాపాడిన పోలిసులు. ఎస్సై తాజుద్దీన్ తెలిపినవివరాల ప్రకారం ఏటూరు నాగారం మండల కేంద్రంలోని బెస్త వాడకు చెందిన మహిళ ఇంద్రారపు సమ్మక్క చదువు లీతి సోషియాలజీ వయసు 43. భర్త తిరుమలరావు. గత రెండు సంవత్సరాల క్రితం క్యాన్సర్ తో బాధపడుతూ భర్త చనిపోవడంతో తల్లి గారి స్వగ్రామం మద్దెడు . నుండి అత్తవారింటికి ఏటుర్ నాగారం రావడంతో ఆస్తి పంపకాల గొడవ తొ అత్త ఇబ్బందు లకు గురిచేస్తూ లేనిపోని సూటిపోటి మాటలు అనడంతో మనస్తాపం చెంది జీవితం మీద విరక్తి చెంది చనిపోదామని నిర్ణయించుకొని ముళ్లకట్ట బ్రిడ్జి మీదనుండి ఆత్మహత్యాయత్నం కు పాల్పడే ప్రయత్నం చేయడం తో సమాచారం మేరకు స్థానిక ఎస్సై తాజుద్దీన్ సదురు మహిళ ను కాపాడి స్థానిక పోలీస్ స్టేషన్ కి తరలించారు. ఆత్మహత్య చేసుకోవడానికి గల కారణాలు పూర్తి వివరాలు సేకరించి. కోడలుకు ఆస్తిలో పంపకాలు లో తలెత్తుతున్న వివాదాలలో అత్త కోడళ్ళ మధ్య గొడవలు జరిగి ఆత్మహత్య చేసుకునే ప్రయత్నం చేయడం జరిగిందని. వారి కుటుంబ సభ్యులను పిలిపించి వారి ఇరువురికి కౌన్సెలింగ్ నిర్వహించారు. ఏదైనా సమస్యలు తలెత్తితే ఆత్మహత్యాయత్నం కు పాల్పడడం పిరికి చర్య . సమస్యను నేరుగా పెద్దలకు గాని. స్థానిక పోలీస్ స్టేషన్ సంప్రదించి సమస్యను పరిష్కరించు కోవడం ఉత్తమం అని చనిపోవడం మార్గం కాదని అన్నారు. అత్తారింట్లో ఎలాంటి వేధింపులకు గురిచేసిన . ఎలాంటి సమస్యలు ఉన్న నేరుగా పోలీస్ స్టేషన్ సంప్రదించి ఫిర్యాదు చేసినట్లయితే చర్యలు తీసుకుంటామని తెలిపారు. సదా మీ సేవలో పోలీసు వారు ఎల్లవేళలా ప్రజా రక్షనే ధ్యేయంగా పనిచేస్తున్నారని అన్నారు

# రోడ్డు విస్తరణ పనులు పరిశీలించిన ఎన్.హెచ్.ఎస్.ఈ..

వాజేడు ప్రభాత వార్త



నేషనల్ హైవే రోడ్డు విస్తరణ పనులను ఎన్ హెచ్ ఎస్ ఈ మోహన్ శనివారం ములుగు జిల్లా వాజేడు మండల పరిధిలోని జగన్నాధపురం గ్రామం నుండి చెరుకూరు గ్రామం వరకు నిర్మిస్తున్న రోడ్డు విస్తరణ పనులను పరిశీలించారు. ఈ సందర్బంగా వాజేడు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయనను కలిసి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు దూల పురం చీకుపల్లి పెద్ద గొల్లగూడెం గ్రామాల వద్ద గోదావరి ముంపు ప్రాంతం కావడంతో నేషనల్ హైవే రోడ్డును ఎత్తు పెంచి నిర్మించాలని అదేవిధంగా చీకుపల్లి ఇసుక వాగు బ్రిడ్జిని తొలగించి ఎత్తైన బ్రిడ్జిని నిర్మించాలని కోరారు అదే విధంగా రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా ఇల్లులు కోల్పోతున్న వారికి ఎగ్జామ్స్ ఇచ్చే విధంగా రూపకల్పన చేయాలని వినతి పత్రంలో పొందు పరిచారు. ఈ ప్రాంత ప్రజలు తెలియజేసిన వివరాల ప్రకారమే రోడ్డు నిర్మాణ పనులు చేపట్టేందుకు తమ వంతు కృషి చేస్తానని ఆయన అన్నారు. ఆయన వెంట నేషనల్ హైవే ఈ ఈ మనోహర్ ఉన్నారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కాకర్లపూడి విక్రాంత్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు దంతులూరి విశ్వనాథ ప్రసాదరాజు నాగారం మాజీ సర్పంచ్ చల్లడి ఆదినారాయణ పిఏసిఎస్ ఉపాధ్యక్షులు వత్సవాయి జగన్నాథరాజు మైనార్టీ నాయకులు ఎస్.కె ఖాజావలి పాల్గొన్నారు.

# మండలంలో కొనసాగుతున్న పెద్దపులి సంచారం

### -భయబ్రాంతులకు గురవుతున్న మండల ప్రజలు
### -ఎంపిడివో కార్యాలయానికి కూతవేటులో పంటపొలాల్లో పెద్దపులి పాదముద్రికలు
### -మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీస్, ఫారెస్టు అధికారుల సూచనలు

*నల్లబెల్లి, డిసెంబర్ 28, ప్రభాతవార్త*

నిన్న మూడు గ్రామాల్లో అనగా కొండాపురం నుండి మండలంలోని రుద్రగూడెం శివారు కొండాయిల్‌పల్లి గ్రామంతో పాటు వ్యవసాయ భూముల్లో కనిపించిన పెద్దపులి పాదముద్రికలు పలువురు రైతులను రైతు కూలీలను సమీప గ్రామాల ప్రజలను భయబ్రాంతులకు గురిచేసింది. నేడు మండలంలోని మామిండ్ల వీరయ్యపల్లి, రుద్రగూడెం, వల్లెనర్స య్యపల్లి గ్రామాల మీదుగా నారక్కపేట గ్రామ సమీపంలో ఉన్న ఏనెదగ్గర కనిపించిన పాదముద్రికలు శనివారం మండల కేంద్రంలోని ఎంపిడివో కార్యాలయానికి కూతవేటులో మాజీ సర్పంచ్ నానబోయిన రాజారాం పంట చేనుతో పాటు బీసీ బాలుర వసతి గృహం సమీపంలోని బూస సదయ్య, కుమారస్వామి పంట చేల్లలో పెద్దపులి పాదముద్రికలు కనపడటంతో మళ్లీ మండల ప్రజలు హవాక్కయి భయబ్రాంతులకు గురయ్యారు. ఈ సమాచారం అందుకున్న నర్సంపేట ఏసీపీ కిరణ్‌కుమార్, నర్సంపేట రేంజ్ ఆఫీసర్ రవికిరణ్‌లు తమ సిబ్బందితో పెద్దపులి సంచరించిన ప్రాంతాన్ని సందర్శించి పలువురు రైతులు స్థానికులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ నేపథ్యంలో ఉదయం సుమారు 4.30గంటల సమీపంలో మండలంలోని రుద్రగూడెం శివారు కాకతీయ బ్రిలియంట్ స్టార్ స్కూల్ సమీపంలో గల జాతీయ రహదారిపై పెద్దపులి కనిపించినట్లుగా పాలవ్యాన్ వ్యాపారితో పాటు పలువురు వాహనదారులు పేర్కొన్నారు. ఇదిలా ఉండగా పెద్దపులి ఏచోట ఉందో అని భయబ్రాంతులకు గురవుతున్న మండల ప్రజలు బిక్కుబిక్కుమంటూ తమ భయాన్ని వెల్లబుచ్చుకుంటున్నారు.

**-మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: ఏసీపీ కిరణ్‌కుమార్....**

మండల ప్రజలు గత రెండు రోజులుగా మండలంలోని పలు గ్రామాల్లో పెద్ద పులి సంచారాన్ని పాదముద్రికల ద్వారా గుర్తించిన అటవీశాఖ అధికారుల సూచన మేరకు అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. పలు గ్రామాలలో తహసీల్దార్ ముప్పు కృష్ణ, ఎంపిడివో నర్సింహమూర్తిలు దండోరా వేయించి ప్రజలను అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఏసీపీ కిరణ్‌కుమార్ మండల ప్రజలతో మాట్లాడుతూ రాత్రి 7గంటల తర్వాత వ్యవసాయ పనుల కోసం అన్నదాతలు వెల్లకూడదని అత్యవసరమైతే కొద్దిమంది సమూహంగా ఏర్పడి కర్రలు, టార్చిలైట్లను వెంట తీసుకెళ్లి జాగ్రత్తగా ఉండాలన్నారు. పులి సంచరించినట్లు మండల ప్రజల దృష్టికి వచ్చినట్లయితే వెంటనే 100తో పాటు స్థానిక పోలీస్టేషన్, నర్సంపేట అటవీశాఖ అధికారులకు సమాచారం అందించి తగు రక్షణ పొందాలని ఆయన కోరారు. పెద్దపులిని గుర్తించిన అనంతరం అటవీశాఖ అధికారుల సూచన మేరకే బయటికి వెళ్లాలని మండల ప్రజలను ఆయన కోరారు. ఏదేమైనప్పటికి పెద్దపులి సంచారంతో మండలంలోని ప్రజలు ఎక్కడ చూసిన పెద్దపులి విషయమే తప్పా వేరే మాట్లాడక పోవడం పలువురిని భయబ్రాంతులకు గురిచేసింది.





## ఇందిరమ్మ ఇండ్ల సర్వేను వేగవంతం చేయాలి

*దుగ్గొండి, డిసెంబర్ 28, ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్ల సర్వేను వేగవంతం చేయాలని ఎంపిడివో లెక్కల అరుందతి అన్నారు. మండలంలోని కేశవపురం, గిర్నిబావి మందపల్లి, పీజీతండా గ్రామాల్లో శనివారం సర్వేను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గృహాల కోసం దరఖాస్తు చేసుకున్న ప్రతి లబ్ధిదారుని ఇంటికి వెళ్లి సమాచారం సేకరించాలన్నారు. గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లి పూర్తి స్థాయిలో సమాచారం తీసుకొని కంప్యూటర్‌లో నమోదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు సంతోష్‌కుమార్, నూనె వేణు ప్రసాద్, ప్రవీణ్‌కుమార్, శ్రీకాంత్, కారోబార్‌లు ముస్కు రాజు, బాబురావు తదితరులు పాల్గొన్నారు.



## పైడిపల్లి లో డబుల్ బెడ్ రూమ్ లను పరిశీలించిన కలెక్టర్ డాక్టర్ సత్య శారద

*డిసెంబర్ 28, ప్రభాతవార్త వరంగల్ కలెక్టరేట్ :*

పైడిపల్లి లో గల రెండు పడకల గదుల ఇళ్లకు మరమ్మతులు చేసి దివ్యాంగులకు కేటాయించుటకు సిద్ధంగా ఉంచాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు అధికారులను ఆదేశించారు. శనివారం వరంగల్ నగరంలోని పైడిపల్లి లో నిర్మించిన 70 రెండు పడక గదులను వారు అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మౌలిక వసతులు, విద్యుత్ సౌకర్యం, ప్రహరి గోడ చిన్న చిన్న మరమ్మతులు త్వరితంగా చేయాలన్నారు. డబుల్ బెడ్ రూముల భవనం మూడు అంతస్తులు ఉన్నందున దివ్యంగుల సౌకర్యార్థం లిఫ్ట్ ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిష సీఈవో రామిరెడ్డి, తజసిల్దార్ మహమ్మద్ ఇక్బాల్, గృహ నిర్మాణ, ఆర్ అండ్ బి శాఖ అసిస్టెంట్ ఇంజనీర్లు, దివ్యాంగులు తదితరులు పాల్గొన్నారు.



## పదవి విరమణ పొందిన హెచ్ఎం కు ఘన సన్మానం

*ఐనవోలు,ప్రభాతవార్త*

మండలంలోని పున్నెలు గ్రామ మామ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాయరాకుల పర మేశ్వర్ పదవి విరమణ పొందిన సందర్భంగా ఆ పాఠశాల ఇన్చార్జి హెచ్ఎం అన్నా రెడ్డి సమక్షంలో ఆయనతోపాటు వారి సతీమణిని ఘనంగా శాలువలతో సత్కరించి షీ ల్డ్ అందజేశారు. అనంతరం హెచ్ ఎమ్ రాయరాకుల పరమేశ్వర్ రూ.20,000 విలువ గల వాటర్ బాటిలను విద్యార్థులకు అంద జేశారు. ఈ కార్యక్రమంలో ఏఏ పీ సి చైర్పర్సన్ పొన్నం రమా దేవి గార్లు ఇన్చార్జి హెచ్ఎం లక్ష్మణ్ గారు, ఉపాధ్యాయులు అన్నా రెడ్డి, ఇందిరా, రాహుల్ కుమార్, వెంకటయ్య, స్వప్న, అంగన్వాడీ టీచర్స్ నిర్మల, సుభద్ర,జ్యుు, పేరెంట్స్ వి ద్యార్థులు పాల్గొన్నారు.



## స్నేహితుల ఆర్థిక సహాయం

*భీమదేవరపల్లి డిసెంబర్ 28 ప్రభాతవార్త:*

మల్లారం గ్రామంలోని మిత్రుడి కుటుంబానికి స్నేహితులు ఆర్థిక సహాయం అందజేశారు. శనివారం రోజున సోముల బిక్షపతి



ఆధ్వర్యంలోఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన బైరి రాజు కుటుంబానికి 199394 విద్యా సంవత్సరం సంబంధించిన పదవ తరగతి చిన్ననాటి మిత్రులు మిత్రుని కుటుంబానికి 35 వేల రూపాయలు ఆర్థిక సహాయం చేసి భవిష్యత్తులో కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కొడపర్తి గోపి భూపతి శ్రీనివాస్ పిట్టల సారయ్య గడియ రవీందర్ దేవకారి నాగరాజు అరవింద స్వరూప యాదమ్మ రేణుక తదితర స్నేహితులు పాల్గొన్నారు

## మాదన్నపేటను నర్సంపేట మున్సిపాలిటీలో విలీనం చేయొద్దు

### -కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసిన గ్రామస్తులు

*నర్సంపేట, డిసెంబర్ 28, ప్రభాతవార్త*

గ్రామీణ పల్లెలకు తీవ్ర నష్టం కలిగించే నర్సంపేట మున్సిపాలిటీలో గ్రామాల విలీనాన్ని వ్యతిరేకిస్తూ మాదన్నపేట గ్రామస్తులు వరంగల్ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. మాదన్నపేటలో మిర్చి రైతుల అవగాహన సదస్సుకు విచ్చేసిన కలెక్టర్‌ను గ్రామస్తులు కలిసి తమ ఆవేదన వెలిబుచ్చారు. ఇప్పటికే అనేక సమస్యలతో బాధపడుతున్న వ్యవసాయ రంగం వ్యవసాయ కూలీలు ఈ విలీనం వల్ల తీవ్రంగా నష్టపోతారు. ఉపాధి పథకం రద్దు కావడం మూలంగా, కూలీలు తమ ఉపాధిని కోల్పోతు



న్నారని, అంతేకాకుండా మున్సిపాలిటీ పన్నుల భారం మరింత పెరిగి, రైతులు ప్రజలు రోడ్డున పడే ప్రమాదం ఉందన్నారు. ప్రజాభిప్రాయం లేకుండా గ్రామ సభ నిర్వహించకుండా ఏకపక్షంగా గ్రామాలను విలీనం చేస్తే ప్రజల ఆగ్రహానికి గురికాక తప్పదని వారు హెచ్చరించారు. స్పందించిన కలెక్టర్ మాట్లాడుతూ మీ అభిప్రాయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని హామి ఇచ్చారు. వినతిపత్రం అందించిన వారిలో గ్రామస్తులు కొత్తకొండ రాజమౌళి కేశెట్టి సదానందం, దండు రవి, పోలబోయిన నూతన్‌కుమార్, దేశిని సుదర్శన్, గంధం రాజు, పెసరు శ్యామ్‌రాజ్, కర్నే సాంబయ్య, మొలుగూరి చంద్రమౌళి, కేశెట్టి శ్రీనివాస్, దండు రమేష్, ఎండి. అజీం, పాషా, ఆకుల ప్రశాంత్, మొలుగూరి సురేందర్, కొత్తకొండ శ్రీకాంత్, అనుముల రాజేష్, కొర్ర గవార్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## నిద్రమత్తులో మున్సిపాలిటీ అధికారులు

*నర్సంపేట, డిసెంబర్ 28, ప్రభాతవార్త*

గత మూడు రోజుల నుంచి పైపు పలగడంతో నీళ్లు రోడ్డుపై బురదమయమైన ఏమాత్రం అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు అందోళన చెందుతున్నారు. జయలక్ష్మి సెంటర్ లీల హాస్పిటల్ పక్కన మేయిన్ రోడ్డుపైన వాటర్ వస్తున్న అధికారులు చూసి చూడనట్టే వెళుతున్నారు. స్థానిక ప్రజలు, గ్రామాల నుంచి హాస్పిటల్‌కి వెళ్దామన్నా అంతా బురదమయమైన ఉన్నప్పటికీ మున్సిపాల్ అధికారులు ఏం చేస్తున్నారో అని ప్రజలు అడుగుతున్నారు. తక్షణమే ఈ సమస్యను పరిష్కరించాలని యూఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నర్సంపేట కాంటెస్ట్ ఎమ్మెల్యే అభ్యర్థి మొగిలిచర్ల సందీప్ డిమాండ్ చేశారు.



# మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు..

## సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలి..

### ఇన్చార్జి ఎస్సై కే సతీష్

ప్రభాత వార్త ఎల్కతుర్తి

మండల కేంద్రములో స్థానిక బస్టాండ్ సమీపంలో వివిధ గ్రామాలకు చెందిన ఆటో డ్రైవర్లకు ఇన్చార్జి ఎస్ఐ కే సతీష్ ఆటో డ్రైవర్లకు శనివారం రోజున కౌన్సిలింగ్ ఇచ్చారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఆటో డ్రైవర్ లైసెన్స్ తో పాటు వాహనాలకు ఫిట్నెస్ అవసరమని డ్రెస్ కోడ్ తప్పనిసరిగా మెయింటైన్ చేయాలని అన్నారు ప్యాసింజర్ల పట్ల సోదర భావంతో మెదిలి వృద్ధులు.వికలాంగుల పై చనువుగా ఉండాలని బ్యాగులు మొబైల్ ఫోన్లు ఏదైనా ప్యాసింజరులు ఆటోలో మార్చిపోతే మా దృష్టికి తీసుక రావడం లేదా వారి వస్తులు వారికే అందివ్వాలని అన్నారు ప్రతి ఒక్కరూ సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని ఈ సందర్భంగా వారు అన్నారు సైబర్ నేరస్తులనుండ్డి ఫోన్లు వచ్చిన బ్యాంక్ డీటెయిల్స్ అడుగుతే చెప్పకూడదని డ్రైవర్లు మత్తు పదార్థాలు గంజాయి మద్యం లాంటివి సేవించి వాహనాలను నడపకూడదని అలాంటి వారిపై కేసులు రాసి జైలుకు పంపిస్తామని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమములో ఇన్చార్జి ఎస్సై కే సతీష్ తో పాటు హెడ్ కానిస్టేబుల్ విఠల్ రావు మమ్మద్ అక్బర్ అఖిల్ . ఆటో డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.




# సిఎం కప్ కు రాష్ట్రస్థాయి పోటీకి జనగాం సంతోష్ కుమార్ గౌడ్..ఎంపి

ప్రభాత వార్త ఎల్కతుర్తి

మండల కేంద్రములో శీలం మల్లేష్ మెమోరియల్ ట్రస్ట్ స్పోర్ట్స్ క్లబ్ అద్యక్షులు శీలం అనిల్ కుమార్ మీడియాతో మాట్లాడారు.వారు మాట్లాడుతూ రాష్ట్రస్థాయి సీనియర్ సిఎం కప్ కోకో పోటీల్లో ఎల్కతుర్తి మండల కేంద్రానికి చెందిన జనగాని సంతోష్ కుమార్ ను సిఎం కప్ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు ఫిజికల్ డైరెక్టర్ రాముడు(శిదీ) కోచ్ శీలం అనిల్ కుమార్ తెలిపారు. హనుమకొండ లోని జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో ఇటీవల జరిగిన జిల్లా స్థాయి కోకో పోటీల్లో తమ స్పోర్ట్స్ క్లబ్ యువకుడు జనగాని సంతోష్ కుమార్ గౌడ్ కోకో లో అత్యంత ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. ఈనెల 30 నుండి జనవరి 02 01 2025 ఓల్డ్ సిటీ మైదానంలో వరంగల్ లో నిర్వహించుతున్న రాష్ట్రస్థాయి పోటీల్లో వీరు పాల్గొంటున్నారు. అన్నారు స్థానిక ఎంపీడీవో విజయ్ కుమార్ గారు జెడ్ పి హెచ్ ఎస్ ఫిజికల్ డైరెక్టర్ రాముడు గ్రామ కార్యదర్శి శ్రీనివాస్ తోపాటు గ్రామ యువకులు స్పోర్ట్స్ క్లబ్ సభ్యులు గ్రామస్తులు తదితరులు హర్షం వ్యక్తం చేశారు.



# సైడ్ ఇవ్వనందుకు వ్యక్తి పై దాడి.. .

## మాజీ ఉపసర్పంచ్ సింగన బోయిన ఐలయ్య . టూవీలర్ బైక్, సెల్ఫోన్ రెండు తులాల బంగారం ఎత్తుకెళ్లిన దుండగులు..

ప్రభాత వార్త ఎల్కతుర్తి

ఎల్కతుర్తి మండలం సూరారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మాజీ ఉపసర్పంచ్ సింగన బోయిన ఐలయ్య 50 వృత్తిరీత్యా ఎల్ఐసి ఏజెంట్ ధర్మసాగర్ లో పని నిమిత్తం వెళ్లి ఏల్కతుర్తి కి తిరిగి వస్తుండగా అటువైపు నుండే వస్తున్నటువంటి గిలీ 03 నీబి 2780 అనే కారుకు సైడ్ ఇవ్వనందున వెంబడించి మరీ దామెర గ్రామశివారులోని దామెర గ్రామ మాజీ సర్పంచ్ చల్లా రవీందర్ రెడ్డి ఇంటి సమీపంలో సుమారు నాలుగు గంటల సమయానికి విచక్షణ రైతంగా దాడి చేయడమే కాకుండా సెల్ఫోన్ టూ వీలర్ రెండు తులాల బంగారు దొంగిలించుకోని వెళ్ళిపోయినారని దాడి చేసిన వారు ధర్మసాగర్ మండలం సోమదేవరపల్లి గ్రామానికి చెందినవారు గా అనుమానిస్తూ వారు విపరీతమైన మద్యం తాగి ఉన్నారని దాడి జరిగిన అనంతరం స్థానిక ఏల్కతుర్తి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చెయ్యగా దాడి జరిగిన స్థలం వద్దకు సర్కిల్ ఇన్స్పెక్టర్ పులి రమేష్ ఇంచార్జ్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ సతీష్ వచ్చి విచారణ చేశారని సింగన బోయిన ఐలయ్య పత్రిక విలేకరులకు వివరించారు.






# 17వ డివిజన్లో ఇంటింటి సర్వే

డిసెంబర్ 28, ప్రభాతవార్త వరంగల్ కలెక్టరేట్ :

పరకాల శాసనసభ్యులు గౌ శ్రీ రేవూరి ప్రకాష్ రెడ్డి గారి ఆదేశాలు మేరకు జి డబ్ల్యూ మ్ సి 17 వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పసునూరి వేణుగోపాల్ (సాల్మన్ )గారి ఆధ్వర్యంలో ఈ రోజు డివిజన్ పరిధిలోని వసంతపూర్, దుపకుంట లొ ఇంటింటి సర్వే చేయడం జరిగింది. ఈ సందర్బంగా కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు పసునూరి వేణుగోపాల్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానల మేరకు ఆరు గ్యారెంటీలా పధకాల లొ భాగంగా ఇందిరమ్మ ఇండ్ల ధ్వారా పేద బడుగు బలహీన వర్గాల వారికీ ఇందిరమ్మ ఇల్లు అందించలానే దృక్పథంతో ప్రజా పాలన ప్రభుత్వం నిర్ణయం ప్రతి గ్రామంలో ఇందిరమ్మ రాజ్యం ఇంటింటా సౌభాగ్యం అనే దిశగా రాష్ట్ర ముఖ్య మంత్రివర్యులు గౌ శ్రీ ఏనుముల రేవంత్ రెడ్డి గారు నీరు పేదలని గుర్తించి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడమే లక్ష్యంతో ముందు సాగుతున్నాము అన్నారు. ఈ కార్యక్రమం లొ ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఏల్లాపురం భరత్, పసునూరి శ్రవణ్ కుమార్, పోచన శ్రీలత శ్రీనివాస్, ఆకారపు రామ రవి. సమన్వయ కమిటీ సభ్యులు అనుముల నర్సింహా రెడ్డి, ఎండీ జూనీ, ఆకుల మధు, వడ్డే కోటేశ్వర్, తాటికాయల క్రిష్టం రాజు, వసంతపు గ్రామ పార్టీ అధ్యక్షులు గుండెకారి రవి, దుపకుంట గ్రామ పార్టీ అధ్యక్షులు జన్ను బాబు కాంగ్రెస్ పార్టీ నాయకులు మొదలగు వారు పాల్గొన్నారు.



# కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్లో ఆర్ సి ఓ లు జిల్లా సంక్షేమ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం

డిసెంబర్ 28, ప్రభాతవార్త వరంగల్ కలెక్టరేట్ :

జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాలులో శనివారం ఆర్ సి ఓ లు జిల్లా సంక్షేమ శాఖల అధికారులతో వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లాలోని 75 సంక్షేమ గురుకులాల పాఠశాలల విద్యార్థుల విద్యాభ్యాసం, అలాగే భోజన వసతులు, రాష్ట్ర ప్రభుత్వం పెంచిన మెస్ చార్జీలు తప్పనని సరిగా అమలు చేయాలని , పిల్లలకు నాణ్యమైన విద్య తో పాటు పౌష్టిక ఆహారం అందించేలా చర్యలు తీసుకోవాలని, అందుకు సంబంధిత అధికారులు అను నిత్యం పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ అన్నారు. సంక్షేమ హాస్టల్ విద్యార్థులు చలికాలం చర్మ వ్యాధుల నివారణ కై రోజు పరిశుభ్రంగా ఉండేందుకు జిల్లా కలెక్టర్ 75 సంక్షేమ గురుకుల హాస్టల్ విద్యార్థులకు స్నానానికి వేడి నీటిని అందించుటకు కృషి చేయటం జరిగింది అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఏ జిల్లా లో లేని విధంగా మన వరంగల్ జిల్లా లో విద్య ను అందిస్తున్నామని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల విద్యాభ్యాసం, సంక్షేమ గురుకుల హాస్టల్ లో పిల్లల వసతుల గురించి ఆయా శాఖల అధికారులతో సమీక్షలు నిర్వహించారు. ప్రభుత్వ సంక్షేమ హాస్టల్స్ లో ప్రభుత్వం అమలు పరుస్తున్న తీరులో చేస్తున్న భోజనం అమలుతీరులో ఎలాంటి లోటుపాట్లు ఉండవద్దని కచ్చితంగా అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని అన్నారు.






# జంతు వధశాలలకు వేలం నిర్వహణ

## హనుమకొండ వరంగల్ కాజీపేట స్లాటర్ హౌస్ లకు బహిరంగ వేలం

ప్రభాత వార్త వరంగల్ కలెక్టరేట్

బల్దియా పరిధిలోని వరంగల్, హనుమకొండ, కాజీపేట ప్రాంతాలలో గల స్లాటర్ హౌజ్ ల నిర్వహణకు బహిరంగ వేలం ద్వారా అర్హులను ఎంపిక చేసినట్లు అదనపు కమిషనర్ జోనా తెలిపారు. ఈ సందర్భంగా



శనివారం అదనపు కమిషనర్ ఛాంబర్ లో నిర్వహించిన బహిరంగ వేలం ద్వారా 3 జంతు వధ శాల లకు చెందిన ఎంపికలు జరిపినట్లు ఇట్టి గడువు 1 జనవరి 2025 నుండి 31 డిసెంబర్ 2025 వరకు ఒక సంవత్సర కాల పరిమితికి వర్తిస్తుందని, వరంగల్ జంతు వధ శాలకు సంబంధించి 8 మంది వేలం లో పాల్గొనగా రూ.7 లక్షల 53 వేల కు జీ.సత్యనారాయణ, హన్మకొండ జంతు వధ శాలకు సంబంధించి 3 వ్యక్తులు వేలం లో పాల్గొనగా రూ.7 లక్షల 8 వేల కు సయ్యద్ జహంగీర్, ఖాజీపేట జంతు వధ శాలకు సంబంధించి 2 వ్యక్తులు వేలం లో పోటీ పడగ రూ.2 లక్షల 16 వేల కు మహమ్మద్ సర్వర్ దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో సి ఏం హెచ్ ఓ డా. రాజారెడ్డి వెటర్నరీ అధికారి డా.గోపాల్ రావు సానిటరీ సూపర్వైజర్ భాస్కర్ సుపరిండెంట్ దేవేందర్ జూనియర్ అసిస్టెంట్ స్వర్జన్ రాజు సిబ్బంది అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# జాతర పనులు పరిశీలన

భీమదేవరపల్లి డిసెంబర్ 28 ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్రంలో ప్రసిద్ధిగాంచిన వీరభద్రుని జాతర పనులను అధికారులు పరిశీలించారు. శనివారం రోజున దేవాదాయ ధర్మాదాయ శాఖ ప్రాంతీయ సంయుక్త కమిషనర్ రామకృష్ణారావు సంక్రాంతి పర్వదినాన జరిగే జాతరకు భక్తుల సౌకర్యం ఈఓ కిషన్ రావు ఆధ్వర్యంలో జరిగే పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన అర్చకులు ముఖ్య అర్చకులు అర్చకులు ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



# ఆశ్రమపాఠశాల సీఆర్‌టీల సమ్మెకు సంపూర్ణ మద్ధతు

## -టీజీటీయుడబ్ల్యుటీయు రాష్ట్ర శాఖ

*జనగామ టౌన్, డిసెంబరు 28 ప్రభాతవార్త :*

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాలలలో పనిచేస్తున్న సిఆర్‌టిలు రాష్ట్రవ్యాప్తంగా చేస్తున్న నిరవదిక సమ్మెకు టీజీటీడబ్ల్యూటియు రాష్ట్రశాఖ సంపూర్ణ మద్దతును ప్రకటిస్తుందని ఆ శాఖ రాష్ట్రప్రధాన కార్యదర్శి ధరావత్ రాజు నాయక్, రాష్ట్రశాఖ ఉపాధ్యక్షులు బి.వాసు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా గిరిజన సంక్షేమశాఖ పరిధిలోని ఆశ్రమ పాఠశాలలలో సుమారుగా 2వేల మంది కాంట్రాక్టర్ రెసిడెన్ టీచర్లుగా గత 20సంవత్సరాలుగా విద్యాబోధన చేస్తున్నాకానీ ఇంతవరకు వారికి బేసిక్ పే చెల్లించడం కానీ, (సమాన పనికి సమాన వేతనం ) ఉద్యోగ భద్రత కల్పించడం కానీ, ఉపాధ్యాయునిలకు మేటర్నిటీ లీవ్స్ ఇవ్వడం కానీ, ఉద్యోగంలో ఉండి చనిపోయిన ఉద్యోగి స్థానంలో కంపాస్ నెట్ గ్రౌండ్ అపాయింట్మెంట్స్ కానీ, గ్రాటివిటీకానీ లేకపోవడం వల్ల చాలా అభద్రతాభావంలో పనిచేస్తున్నారన్నారు. ఆశ్రమపాఠశాలలలో పదవ తరగతిలో చాలావరకు ఉత్తీర్ణత సాధించారని, అదేవిధంగా ఉన్నత తరగతులు బోధించడంలో చాలా పాఠశాలలు సిఆర్టిల మీదనే ఆధారపడి పాఠశాలలు నడుస్తున్నాయన్నారు. పదవతరగతి పరీక్షలు సమీపిస్తున్నందున అత్యున్నతమైనటువంటి రిజల్ట్ రావడంకోసం ప్రయత్నించాల్సి ఉందని, అందుకోసం ప్రభుత్వం సీఆర్‌టీల సమస్యలపట్ల వెంటనే స్పందించి పరిష్కరించాలన్నారు. అదేవిధంగా గిరిజన సంక్షేమశాఖ పరిధిలో పనిచేస్తున్న ఆశ్రమ పాఠశాలలో మంచి ఉత్తీర్ణతశాతం సాధించేటట్లు ప్రభుత్వం సీఆర్‌టీలకు క్యాడర్ల వారీగా మినిమం బేసిక్‌పే చెల్లించాలని, ప్రతీ పీఆర్‌సీలో క్యాడర్ల వారీగా వీరికి కూడా మినిమం బేసిక్‌పే చెల్లించాలని, ప్రభుత్వ ఉపాధ్యాయులకు ఇచ్చే అన్నిరకాల వైద్య సదుపాయాలు కల్పించాలని, మహిళా ఉపాధ్యాయులకు మెడికల్ లీవ్స్, మెటర్నిటి లీవ్స, చైల్డ్ కేర్ లీవ్స్‌కు అవకాశం కల్పించాలని, రిటైర్మెంట్ వయసు నిర్ధారించి రిటైర్మెంట్ తరువాత గ్రాటివిటి చెల్లించేలా ప్రభుత్వం మానవతా ధృక్పథంతో పరిశీలించి వెంటనే పరిష్కరించి గిరిజన విద్యార్థుల ఉన్నతికి బాటలు వేయాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.





# జనగామ వార్త



జనగామ టౌన్, పాలకుర్తి,దేవరుప్పల,తరిగొప్పుల, లింగాలఘణపురం

## ఆర్థికసాయం అందించిన కోడూరు శివకుమార్

*బచ్చన్నపేట, డిసెంబరు28 ప్రభాతవార్త :*

అనారోగ్యంతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వ్యక్తికి కోడూరు శివకుమార్‌గౌడ్ ఆర్థికసాయం అందచేశారు. బచ్చన్నపేట మండలం కొన్నే గ్రామానికి చెందిన కొల్లిపాక తిరుమలేష్ అనారోగ్యంతో జనగామ ఏరియా



ఆసుపత్రిలో చేరిన విషయం తెలుసుకున్న కోడూరు శివకుమార్ గౌడ్ వెంటనే ఆసుపత్రికి వెళ్లి అతడి ఆరోగ్యపరిస్థితి తెలుసుకున్నారు. ఈసందర్భంగా వారికుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యంచెప్పి వైద్య ఖర్చులకు గాను రూ.5వేలు ఆర్థికసాయం అందించారు. ఆటోవృత్తి చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్న నిరుపేద కుటుంబానికి చెందిన తిరుమలేశును ఆర్థికంగా ఆదుకున్నందుకు వారి కుటుంబ సభ్యులు శివకుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు. శివకుమార్ వెంట చెవిటి శ్రీకాంత్, బింగి భరత్ తదితరులు పాల్గొన్నారు.

## డాక్టరేట్ సాధించిన కంచనపల్లి యువకుడు

*రఘునాథపల్లి, డిసెంబరు28 ప్రభాతవార్త :*

చదువును నిజమైన సంపదగా భావించి భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించాడు... అతడి సంకల్పంతో రాజస్థాన్ రాష్ట్రంలోని మేవార్ విశ్వవిద్యాలయం చైర్ పర్సన్ చేతులమీదుగా రఘునాథపల్లి మండలం కంచనపల్లి గ్రామయువకుడు రసాయనశాస్త్రంలో పీహెచ్‌డి పూర్తిచేసి డాక్టరేట్ పట్టాను పొందాడు. అతడే కంచనపల్లి గ్రామ పరిధిలోని దొనబండ(కమలాపురం)లో లడే మోతమ్మ-కొమురయ్య దంపతుల పెద్దకుమారుడు డాక్టర్ లడే సోమాజీ. కంచనపల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలకు సుమారు 5కిలోమీటర్ల దూరం కాలినడకన వచ్చి 10వతరగతి వరకు చదువుకున్నాడు సోమాజీ. ఆ తదుపరి జనగామలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బైపీసీ కోర్సులో ఇంటర్మీడియట్ విద్యలో కళాశాలలో ప్రథమ స్థానం సాధించాడు. అలాగే న్యూ గవర్నమెంట్ ఖైరతాబాద్‌లో డిగ్రీ పూర్తి చేశాడు. డిగ్రీలో వివాహం చేసుకొని కుటుంబబాధ్యతలు నిర్వహిస్తూ నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎన్ఐటీ) వరంగల్ నుంచి రసాయనశాస్త్రం మాస్టర్స్ పూర్తిచేశారు. అనంతరం రాజస్థాన్ రాష్ట్రంలోని మేవార్ విశ్వవిద్యాలయంలో రసాయనశాస్త్రంలో పిహెచ్‌డి పూర్తి చేసి ఆవిశ్వవిద్యాలయం చైర్‌పర్సన్ డాక్టర్ అశోక్‌కుమార్ గాడియ చేతులమీదుగా ఈనెల 21న డాక్టరేట్ పట్టా అందుకున్నారు. ఉన్నతచదువులు చదవాలనే లక్ష్యంతో జివికె బయో, డాక్టర్ రెడ్డిస్ లేబరేటరీస్ వంటి ప్రముఖ సంస్థల్లో ఉద్యోగం చేస్తూ కష్టపడి చదివిన డాక్టర్ లడే సోమాజీ ఎంతోమందికి స్ఫూర్తిదాయకంగా నిలిచాడు.



## జానపద కళాకారులకు ఘనసన్మానం

*రఘునాథపల్లి, డిసెంబరు 28 ప్రభాతవార్త :*

తెలంగాణ జానపద కళాకారుల సంఘం ఆధ్వర్యంలో జనగామ జిల్లా



జానపద కళాకారుల సంఘం ప్రధాన కార్యదర్శి జీడికంటి శ్రీనివాసును శనివారం రవీంద్రభారతిలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర సాంస్కృతి చైర్మన్ వెన్నెలక్క, జానపద కళాకారుల రాష్ట్ర అధ్యక్షులు వంగ శ్రీనివాస్‌గౌడ్, రాష్ట్ర కార్యదర్శి సుంచు లింగన్న, గౌరవ అధ్యక్షులు కె.వి.రమణచారి తదితర కళాకారులు పాల్గొన్నారు.

## రఘునాథపల్లిలో ఈజీఎస్ సామాజిక తనిఖీ ప్రజావేదిక

*రఘునాథపల్లి, డిసెంబరు 28 ప్రభాతవార్త :*

మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం పనులలో ఎలాంటి అవకతవకలు, ఆక్రమాలు జరుగకుండా పారదర్శకంగా నిర్వహించాలని ఈజీఎస్ అడిషనల్ పిడి చంద్రశేఖర్ అన్నారు. రఘునాథపల్లి మండలపరిషత్ కార్యాలయం ఆవరణలో శనివారం జరిగిన ఈజీఎస్ సామాజిక తనిఖీ ప్రజావేదిక కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మండలంలో ఏప్రిల్1, 2023 నుండి మార్చి 31, 2024 వరకు ఉపాధిహామీ కూలీలకు రూ.6కోట్ల 41లక్షల 7వేల 212చెల్లించినట్లు, అలాగే మెటీరియల్ కాంపోనెంట్ కింద రూ.38లక్షల 20వేల 536ఖర్చు చేసినట్లు తెలిపారు. మొత్తం మండలంలో ఈజీఎస్ పథకం కింద 12 నెలలకు గాను రూ.6కోట్ల 79లక్షల 27వేల 748ఖర్చు చేసినట్లు వివరించారు. కార్యక్రమంలో మండలస్పెషల్ ఆఫీసర్ రాజేందర్‌రెడ్డి, ఎంపిడీవో గార్లపాటి శ్రీనివాసులు, ఎస్ఆర్పి మోనిక, విజిలెన్స్ అసిస్టెంట్ మేనేజర్ జి.సంధ్య. అంబుస్ మెన్ రాజు తదితరులు పాల్గొన్నారు.




## కొండయ్యకు కాంగ్రెస్‌నాయకుల నివాళులు

*దేవరుప్పుల, డిసెంబరు 28 ప్రభాతవార్త :*

దేవరుప్పుల మండలకేంద్రానికి చెందిన చిలువేరు కొండయ్య శుక్రవారంరాత్రి అనారోగ్యంతో మరణించగా శనివారం మండలకాంగ్రెస్ నాయకులు కొండయ్య భౌతిక దేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ మండలయూత్ అధ్యక్షుడు పులిగిళ్ల వెంకన్న, మండలనాయకులు కాసరపు ధర్మారెడ్డి, గ్రామఅధ్యక్షులు ఉప్పుల ఉప్పలయ్య, లోడంగి రాజాలు, కారుపోతుల వెంకన్న, గోలి కృష్ణారెడ్డి, తోటకూరి పండుకృష్ణ, తోటకూరి వెంకన్న, రవీందర్, బుర్ర ప్రభాకర్, రసాల మల్లయ్య, జక్కుల గంగరాజు, ఆకుల వెంకటయ్య, రెడ్డిరాజుల యాకన్నా, నిలారపు మహేష్, తీగల అబ్బులు పాలకుర్తి సోషల్ మీడియా లోడంగి అశోక్ యాదవ్ పాల్గొన్నారు.



## సేవ చేయడంలోనే సంతృప్తి

*పాలకుర్తి, డిసెంబరు 28 ప్రభాతవార్త :*

సేవ చేయడంలోనే సంతృప్తి ఉంటుందని దాత కోడూరు లావణ్య మహేశ్వర్ రెడ్డి అన్నారు. పాలకుర్తి మండలంలోని ఈరవెన్ను గ్రామానికి శనివారం తండ్రి జ్ఞాపకార్థంగా వారు వైకుంఠరథాన్ని అందజేశారు. పుట్టినగడ్డ రుణం తీర్చుకోవడానికి లక్ష్మీనరసింహారెడ్డి చేసిన సేవలకు ప్రతిఫలంగా రథంఅందజేశామని వారు తెలిపారు. గతంలో సెంట్రింగ్ లైట్లు, సీసీ కెమెరాల ఏర్పాటుకు సహాయం, బతుకమ్మ విగ్రహ ఏర్పాటుకు సైతం సహాయం అందించామన్నారు. ఈసందర్భంగా వైకుంఠరథం అందించిన దాతలను గ్రామస్తులు అభినందించారు. కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ మండలఅధ్యక్షుడు కుమారస్వామి, బ్లాక్‌అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, గ్రామపార్టీ అధ్యక్షుడు బిర్రుసోమేశ్వర్, పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ ఎంపీటీసీ సింగిరెడ్డి సత్తిరెడ్డి బుచ్చమ్మ, మాజీసర్పంచ్ సోమన్న, చిట్యాల ఐలమ్మ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గోనె అశోక్‌రెడ్డి, నియోజకవర్గ యూత్ ఉపాధ్యక్షుడు గోనె మహేందర్‌రెడ్డి, మాజీ పిఎసిఎస్ చైర్మన్ కూస భాస్కర్‌రెడ్డి తదితరులు గ్రామస్తులు పాల్గొన్నాం



## లంబాడీల సభను విజయవంతం చేయాలి

**-తేజావత్ వాసునాయక్ లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి**

*నర్సంపేట, డిసెంబర్ 28, ప్రభాతవార్త*

జనవరి 12న మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో జరిగే లంబాడీల సభను విజయవంతం చేయాలని లంబాడీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తేజావత్‌వాసునాయక్ పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రంలోని లంబాడీ గిరిజనుల దామాషా ప్రకారం 10 శాతం రిజర్వేషన్ కేంద్రం ప్రభుత్వం చట్టబద్ధత చేయాలని భారతదేశంలో లంబాడీల ఆరాధ్య దైవం దేవుడిగా పూజించే సేవాలాల్ మహారాజ్ జయంతిని ఫిబ్రవరి 15న కేంద్ర ప్రభుత్వం నేషనల్ హాలిడేగా ప్రకటించాలని ఈ రాష్ట్రంలో అధిక జనాభా గల లంబాడీలు వారు ప్రేమించే స్వభావించే శీతల భవాని పండగను రాష్ట్ర పండుగగా గుర్తించాలని రాష్ట్ర సెలవు దినంగా ప్రకటించాలని, గత ప్రభుత్వం లంబాడీ తండాలను పంచాయతీలుగా గుర్తించారు. వాటిని ప్రస్తుత ప్రభుత్వం రెవెన్యూ గ్రామ పంచాయతీలుగా గుర్తించాలని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేవెళ్ల ఎస్టీ డిక్లరేషన్ తక్షణమే అమలు చేసి తద్వారా ఈ రాష్ట్రంలోని నిరుపేదలకు గుర్తించి వారి ఆర్థిక స్థితిగతులను గుర్తించి నిరుపేదలకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా ఆర్థికంగా సామాజికంగా విద్య, వైద్యం అనేక రంగాలలో వెనుకబడి ఉన్నటువంటి వారిని ఆదుకోవాలని అలాగే తెలంగాణ రాష్ట్రంలో ఎన్నో సంవత్సరాలుగా చాలీచాలనీ జీతాలతో ప్రభుత్వ వైద్యరంగంలో ఏఎన్ఎంలుగా విద్యా సంస్థలలో కాంటాక్ట్ రెసిడెన్షియల్ టీచర్లు పనిచేస్తున్నారని వారిని రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి తక్షణమే రెగ్యూలరైజ్ చేయాలని తదితర అంశాలపై మానుకోట సభలో తీర్మానం చేస్తున్నామని కావున లంబాడీ విద్యార్థి ఉద్యోగ వ్యాపార కార్మిక కర్షక వ్యాపారులు అధిక సంఖ్యలో హాజరై సభను విజయవంతం చేయాలని లంబాడీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర కమిటీ పిలుపునిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భూక్య జగన్‌నాయక్, లంబాడీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి జాటోతు తిరుపతినాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి సమ్మయ్యనాయక్ పాల్గొన్నారు.




## భూమిలేని వ్యవసాయ కార్మికులకు 12వేలు ఇవ్వాలి

*నర్సంపేట, డిసెంబర్ 28, ప్రభాతవార్త*

గ్రామ సభల ద్వారా లబ్ధిదారులను ఎంపిక చేసి భూమి లేని వ్యవసాయ కార్మికులకు 12వేలు ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం వరంగల్ జిల్లా కార్యదర్శి భూక్య సమ్మయ్య డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు భూమి లేని వ్యవసాయ కార్మికులకు 12వేలు ప్రతి కుటుంబానికి ఇస్తానని వాగ్దానం చేసి సంవత్సరం దాటిపోతున్న నేటికి పేదలకు ఏ ఒక్కరికి కూడా ఇవ్వలేదని అర్హులను గ్రామ సభల ద్వారా గుర్తించి అందరికీ వర్తింప చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం వరంగల్ జిల్లా కార్యదర్శి భూక్య సమ్మయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నర్సంపేటలోని స్థానిక కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు నమిండ్ల స్వామి అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేశారు. జిల్లా కార్యదర్శి భూక్య సమ్మయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం భూమి లేని పేదలకు ఈ పథకాన్ని వర్తింప చేయడంతో ఉపాధిహామీ పని దినాలను కొలమానం చేస్తూ ఇవ్వాలని నిర్ణయించడం దుర్మార్గమైన చర్య అని ఉపాధిహామీ పథకంలో 100 రోజులు పని పూర్తి చేసిన వారికి మాత్రమే ఇస్తామని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడం సమంజసం కాదని ఉపాధిహామీలో గత కొన్ని సంవత్సరాల నుండి పనులు సక్రమంగా జరగటం లేదని పనులు గుర్తించు చర్యలను అధికార యంత్రాంగం సరిగ్గా నిర్వహించలేదన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రుద్రారపు లక్ష్మీ, బస్కె మొగిళి, పెండ్యాల సారయ్య, బాబు, పెండ్యాల సారయ్య, రైతు సంఘం నాయకులు ఎస్‌కె అన్వర్, మంకాల శ్రీనివాస్, వరంగర వనాచారి, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.




## ఖానాపూర్ జోన్ కబడ్డీ అసోసియేషన్ సెలక్షన్స్

*నర్సంపేట, డిసెంబర్ 28, ప్రభాతవార్త*

వరంగల్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ వారి ఆదేశాల మేరకు ఖానాపూర్, నెక్కొండ, చెన్నారావుపేట కబడ్డీ అసోసియేషన్ జోన్ సెక్రటరీ గాదెపాక బాబు ఆధ్వర్యంలో మినీ స్టేడియం నర్సంపేటలో జరిగిన ఇంటర్ జోనల్ ఖానాపూర్, చెన్నారావుపేట, నెక్కొండ మండల సబ్ జూనియర్ బాలికల కబడ్డీ సెలక్షన్ నిర్వహించారు. ఈ సెలక్షన్స్‌లో ఖానాపురం, చెన్నారావుపేట, నెక్కొండ మండలలకు చెందిన క్రీడాకారుల విద్యార్థుల సెలక్షన్స్‌లో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచారు. ఈ యొక్క సెలక్షన్స్‌లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన జిల్లా స్థాయి సెలక్షన్స్ అయిన క్రీడాకారులు జనవరి 5వ తేదిన సంగెం మండల కేంద్రంలో జరిగే జిల్లా స్థాయి కబడ్డీ క్రీడోత్సవాలను ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో ఖానాపురం మండల కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు ఇర్ప వీరస్వామి, నెక్కొండ మండల కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మొగిలి పవన్‌కళ్యాణ్, స్టేడియం ఇంచార్జి కబడ్డీ కోచ్ యాట రవికుమార్, వ్యాయామ విద్య ఉపాధ్యాయులు వెంకన్న, లావణ్య, రాణా ప్రతాప్, బాలాజీ, దాదాపు 80మంది క్రీడాకారులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలి

**-డాక్టర్ గోగుల రాణా ప్రతాప్‌రెడ్డి**

*చెన్నారావుపేట, డిసెంబర్ 28, ప్రభాతవార్త*

ఇచ్చిన హామీలు నెరవేర్చాని కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని ఎండగట్టాలని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి డా.గోగుల రాణా ప్రతాప్‌రెడ్డి అన్నారు. చెన్నారావుపేట మండలం కాల్‌నాయక్‌తండా నుండి యువ మోర్చా జిల్లా కార్యదర్శి ఎర్ర రాజు ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు గుగులోతు నరేష్, బానోతు రవి, బానోతు రమేష్‌లు భారతీయ జనతా పార్టీ కండువా కప్పుకొని పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే రోజుల్లో తెలంగాణలో అధికారం బిజెపిదే అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్ధ పాలనపై ప్రజల తరుపున ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మెజార్టీ స్థానాలను కైవలసం చేసుకొని నర్సంపేట గడ్డమీద భారతీయ జనతా పార్టీ జెండా ఎగురవేయాలన్నారు. అలాగే కార్యకర్తలు ఐక్యతను చాటుకొని గెలుపే లక్ష్యంగా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో యువ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి అచ్చ దయాకర్, యువ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు కొంకీస విగ్నేష్‌గౌడ్, నర్సంపేట పట్టణ ప్రధాన కార్యదర్శి గూడూరు సందీప్, బిజెపి నాయకులు అబ్బరబోయిన రాజు, ప్రవీణ్ పాల్గొన్నారు.



## మడిపల్లి గ్రామంలో ఉచితపశు వైద్య శిబిరం

*నెక్కొండ, డిసెంబర్ 28, ప్రభాతవార్త*

మండలంలోని మడిపల్లి గ్రామంలో జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ, పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత గర్భకోశ వ్యాదుల చికిత్స శిబిరం, దూడల ప్రదర్శన నిర్వహించారు. ఈ శిబిరంలో స్థానిక పశువైద్య అధికారి డా.మమత, ముఖ్య అతిథిగా హాజరై రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆడదుడలు పుట్టే లింగ నిర్ధారణ చేసిన సెక్స్ సార్టెడ్ సేమెన్ అందుబాటులో ఉన్నదని దీనిని రైతు సోదరులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ శిబిరంలో ఏరియా గోపాలమిత్ర సూపర్వైజర్ కే.రఘువీర్, గోపాలమిత్రలు రావుల రాజు, ఎస్.రామరాజు, ఎన్.బిక్షపతి, పాడి రైతులు పాల్గొన్నారు.



# నర్సంపేట వార్త

**నర్సంపేట,నల్లబెల్లి,చెన్నారావుపేట,**

## రాష్ట్ర స్థాయి రెజ్లింగ్ పోటీలకు జల్లి విద్యార్థి

*చెన్నారావుపేట, డిసెంబర్ 28, ప్రభాతవార్త*



మండలంలోని జల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన పోలోజు రామ్‌చరణ్ 9వ తరగతి విద్యార్థి 60 కేజీల రెస్లింగ్ విభాగంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి సీఎం కప్ పోటీలకు ఎంపికైనట్లు చెన్నారావుపేట మండల విద్యాశాఖ అధికారి, పాఠశాల ప్రధానోపా ధ్యాయులు బి.సరళ, పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ గుగులోతు బిక్షపతి తెలిపారు. ఇటీవల జరిగిన జిల్లా స్థాయి పోటీల్లో విద్యార్థి సత్తా చాటాడన్నారు. ఈ మేరకు రాష్ట్ర స్థాయి పోటీలు ఈ నెల 30, 31, 1 తేదిలలో హనుమకొండలోని ఇండోర్ స్టేడియంలో జరుగుతాయన్నారు. కాగా రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థినిని ఉపాధ్యాయులు నాగేశ్వరచారి జగన్మోహన్, వెంకటేశ్వరరావు, సరిత, అశోక్, శైలజ, అనిత, సుభాష్, పద్మావతి తదితరులు అభినందించారు

## యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడిగా ముద్రబోయిన శ్రీకాంత్

*నెక్కొండ, డిసెంబర్ 28, ప్రభాతవార్త*



నెక్కొండ పట్టణ కేంద్రానికి చెందిన ముద్రబోయిన శ్రీకాంత్‌ని నర్సంపేట శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు నెక్కొండ పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా నియమిస్తున్నట్లు నెక్కొండ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సింగం ప్రశాంత్ తెలిపారు. ఈ మేరకు నర్సంపేట పిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి శ్రీకాంత్‌కు నియమక పత్రాన్ని అంద జేశారు. పార్టీ కోసం కష్టపడ్డ ప్రతి ఒక్కరికి తగిన గుర్తింపు లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, రామాలయ కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్‌రెడ్డి, ఓబీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు, మండల నాయకులు కుసుమ చెన్నకేశవులు, ఈదునూరి సాయికృష్ణ, కొల్లి వెంకటసుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంలోనే పేదలకు న్యాయం

*చెన్నారావుపేట, డిసెంబర్ 28, ప్రభాతవార్త*



కాంగ్రెస్ ప్రభుత్వంలోనే పేదలకు సముచిత న్యాయం లభిస్తుందని మాజీ ఎంపిటిసి మహిళా కాంగ్రెస్ కార్యదర్శి రమాబాయి రాథోడ్ అన్నారు. నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు చెన్నారావుపేట మండలం చెరువుకొమ్ముతండాలో పంచాయతీ కార్యదర్శి బోడ అవినాష్, సర్వే అధికారి బాపునగర్ కార్యదర్శి రవిల ఆధ్వర్యంలో శనివారం ఇందిరమ్మ ఇండ్ల సర్వే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్ ప్రభుత్వమే పేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చిందన్నారు. కాగా పార్టీలకతీతంగా అర్హులైన పేదలకు సంక్షేమ పథకాలు అందుతాయన్నారు. ఈ

# ఎగుమతి చేసేందుకు ప్రణాళికలు రూపొందించాలి

**జయశంకర్ భూపాలపల్లి**

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

ప్రభాతవార్త ప్రతినిధి జయశంకర్ భూపాలపల్లి



టస్సార్, పత్తి మరియు మిర్చి ఎగుమతి చేసేందుకు జిల్లా స్థాయి కార్యాచరణ ప్రణాళికలు రూపొందించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. శనివారం ఐడిఓసి కార్యాలయంలో జిల్లా పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి ఎగుమతి ప్రోత్సాహక కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా నుండి టస్సార్, పత్తి మరియు మిర్చిలకు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఎగుమతి చేసేందుకు జిల్లా స్థాయి వెబ్సైట్ రూపొందించాలని తెలిపారు. రైతుల పారిశ్రామికాభివృద్ధికి మరియు ఉపాధి, గ్రామీణ వ్యవసాయ ఉత్పత్తులను గుర్తించడానికి, వ్యాపారాలు నిర్వహణకు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించాలని ఆయన తెలిపారు. ఉత్పత్తులను ఎగుమతి చేయడానికి గల అడ్డంకులను గుర్తించి అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. జిల్లానుండి ఉత్పత్తుల ఎగుమతుల అభివృద్ధికి అవసరమైన కార్యాచరణ చర్యలు చేపట్టాలని సూచించారు. అటువంటి ఉత్పత్తుల యొక్క బేస్ లైన్ డేటాను రూపొందించాలని స్పష్టం చేశారు. ఉత్పత్తి నాణ్యత మరియు నైపుణ్యాభివృద్ధిని మెరుగుపరచడానికి ఉత్పత్తిదారులను ప్రోత్సహించడానికి ఈ కార్యక్రమం ఎంతగానో దోహద పడుతుందని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలను అనుసంధానం చేస్తూ రైతులు సద్వినియోగం చేసుకునే విధంగా అవగహన కార్యక్ర మాలు చేపట్టాలని తెలిపారు. ఈ సమావేశానికి వర్చువల్ ద్వారా హైదరాబాద్ నుండి డైరెక్టర్ జనరల్ ఫారెన్ ట్రేడ్ ప్రతినిధి శైలజ, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, పరిశ్రమల శాఖ జిఎం సిద్దార్థ, నాబార్డు డీడీఎం రవి కుమార్, వ్యవసాయ అధికారి విజయ భాస్కర్, ఉద్యాన వనశాఖాధి వెంకటేశం, సెరికల్చర్ అధికారి సమ్మయ్య, ఖాదీ గ్రామీణా భివృద్ధి శాఖ ఏడి రాఘ వరావు, జిన్నింగ్ మిల్లు, రైస్ మిల్లర్ల, టస్సా ర్ కో ఆపరేటివ్ పాల్గొన్నారు.




## డాక్టర్ మన్మోహన్ సింగ్ మృతి పట్ల నివాళులు

భూపాలపల్లి, డిసెంబర్ 28, ప్రభాతవార్త



మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మనోహర్ సింగ్ మృతి ప ట్లభూపాలపల్లి ఏరియా ఐ ఎన్ టి యు సి నాయకులు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా భూపాలపల్లి ఏరియా ఐ ఎన్ టి యు సి బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ బేతెల్లి మధుకర్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణంతో దేశం లో ఒక గొప్ప నాయకుని కోల్పోయిందని అన్నారు . వారు ఆర్థిక శాఖ మంత్రిగా ఉన్నప్పుడే దేశంలో ఆర్థిక సంస్కరణలకు శ్రీకారం చుట్టారని, ఒక ఆర్థికవేత్తగా అధ్యాపకుడిగా, రిజర్వు బ్యాంకు గవర్నర్ గా(1982 85), రాజ్యసభ సభ్యుడిగా(1995, 2001, 2007, 2013), ప్రతిపక్ష నాయకుడిగా, ప్రధానమంత్రి గా(20042014), దేశానికి ఎనలేని సేవలు అందించాలని కొనియాడారు. ఐ ఎన్ టి యు సి మహిళా విభాగం అధ్యక్షురాలు మద్దినేని శేషారత్నం, నాయకురాలు శశి ,శ్వేత, రామచందర్, నాయకులు గౌరి కృష్ణ, చంద్రశేఖర్, సజ్జనపు అశోక్, ఎండి అజీమ్, సింగరేణి కోల్ మైన్స్ కాంట్రాక్టు అండ్ ఔట్సో ర్సి ంగ్ లేబర్ యూనియన్ భూపాలపల్లి ఏరియా ఇంచార్జ్ కోల నాగేంద్ర బాబు ( చంటి), గంధం సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## కష్టం మిల్లింగ్ రైస్ ప్రక్రియను వేగవంతం చేయాలి

**జయశంకర్ భూపాలపల్లి**

**జిల్లా అదనపు కలెక్టర్ అశోక్ కుమార్**

ప్రభాతవార్త ప్రతినిధి జయశంకర్ భూపాలపల్లి



రబీ 202223 వేలం ధాన్యం మరియు రబీ 202324 కస్టమ్ మిల్లింగ్ రైస్ పై సమీక్ష జయశంకర్ భూపాలపల్లి జిల్లా అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రబీ 202223లో వేలం వేసిన ధాన్యాన్ని 2024 డిసెంబర్ 31లోగా పూర్తి చేయాలని ఆదేశించారు. అలాగే, రబీ 2023 24 కస్టమ్ మిల్లింగ్ రైస్ (సీఎంఆర్) ప్రక్రియను వేగవంతం చేయాలని మిల్లర్లకు సూచించారు. ప్రభుత్వ నిబంధనలు మరియు సమయ పరిమితులను పాటిస్తూ అన్ని ప్రక్రియలను సకాలంలో పూర్తి చేయాలని ఆయన స్పష్టం చేశారు. రైస్ మిల్లర్లు తగిన చర్యలు తీసుకోవాలని మరియు నిబంధనలను కచ్చితంగా పాటించాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనాథ్, డిఎం రాములు, రైస్ మిల్లర్లు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం రవాణాకు తక్షణ చర్యలు చేపట్టాలి

**జయశంకర్ భూపాలపల్లి**

**జిల్లా అదనపు కలెక్టర్ అశోక్ కుమార్**

ప్రభాతవార్త ప్రతినిధి జయశంకర్ భూపాలపల్లి



జిల్లాలోని వెలిషాలపల్లి, భాస్కర్గడ్డ ధాన్యం కొనుగోలు కేంద్రాలను జయశంకర్ భూపాలపల్లి జిల్లా అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ శనివారం పరిశీలించారు. సందర్శనలో కొనుగోలు కేంద్రాల్లో రైతుల నుంచి ధాన్యం కొనుగోలు ప్రక్రియను సమీక్షించి, సౌకర్యాలను పరిశీలించి రైతులతో ముఖాముఖి అయ్యారు. రైతుల సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారానికి తగిన సూచనలు చేశారు. ధాన్యం. మిల్లులకు రవాణా చేయడానికి తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో తూకం, ప్యాకింగ్ వంటి కార్యకలాపాలు సజావుగా జరుగుతున్నాయా లేదా అని రైతులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. రైతులకు మరింత సులభతరంగా, పారదర్శకంగా సేవలందించడానికి అధికారులు కృషి చేయాలని ఆయన సూచించారు. జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనాథ్, సహకార అధికారి వాలియా నాయక్ పాల్గొన్నారు.

## సౌకర్యాల కల్పన పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

ప్రభాతవార్త ప్రతినిధి జయశంకర్ భూపాలపల్లి



అంగన్వాడీ కేంద్రాలు మరమ్మతులు, రంగులు, మంచినీరు, మరుగుదొడ్డి సౌకర్యాలు కల్పన పనులను త్వరిత గతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పంచాయతి రాజ్, టిజిఈడబ్ల్యూఐడిసి ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. శనివారం ఐడిఓసి కార్యాలయంలో మహిళా శిశు సంక్షేమ, పంచాయతి రాజ్, టిజి ఈడబ్ల్యూఐడిసి ఇంజినీరింగ్ అధికారులతో పనుల పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 10 కేంద్రాలు అప్ గ్రేడ్, 50 కేంద్రాల్లో మంచినీరు, 64 కేంద్రాల్లో మరుగుదొడ్లు, 64 కేంద్రాలకు రంగులు వేయు పనులు చేపట్టినట్లు తెలిపారు. అట్టి పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, సంక్షేమ అధికారి చిన్నయ్య, పీఆర్, టిజిఈడబ్ల్యూ ఐడిసి ఇంజినీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలి

బూర్గంపహాడ్ ,డిసెంబర్ 28,ప్రభాతవార్త:



బూర్గంపహాడ్ మండల కేంద్రంలో గ్రామ పంచాయితీ కార్మికుల టోకెన్ సమ్మె రెండవ రోజు శనివారం కొనసాగింది. సమ్మె ను సిఐటీ యు జిల్లా ఉపాధ్యక్షులు బాల నర్సా రెడ్డి ప్రారంభించారు. అనంతరం సి. ఐ .టి యు . మండల కన్వీనర్ పాండవుల రామనాథం అధ్యక్షతన జరిగిన సభలో బాల నర్సా రెడ్డి మాట్లాడుతూ గ్రామ పంచాయితీ కార్మికులకు ఖి కనీస వేతనం 26 వేల రూపాయిలు ఇవ్వాలని , మల్టీ పర్పరస్ విధానాన్ని రద్దు చేయ్యాలని పంచాయితీ కార్మికుల ఇతర డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ రెండు రోజుల సమ్మె కేవలం ట్రయల్ మాత్రమేనని ప్రభుత్వం వెంటనే పరిష్కరించక పోతే నిరవధిక సమ్మె కు కార్మికులు సిద్దమవుతారని హెచ్చరించారు. పంచాయితీ కార్మికులందరు ఐక్యంగా పోరాడాలని కోరారు . ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు బయ్యా రాము , కె.వి.పి. యస్. నాయకులు రాయల వెంకటేశ్వర్లు పంచాయితీ కార్మికులు వెంకన్న పుల్లయ్య, రాజేష్ రవి ఖి శ్రీను సునీత, భాస్కర తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వే

**సర్వే సరళిని పరిశీలించిన తహసిల్దార్**

గణపురం డిసెంబర్ 28 ప్రభాతవార్త



మండలంలో ఇందిరమ్మ ఇండ్ల సర్వే కొనసాగుతుంది. చెల్పూర్ గ్రామంలో శనివారం కొనసాగిన సర్వే సరళిని తహసీల్దార్ సత్యనారాయణ స్వామి పరిశీలించారు. సర్వేకు సంబంధించిన సలహాలు సూచనలు సిబ్బందికి తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి హరిచంద్ర రెడ్డి జూనియర్ అసిస్టెంట్ అశోక్లు పాల్గొన్నారు.

## పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన

టేకుమట్ల డిసెంబర్ 28 ప్రభాతవార్త:



టేకుమట్ల మండలంలోని పగిడిపల్లి గ్రామంలో ముదిరాజ్ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న పెద్దమ్మతల్లి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమానికి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు ముఖ్య అతిథులుగా హాజరుకాగా, ముదిరాజ్ కులస్తులు, గ్రామ పెద్దలు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే అమ్మవారిని దర్శించుకుని, ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పెద్దమ్మతల్లి దీవెనలతో గ్రామ ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆయన అన్నారు. ఈ పెద్దమ్మతల్లి విగ్రహ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో సంతోష దయాకముగా ఉందని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్, టేకుమట్ల మాజీ జెడ్పిటిసి పులి తిరుపతిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి కృష్ణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కత్తి సంపత్ గౌడ్, తోట గట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

# మామిడి సాగులో మెలైన యాజమాన్య పద్ధతులు పాటించాలి

**-జిల్లా ఉద్యానవన పట్టుపరిశ్రమ అధికారి జీనుగు మరియన్న**



మహబూబాబాద్,డిసెంబర్28,ప్రభాతవార్త: మామిడి సాగులో రైతులు మెలైన యాజమాన్య పద్ధతులు పాటించాలని జిల్లా ఉద్యాన వన పట్టు పరిశ్రమ అధికారి జీనుగు మరియన్న సూచించారు. శనివారం బయ్యారం మండలంలోని పలు గ్రామాలను సందర్శించి సాగులో ఉన్న ఆయిల్‌ఫామ్, మిరప, మామిడి, కూరగాయాల తోటల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. జిల్లాలో 13,011ఎకరాల్లో మామాడి తోటలు సాగు అవుతున్నాయని సీజన్ ప్రారంభమవుతున్నందున మామిడి సాగు చేసే రైతులు యాజమాన్య పద్ధతులతో పాటు సస్యరక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. మొగ్గలను ఉత్తేజపరిచి తొందరగా పూల తెప్పించడానికి తేలికపాటి తడి ఇవ్వాలన్నారు. పచ్చిపూత దశలో అంటే పూత కాడలు బయటకు వచ్చే పూలు వికసించకుండా ఇంకా మొగ్గదశలో ఉన్నప్పుడు లీటరు నీటికి 0.3మి.లీ ఇమిడాక్లోప్రిడ్ కాలిపి పిచికారి చేయడం ద్వారా తెనె మంచు పురుగులను నివారించవచ్చన్నారు. ప్రతి రైతు పొలం గట్ల మీద పొలం చుట్టూ, పెరట్లో ఆయిల్‌ఫామ్ పండ్ల తోటలో అంతర పంటలుగా డాబాల మీద, ఇంటి ముంగిట రోజువారి అవసరాల నిమిత్తం అన్ని రకాల కూరగాయలను సాగుచేసుకోవాలని సూచించారు. పందిరిపై కూరగాయల సాగు, ట్రెల్లిస్ మెథడ్‌లో టమాటా సాగు మొదలైన పద్ధతులు పాటించాలన్నారు. ఈ సందర్భణలో ఉద్యాన అధికారి ఏ.జె శాంతిప్రియదర్శిణి, ఆర్.శ్రీనివాసరావు, రైతులు నర్సింహారావు, బిక్షం, శ్రీనివాసు, ఉమ, వెంకటేశ్వర్లు, యాకన్న, బింద సేద్యం అధికారులు అశోక్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# మహబూబాబాద్ వార్త

**మహబూబాబాద్, మరిపెడ, కురవి, గార్ల, బయ్యారం**

## విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

మహబూబాబాద్ రూరల్,డిసెంబర్28,ప్రభాతవార్త:



మున్సిపాలిటి పరిధిలోని జమాండ్లపల్లి జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో శనివారం స్ఫూర్తి ఎడ్యుకేషన్ రూరల్ డెవలప్‌మెంట్ అధ్యక్షులు రామసహాయం శ్రీధర్‌రెడ్డి చొరవతో దాత లయన్స్‌క్లబ్ హన్మకొండకు చెందిన యర్రంరెడ్డి మహేందర్‌రెడ్డి పదొవ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. పాఠశాల ప్రధానోపాద్యాయులు సమ్మెట వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతు ప్రభుత్వ పాఠశాలలోని పేద విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేయడం అభినందనీయం అన్నారు. విద్యార్థులు స్టడీ మెటీరియల్‌ను సద్వినియోగం చేసుకొని ఉత్తమ ఫలితాలు సాదించాలన్నారు. అదేవిధంగా అపరిచిత వ్యక్తులతో జాగ్రత్తగా ఉండాలని అత్యవసరమైతే 1098కి కాల్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రేవూరి రమణారెడ్డి, సుభాష్, ఉపాద్యాయులు వెంకటేశ్వర్లు, సైదుల్‌రెడ్డి, శ్యాంప్రసాద్, శ్రీనాథ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## మల్టీ పర్సప్ విధానాన్ని రద్దు చేయాలి

**-సిఐటియు జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజు**

మహబూబాబాద్,డిసెంబర్28,ప్రభాతవార్త:



పంచాయతీ సిబ్బంది మల్టీ పర్సస్ విధానాన్ని రద్దు చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజు డిమాండ్ చేశారు. శనివారం జిల్లాలోని గ్రామపంచాయతీ సిబ్బంది కలెక్టరేట్ ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆకుల రాజు మాట్లాడుతూ పంచాయతీ సిబ్బందిని రెగ్యులర్ చేసి జీవో 51ని సంవరించాలన్నారు. కేటగిరిల వారిగా వేతనాలు పెంచాలన్నారు. కారోబార్, బిల్ కలెక్టర్‌లకు స్పెషల్ స్టేషన్ కల్పించాలని పెండింగ్‌లో ఉన్న వేతనాలు పెంచాలని అన్నారు. వేతనాలు చెల్లింపులో జాప్యంపై టోకెన్ సమ్మెకు దిగామని ప్రభుత్వం వెంటనే స్పందించి తమ సమస్యలు పరిష్కరించాలన్నారు. లేనియెడల జనవరి 4తర్వాత నిరవదిక సమ్మెకు దిగుతామని హెచ్చరించారు. అనంతరం సంబందిత వినతిపత్రాన్ని జిల్లా పంచాయతీ కార్యాలయంలో డిఎల్‌పివో కనకదుర్గకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ యూనియన్ ి(ఐటియు) జిల్లా అధ్యక్షుడు ఎం.డి మోహినుద్దిన్, ఎల్లయ్య, ఉపేంద్రచారి, నాగేశ్వరరావు, లతీఫ్, అశోక్, దస్తగిరి, దాసు, కనకలక్ష్మి, యాకలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## వీర్ బాల్ దివాస్‌లో పాల్గొన్న నేతాజి సేవా సమితి బాధ్యులు

మహబూబాబాద్ అగ్రికల్చర్,డిసెంబర్28,ప్రభాతవార్త:



ఈ నెల 27న నేతాజి సేవా సమితి బాధ్యులు పంజాబ్ రాష్ట్రంలోని మోహాలీ వద్ద జరిగినటువంటి వీర్ బాల్ దివాస్‌లో పాల్గొని సిక్కుమతంలో అత్యంత గౌరవనీయులైన గురు గోవింద్ సింగ్ ముగ్గురు కుమారులు సాటిలేని ధైర్య సహసాలు ప్రదర్శించారని ఈసందర్భంగా వారి త్యాగాలకు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నేతాజి సేవా సమితి వ్యవస్థాపకులు కందుల నాగరాజు, కోశాధికారి మైస రోహిత్, కో కన్వీనర్ ఒబిలిశెట్టి రామకృష్ణ, కవిత, రీసు, ప్రత్యూష, బాలలు రిది ప్రియాంష, అర్జున్, రుద్రాణ్, దృవిన్ తదితరులు పాల్గొన్నారు.

## పోస్టు మెట్రిక్ స్కాలర్‌షిప్ మంజూరుకై ధరఖాస్తుల ఆహ్వానం

మహబూబాబాద్,డిసెంబర్28,ప్రభాతవార్త: జిల్లాలో 2024-25 విద్యా సంవత్సరానికి గాను పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్ మంజురుకై ధరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా షెడ్యుల్ కులాల అభివృద్ధి అధికారి ఎం.నరసింహస్వామి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్కాలర్‌షిప్ ధరఖాస్తుకై ఫ్రెష్, రెన్యూవల్ విద్యార్థులు ఈ నెల 31లోగా ఆన్‌లైన్‌లో ధరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

## బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ


బయ్యారం,డిసెంబర్28,ప్రభాతవార్త:



బయ్యారం మండలంలోని కొత్తపేట గంధంపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు పెనుగొండ పుల్లయ్య మత్రుమూర్తి ఇటీవల కిందపడి కాలు విరుగి అనారోగ్యంతో బాధపడుతుండగా కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య ప్రవీణ్‌నాయక్ ఇల్లందు ఎమ్మెల్యేకు విషయం చెప్పడంతో శనివారం ఎమ్మెల్యే బాధిత కుటుంబాన్ని పరామర్శించి అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఎమ్మెల్యే వెంట బొమ్మకంటి రాంబాబు, చల్లా సురేష్, పూల్లూరి బాలరాజు, కొల్లిపాక రవి, సాయి, మాజీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## మాజీ ప్రధానికి ఎమ్మెల్యే ఘన నివాళి

బయ్యారం,డిసెంబర్28,ప్రభాతవార్త:



భారత దేశ ఆర్థిక వేత్త, రాజనీతిజ్ఞుడు, తెలంగాణ రాష్ట్ర నిర్మాణ కర్త, మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ మరణం కాంగ్రెస్ పార్టీకి, యావత్ భారతావనికి తీరని లోటని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. శనివారం మండలకేంద్రంలోని స్థానిక బస్టాండ్ సెంటర్ సమీపంలో బయ్యారం సొసైటి చైర్మన్ మూల మధుకర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సంతాప సభలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర నిర్మాణానికి మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ సేవలు మరువలేనివన్నారు. దేశానికి అనేక సంస్కరణలు తీసుకొచ్చి ఆర్థికంగా బలోపేతం చేశారన్నారు. గ్రామీణ ఉపాధి హామి పథకానికి చట్టబద్ధత కల్పించి ప్రజల ఆకలి తీర్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య ప్రవీణ్‌నాయక్, చెరుకుపల్లి నరేందర్, మండా నాగరాజు, వెంకటపతి, వేల్పుల శ్రీనివాస్, నాగమణి, వీరబోయిన సంపత్, చంద్రారెడ్డి, నర్సయ్యా, రాము, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## స్టడీ మెటీరియల్ పంపిణీ

చిన్నగూడూరు,డిసెంబర్28,ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని జిల్లాపరిషత్ ఉన్త పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు రూ.15వేల విలువైన స్టడీ మెటీరియల్‌ను స్ఫూర్తి ఎడ్యుకేషన్ అధ్యక్షులు రామసహాయం శ్రీధర్‌రెడ్డి సభ్యులు రాచకొండ ఉపేందర్ చొరవతో అందజేయగా శనివారం జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్‌రెడ్డి పంపణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు స్టడీ మెటీరియల్‌ను సద్వినియోగం చేసుకొని ఉత్తమ ఫలితాలు సాదించాలన్నారు. బుచ్చయ్య, యర్రంరెడ్డి మహేందర్, రేవూరి రమణారెడ్డి, ఉపాద్యాయులు రామకృష్ణ, ఉపేందర్, ఫిరోజ్‌ఖాన్, పృద్విరాజ్, కృష్ణ, శ్రీనివాస్, స్వామినాద్‌బాబు, సునిత పాల్గొన్నారు.

## పాఠశాలల అకస్మిక తనిఖీ

మహబూబాబాద్ రూరల్,డిసెంబర్28,ప్రభాతవార్త:




మండలంలోని పర్వతగిర కాంప్లెక్స్ పరిధిలోని ఎంపిపిఎస్ దూదియాతండా, ఎంపిపి కేవులతండా, ఎంపిపి వి.ఎస్ లక్ష్మిపురం పాఠశాలలను కాంప్లెక్స్ ప్రధానోపాద్యాయులు మందుల శ్రీరాములు శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గుణాత్మకమైన విద్య అందించడంలో ఉపాద్యాయులు నిరంతరం విద్యార్థులను సన్నదులు చేయాలని, కాంప్లెక్ పరిధిలో ఉండబడిన పాఠశాలల ప్రధానోపాద్యాయులు, ఉపాద్యాయులు ఎఫ్ఎల్ఎన్ సమర్ధవంతంగా నిర్వహించాలని సూచించారు. ప్రధానోపాద్యాయులు టెస్టింగ్ రిజిస్టర్ మెంటైన్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మౌనిక, సతీష్, సునితారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

బయ్యారం,డిసెంబర్28,ప్రభాతవార్త: బయ్యారం మండలంలోని రామాలయ వీదిలో రావుల రవికి రూ.26వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆదేశాల మేరకు శనివారం బయ్యారం పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నాయిని శ్రీనివాస్‌రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్థికపరమైన ఇబ్బందులకు గురవుతున్న ప్రతి పేదవారికి కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న సహకారానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోడి అరుణ్‌కుమార్, చల్లా గోవర్ధన్, రావుల ఐలయ్య, వేణుమాధవ్ తదితరులు పాల్గొన్నారు.



# మాకు తరగతులు నిర్వహించాలి

**-కస్తూర్బా విద్యార్థుల ధర్నా**

చిన్నగూడూరు,డిసెంబర్28,(ప్రభాతవార్త): మండలంలోని కస్తూర్బా పాఠశాలకు చెందిన విద్యార్థులు మాకు తరగతులు నిర్వహించాలని శనివారం పాఠశాల గేటు ఎదుట ధర్నా నిర్వహించారు. గత 18రోజులుగా మాకు తరగతులు జరుగడం లేదని దీంతో తాము తీవ్రంగా నష్టపోతున్నామని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు.

**-క్లాసులు జరుగడంలేదు:**

రాష్ట్రవ్యాప్తంగా సమగ్ర శిక్ష ఉద్యోగుల జెఎసి పిలుపులో భాగంగా ఉపాధ్యాయులు సమ్మెకు దిగడంతో గత 18రోజులుగా మాకు క్లాసులు జరుగడం లేదని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొంతకాలం నుండి రెండు సబ్జెక్టులలో టీచర్లు లేక నష్టపోతున్నామని, ఉపాధ్యాయుల సమ్మెతో ఇతర పాఠశాలకు చెందిన ఉపాధ్యాయులు వస్తున్నారని వారు ఎలాంటి తరగతులు నిర్వహించకుండా ఫోన్‌లు



చూసుకుంటే కాలయాపన చేస్తున్నారని విద్యార్థులు ఆరోపిస్తున్నారు.

**-మా టీచర్స్ మాకు కావాలి:**

కేజీబివి విద్యార్థులు నిరంతరం మా వెంట ఉండే ఉపాధ్యాయులు మాకు కావాలని స్లోగాన్స్ చేస్తూ ధర్నాకు దిగారు. ఇతర పాఠశాలల నుండి వచ్చే ఉపాధ్యాయులు సాయంత్రం 4.30గంటలకే ఇంటికి వెళ్తున్నారని ఆ తర్వాత మమ్ములను చూసుకునే వారు ఎవరని వారు ప్రశ్నిస్తున్నారు.

**-ధర్నా విరమింప చేసిన ఎంఈవో:**

కేజీబివి పాఠశాల విద్యార్థులు గేటుముందు ధర్నా చేయగా విషయం తెలుసుకున్న మండల ఎంఈవో అక్కడకు చేరుకొని విద్యార్థులకు నచ్చచెప్పగా వారు వినకపోవడంతో మీకు అన్యాయం జరుగకుండా ఇతర ఉపాధ్యాయులు తరగతులు నిర్వహిస్తారని, ఇతర ఏమైనా సమస్య ఉంటే నాకు తెలియజేయాలని నచ్చచెప్పడంతో విద్యార్థులు దీక్షను విరమింప చేశారు.

# తొర్రూరు వార్త

## మన్ననలు పొందే విధంగా విధులు నిర్వహించాలి : డిఎస్పీ

నర్సింహులపేట,డిసెంబర్ 28, (ప్రభాతవార్త



ప్రజల మన్ననలు పొందే విధంగా పోలీస్ సిబ్బంది విధులు నిర్వహించాలని తొర్రూరు డిఎస్పీ కృష్ణకిషోర్ అన్నారు.శనివారం వార్షిక తనిఖీల్లో భాగంగా స్థానిక పోలీస్‌స్టేషన్‌ను ఆకస్మికంగా సందర్శనలో భాగంగా పోలీస్‌స్టేషన్ పరిసరాలు,రికార్డులు,సిబ్బంది వివరాలు,కేసుల వివరాలను పరిశీలించి పలు సూచనలు,సలహాలు అందచేశారు.అనంతరం నూతనంగా ఏర్పాటు చేసిన బ్యాట్‌మెంటిన్ క్రీడా మైదానాన్ని ప్రారంభించి సిఐ జగదీష్,ఎస్సై సురేష్‌తో క్రీడలను ఆడారు.ఈ కార్యక్రమంలో స్థానిక పోలీసులు పాల్గొన్నారు.

## పురుగుమందుల నియంత్రన చట్టంకు లోబడి ఉండాలి

నర్సింహులపేట,డిసెంబర్ 28, (ప్రభాతవార్త



పురుగు మందుల నియంత్రణ చట్టప్రకారం చట్టంకు లోబడి వ్యాపార లావాదేవిలు కొనసాగించాలని వ్యవసాయ శాఖ ఏడిఏ విజయచందర్ డీలర్లకు సూచించారు.శనివారం మండల కేంద్రంలోని పలు ఎరువులు,విత్తనాల దుఖాణాలను స్థానిక ఏఓతో కలిసి తనిఖీ నిర్వర్తించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....డీలర్లు వ్యవసాయ శాఖచే సిఫారస్ చేయబడిన పురుగుమందులను మాత్రమే విక్రయించాలని,రైతులకు బిల్లులు ఇస్తూ అన్ని రకాల రికార్డులు,స్టాక్,ధరల పట్టికను విధిగా రోజువారి విక్రయ కార్యక్రమాలు నమోదు చేయాలని సూచించారు.అనంతరం అక్కిరాల రెవిన్యు గ్రామంలోని పంట పొలాలను ఆయన పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ఎంఏఓ వినయ్ కుమార్,ఏఈఓ శరత్‌చంద్ర,రైతులు పాల్గొన్నారు.

## ఉపాధిహామీలు వెలుగు చూసిన అక్రమాలు

నర్సింహులపేట,డిసెంబర్ 28, (ప్రభాతవార్త



2023..24 ఆర్థిక సంవత్సరంలో జరిగిన జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం పనులపై శనివారం గ్రామీణ అభివృద్ది అధికారి ఆధ్వర్యంలో సామాజిక తనిఖీ 15వ విడత ప్రజావేదిక నిర్వహించారు .గత 10రోజులుగా మండలంలోని 22 జిపిల్లో సామాజిక తనిఖీ బృందం ఉపాధిహామీ పనులకు సంబందించిన రికార్డులపై ఆడిట్ నిర్వహించి, నివేధికను రూపొందించారు.మండలంలో 311 ఉపాధిహామీ పనులకుగాను రూ.6.99కోట్లు ఖర్చు చేసినట్లు వెల్లడించారు. జరిమానాలతోపాటు రికవరీకి ఆదేశించారు.ప్రతి జిపినుండి తప్పిదాలు వెలువడ్డాయి.జాబ్‌కార్డులు అప్‌డేట్ లేకపోవడం,డిమాండ్ ఫారంలో రైతుల సంతకాలు తీసుకోకపోవడం,పని ప్రదేశాల్లో నేమ్‌బోర్డులు ఏర్పాటు చేయకుండానే బిల్లులు చేయడం,మెక్కలు నాటకుండానే బిల్లులు వంటి అనేక తప్పిదాలను గుర్తించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో పిడి మధు సూదన్‌రావు,అడిషనల్ పిడి వీరబాబు,అంబుడ్స్‌మెన్,సామాజిక తనిఖీ బృందం తదితరులు పాల్గొన్నారు.

## అమరుల స్ఫూర్తితో పోరాటాలు బలోపేతం చేయాలి

మరిపెడ,డిసెంబర్28,(ప్రభాతవార్త):



అమరజీవి కామ్రేడ్ పిట్టల దుర్గయ్య స్ఫూర్తితో యువత ముందుకు సాగాలని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు అలువాల వీరయ్య పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. శనివారం మండలంలోని పురుషోత్తమా యగూడెం గ్రామంలో నేడు పిట్టల దుర్గయ్య 14వ వర్ధంతి సభ నిర్వహించగా వారు పాల్గొని మాట్లాడుతూ మండలంలో సాగునీరు ఎస్సారెస్పి 60డిబియం కాలువ కోసం మండలంలోని రైతాంగాన్ని కదలించి పోరాటాన్ని చేయడంలో ముందున్నారన్నారు. నకిలీ విత్తనాలు, నకిలీ పురుగుమందుల వ్యాపారులు అధిక ధరలకు విక్రయిస్తుండగా అరికట్టేందుకు పోరాటాలు నిర్వహించారన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతరం పోరాటాలు చేయాలన్నారు. బాణాల రాజన్న, జిన్న లచ్చన్న, రమేష్, ఉప్పలయ్య, రాజశేఖర్, మమత, వెంకన్న, సోమన్న, శ్రీనివాస్‌రెడ్డి, దుర్గయ్య, రామన్న, సురష్, వెంకన్న, ఎల్లమ్మ కుటుంబ సభ్యులు పిట్టల శ్రావణ్, సునిత, పద్మ, నాయకులు, పిచ్చయ్య, అనసూర్య, జయమ్మ, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## మానుకోట జిల్లా కోర్టు ఎజిపిగా సునిత

మహబూబాబాద్ టౌన్,డిసెంబర్28,(ప్రభాతవార్త):



మహబూబాబాద్ జిల్లా కోర్టు అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్‌గా తాటిపాముల సునితను శనివారం రాష్ట్ర ప్రభుత్వం నియమిస్తూ ఉత్తర్వులు జారి చేశారు. జిల్లాలోని గార్ల మండలం గుంపెల్లగూడెం గ్రామానికి చెందిన తాటిపాముల సునిత గత 10సంవత్సరాలుగా మహబూబాబాద్ కోర్టులో విధులు నిర్వర్తిస్తున్నారు. ప్రభుత్వం తాజాగా విడుదల చేసిన ఉత్తర్వులలో జూనియల్ సివిల్ జడ్జి కోర్టులో అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్‌గా తాటిపాముల సునితను నియమించగా వారు విధుల్లో చేరారు. గత పది సంవత్సరాలుగా అనేకమంది నిరుపేదలకు ఎన్నో విధాల ఆధరిస్తూ తనవంతు సాయంగా ఉచితంగా అనేక కేసులను పరిష్కరించారు. రాబోయే కాలంలో తనవంతు బాధ్యతగా అటు ప్రభుత్వానికి, ఇటు ప్రజలకు తనవంతు బాధ్యతగా సేవ చేస్తానన్నారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ ప్రసిడెంట్, సీనియర్ న్యాయవాదులకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.

## 240కేజీల నల్లబెల్లం పట్టుకున్న పోలీసులు

గార్ల, డిసెంబర్28 (ప్రభాతవార్త):



ప్రభుత్వ నిషేధిత నల్లబెల్లంను పోలీసులు పట్టుకున్న సంఘటన మండల కేంద్రంలో శనివారం జరిగింది. ఎస్సై షేక్ రియాజ్‌పాష తెలిపిన వివరాల ప్రకారం పోలీస్‌సిబ్బంది కలిసి స్థానిక రైల్వే అండర్‌బ్రిడ్జి మూలమలుపు వద్ద పెట్రోలింగ్ చేస్తున్న క్రమంలో 8బస్తాల బరువుతో ఇద్దరు వ్యక్తులు తారసపడటంతో ఆపి నిండుగా ఉన్నా 8బస్తాలను తనిఖీ చేయగా ప్రభుత్వ నిషేధిత నల్లబెల్లం, పటికగా గుర్తించడం జరిగిందన్నారు. పటుట్బడిన ఇద్దరు వ్యక్తులను విచారించగా మహబూబాబాద్ మండలం సీతలతండా గ్రామానికి చెందిన భూక్య వీరన్న, బాణోత్ లింగమూర్తి ఇద్దరు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నెల్లూరు నుండి రైలుబండిలో 8బస్తాలలో సుమారు రెండు క్వింటాళ్ళు 40కేజీల నల్లబెల్లం, 5కేజీల పటికను తీసుకవస్తున్నట్లు. దీనివిలువ సుమారు 96,500 రూపాయలు ఉంటుందని, అదుపులోకి తీసుకున్న ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పెర్కోన్నారు.

## ఎస్సైను మర్యాదపూర్వకంగా కలిసిన సేవాలాల్ సేనా

గార్ల, డిసెంబర్28 (ప్రభాతవార్త):



గార్లమండల నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టి విధులు నిర్వర్తిస్తున్న నూతన ఎస్సై షేక్ రియాజ్‌పాషను శనివారం మండల సేవాలాల్ సేనా స్థానిక రక్షకభట నిలయంలో మర్యాదపూర్వకంగా కలిసారు. ఈసందర్భంగా సేవాలాల్ సేనా ఆద్వర్యంలో పుష్పగుచ్చాలు అందించి పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఫ్రెండ్లీ పోలీస్ విధానంలో శాంతిభద్రతలను కాపాడుతు మండల ప్రజలకు సేవలందించాలని ఈసందర్భంగా వారు కోరారుఈకార్యక్రమంలో సేవాలాల్ సేనా మండల అధ్యక్షులు గుగులోత్ సాయికుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి కిషన్‌నాయక్, దేవేందర్, శివ, మోతీలాల్, రామారావు, గోపా, సిద్దార్థ, మాత్రు, సీతారాం, సంపత్, రాంబాబు, తదితరులున్నారు.

# ఏజెన్సీలో ప్రభుత్వ అధికారుల అండతో వసుళ్ళ దందా

*కొత్తగూడ డిసెంబర్ 28 ప్రభాత వార్త :*
ఉమ్మడి కొత్తగూడ ఏజెన్సీ మండలం లో అనుమతులు లేకుండ బోర్లు, బావులు, విద్యుత్ కనెక్షన్,వేయిస్తున్న ఏజెంట్లు మరియు బండి ఓనర్లపై అట్రాసిటీ కేసులు నమోదు చేయాలని ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లెల రాము డిమాండ్ చేశారు. శనివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండలంలోని రెవెన్యూ, ఆర్ ఓ ఎఫ్ ఆర్ భూములలో ఎటువంటి అనుమతులు లేకుండ బోర్లు, బావులు, విద్యుత్ కనెక్షన్ వేస్తున్న వారిపై అట్రాసిటీ కేసులు నమోదు చేయాలని,చట్టాలను ఎరచూపి అక్రమాలకు పాటుపడుతున్న ఇతర వ్యక్తులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని అన్నారు. ఉమ్మడి కొత్తగూడెం మండలం పూర్తిగా ఏజెన్సీ ప్రాంతం అధికంగా ఆదివాసులు నివసిస్తున్నారు. వారికి ప్రత్యేకమైన సంస్కృతి సాంప్రదాయాలు హక్కులు, చట్టాలు కలిగి ఉన్నారు. పూర్వం ఈ దేశం కోసం ఎందరో ఆదివాసులు స్వేచ్ఛ స్వతంత్రం కోసం పోరాటం చేసి అమరులయ్యారన్నారు. ఈ దేశానికి స్వతంత్రం అనంతరం భారత రాజ్యాంగం ప్రత్యేకమైన భూభాగాన్ని హక్కులను చట్టాలను పొందుపరుస్తూ 5 వ షెడ్యూల్ ప్రాంతాన్ని రాజ్యాంగంలో పొందుపరుచుతూ 5 వ షెడ్యూల్ ని మినీ రాజ్యాంగం అని తెలపడం జరిగిందన్నారు. జల్ జంగిల్ జమీన్ మా గూడెం లో మా రాజ్యం నినాదంతో బ్రిటిష్ వారిపై ఆదివాసులు చేసిన పోరాటాల ఫలితంగా వారికి ప్రత్యేకమైన హక్కులు చట్టాలు చేయడం జరిగిందన్నారు.అందులో భాగంగానే పార్లమెంటు అటవీ హక్కుల గుర్తింపు చట్టం 2006 ని తీసుకురావడం జరిగిందన్నారు..అటవీ హక్కుల గుర్తింపు చట్టం 2006 లో



ఉన్న నియమ నిబంధనలు పాటించకుండా అధికారులు చట్టాన్ని నీ రుగారిస్తున్నారు.ఏజెన్సీ మండలంలో విధులు నిర్వహిస్తున్న వివిధ శాఖల ప్రభుత్వ ఉద్యోగులు ఏజెన్సీ చట్టలని గౌరవించాలని చట్టాలుకు హాని కలిగించే విధంగా వ్యవహరిస్తే ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ చూస్తూ ఊరుకోదని భారత రాజ్యాంగం ఆదివాసులు కల్పించిన హక్కులు చట్టాలు అమలు కొరకు తుడుం దెబ్బ పోరాడుతూ ఉంటుందని అన్నారు.ఉమ్మడి మండలంలో అనుమతులు లేకుండా ఉన్న బోర్ వెల్స్ బండ్లను సిజ్ చేసి బండి యజమాని మరియు ఏజెంట్ల పై అట్రాసిటీ కేసు నమోదు చేయాలని ఏజెన్సీ ప్రాంతంలో విధులు నిర్వహిస్తున్న వివిధ శాఖల ఉద్యోగులు చట్టాలకు హాని కలిగించవద్దని ఏజెన్సీలో . ఈ సమావేశంలో ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లెల రాము, తుడుం దెబ్బ జిల్లా అధ్యక్షులు సువర్ణపాక వెంకట రత్నం, పూనెం సందీప్ కుమార్ తుడుం దెబ్బ మండల అధ్యక్షుడు, మల్లెల సారయ్య ప్రధాన కార్యదర్శి, యాప జగన్నాథం తదితరులు పాల్గొన్నారు

## ధాన్యం కళ్లదారులు ఎటువంటి దోపిడీ చేయకుండా కాంటాలు పెట్టాలి

*కొత్తగూడ డిసెంబర్ 28 ప్రభాత వార్త :*
ధాన్యం కాంటాలపై కల్లాదారులు ఎటువంటి దోపిడీ చేయకుండా ధాన్యం కొనుగోలు చేయాలని పి వై ఎల్ కొత్తగూడెం గంగారం మండల అధ్యక్షులు ఈసం రామస్వామి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయన మాట్లాడుతూ అమాయకులైనటువంటి రైతులు ఎండనక వాననక ఎంతో ఆరుకాలం కష్టపడి వడ్లు పండించడం జరుగుతుందన్నారు.వడ్ల కల్లం పట్టినటువంటి కళ్లదారులు ఎటువంటి దోపిడీ లేకుండా కాంటాలు నిర్వహించాలని డిమాండ్ చేస్తూ, అలాగ ఏ రైతు ఒక్క



వడ్లు కాంట పెడుతారు ఆ యొక్క రైతు కాంటా దగ్గర ఉండి బరాబరి ఒక్క బస్తా 41 కిలో మాత్రమే జోకించుకోవాలి ఏ ఒక్కరైతు కూడా తొందరపడి కాంటాలు పెట్టించుకోకండి మ్యాచ్చరు వచ్చిన తర్వాతనే వడ్లు కాంటా పెట్టించుకో వాలని అన్నారు.

# భారతదేశ ప్రతిష్ట పెంచిన మన్మోహన్‌సింగ్

*కేసముద్రం, డిసెంబర్ 28, ప్రభాతవార్త*
దేశ ఆర్థిక వ్యవస్థ దశదిశను మార్చి అగ్రదేశాల సరసన భారత్‌ను నిలబెట్టిన మహనీయుడు మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ అని శ్రీవివేకవర్ధిని హైస్కూల్ కరస్పాండెంట్ చిర్ర యాకాంతంగౌడ్ అన్నారు. ఈమేరకు శనివారం ఆ పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో దివంగత మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. దేశంలో నగటు పౌరుడి సంక్షేమం కోసం మన్మోహన్‌సింగ్ చేసిన కృషి వల్లనే భారతదేశం ప్రపంచ శక్తిగా ఎదిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ చిర్ర నరేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



కేసముద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షుడు గుండు సురేందర్ మాట్లాడుతూ మన్మోహన్‌సింగ్ తన అనుభవాన్ని మొత్తం ఉపయోగించి దేశాన్ని ఆర్థిక సంక్షోభం నుండి గట్టెక్కించారని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

### టిపిటిఎఫ్ ఆధ్వర్యంలో....

మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్‌సింగ్ మరణం పట్ల టిపిటిఎఫ్ మండలశాఖ ఆధ్వర్యంలో సంతాపం వ్యక్తం చేసారు. ఈమేరకు శనివారం

# ఎస్ఎస్‌సి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణి

*గూడూరు, డిసెంబర్ 28, ప్రభాతవార్త*
మండలంలోని మట్టెవాడ గిరిజన ఆశ్రమోన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు కొమురంభీం యూత్ ఆధ్వర్యంలో స్టడీ మెటీరియల్ పంపిణి చేసారు. ఈమేరకు శనివారం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మహబూబాబాద్‌కు చెందిన సీనియర్ న్యాయవాది మామిడాల సత్యనారాయణ మాట్లాడుతూ సమాజంలో అంతరాలు తొలిగిపోయి సమసమాజ స్థాపన కోసం విద్య క్రియాశీల పాత్ర పోషిస్తుందని, విద్య ద్వారానే అన్ని వర్గాల్లో మార్పు వస్తుందని అన్నారు. ఏజెన్సీ గ్రామాల నుండి ఆదివాసీ, గిరిజన విద్యార్థులు విద్యలో రాణించి తిరిగి తమ ప్రాంతాల అభివృద్ధికి దోహదపడాలన్నారు. మట్టెవాడ గ్రామానికి చెందిన న్యాయవాది వాసం ఆనంద్‌కుమార్ సహకారంతో ఈ స్టడీ మెటీరియల్‌ను విద్యార్థులకు అందజేయడం జరిగిందని కొమురంభీం యూత్ ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి రేగ వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ సంధ్య, హెచ్ఎం సారంగపాణి. వాసం వీరస్వామి, యూత్ అధ్యక్షుడు ఈసం రమేష్, మహేష్, ఉపాధ్యాయులు శ్యామల, లాలు, సూర్యనారాయణ, రవి, వెంకన్న పాల్గొన్నారు.






## మన్మోహన్ సింగ్ మృతి దేశానికి తీరని లోటు

*గంగారం డిసెంబర్ 28 ప్రభాతవార్త*



గంగారం మండల కేంద్రంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు జాడి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో శనివారం మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ చిత్రపటానికి జాడి వెంకటేశ్వర్లు తో పాటు మాజీ,ఎంపిపి,సువర్ణపక సరోజనజగ్గారావు,మాజీ జడ్పిటిసి ఈసం రామ,మాజీ వైస్ ఎంపిపి మూడిగా విరభద్రపోతయ్య లు కలిసి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు అనంతరం రెండు నిముషాలు పాటు మోనం పాటించి ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకున్నారు ఈ సందర్భంగా అధ్యక్షుడు జాడి వెంకటేశ్వర్లు మాట్లాడుతు దేశంలో ఎన్నో ఆర్థిక సంస్కరణలకు శ్రీకారం చుట్టిన మన్మోహన్ సింగ్ చిరాస్మరణీయులు మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ గారి మరణం భారత దేశానికి తీరని లోటు దేశ ఆర్థిక వ్యవస్థను సంస్కరించడంలో ఆయన కీలక పాత్ర పోషించారు దేశానికి ఆయన చేసిన సేవా రాజకీయ జీవితం వినయంతో కూడిన నడవడిక ఎప్పటికీ గుర్తుండిపోతాయి. 1991 నుంచి 2014 వరకు మన్మోహన్ సింగ్ చేసిన సేవలు దేశ చరిత్రలో స్వర్ణ యుగమే ఆయన వినయ విధేయత గల వ్యక్తి. ఆయన మాటలు గట్టిగా మాట్లాడకపోయినా మోనమే ఘనంగా పనిచేస్తుంది. ఆయన ఆలోచన లోతు దేశ ఆర్థిక వ్యవస్థను నిలబెట్టిందన్నారు. పాఠాలు చెప్పే అధ్యాపకుడి నుంచి దేశాన్ని పాలించిన ప్రధానమంత్రి దాకా. ప్రతి దశలో ప్రతి పనిలో ఆయన పేరు చెరగని ముద్రల నిలిచిపోయింది నేటితరం రాజకీయాల్లో రేపటి తరానికి ఆదర్శంగా విద్యావేత్త ఆర్థిక వేత్త సంస్కరణల రూపశిల్పి మన్మోహన్ సింగ్ ను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాల్సిన అవసరం ఉందంటూ ఆయన అన్నారు కార్యక్రమంలో కోఆప్షన్ ఎస్కే సయ్యద్, మండల ప్రధాన కార్యదర్శి రాదారపు కొమురయ్య, మాజీ సర్పంచులు వెంకటలక్ష్మి,చింత సారక్క, వర్కింగ్ ప్రెసిడెంట్ పెనుక పురుషోత్తం, మండల యూత్ అధ్యక్షుడు ముడిగా విజయ్, మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ గుండగాని శ్రీధర్, సీనియర్ నాయకులు సాంబయ్య, సమ్మయ్య, బక్కయ్య, రవి, యాదగిరి,ఈసం సురేష్, గోగు సునీల్, గోగు సురేష్, బీరబోయిన రామస్వామి, రఘు, సుంచ వెంకటేష్, శ్రీను, పాపయ్య, నరేష్, కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

## బొల్లం కొమురయ్య కు నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు

*కొత్తగూడ డిసెంబర్ 28 ప్రభాతవార్త :*
మండలంలోని కోనాపూర్ లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొల్లం కొమురయ్య ఇటీవల అనారోగ్యంతో కాలం చెందాడు, శని వారం దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వజ్జ సారయ్య, కాంగ్రెస్ పార్టీ మండల బ్లాక్ అధ్యక్షులు సుంకర బోయిన మొగిలి, జిల్లా ప్రధానకార్యదర్శి బానోత్ రూప్ సింగ్, నర్సంపేట మార్కెట్ కమిటీ డైరెక్టర్ బొల్లు రమేష్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, కర్ర జెనర్దన్ రెడ్డి, ఎంపిటిసి మాజీ హలవత్ సురేష్ , మాజీ సర్పంచ్ కుంజా బిక్షపతి, బోయినేని ప్రశాంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ యూత్ మండల అధ్యక్షులు, ముడిగ విజయ్ గంగారం మండల కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, సోలెం వెంకన్న మండల నాయకులు, కత్తుల వెంకన్న సాదిరెడ్డిపల్లి గ్రామ కమిటీ అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.



# ఉద్యానవనంలో సౌకర్యాలు కల్పించాలి

## జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

ప్రభాతవార్త ప్రతినిధి జయశంకర్ భూపాలపల్లి

ఉద్యానవనంలో సౌకర్యాలు కల్పించాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. శనివారం భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధి సుభాష్ కాలనిలోని ఆచార్య జయశంకర్ ఉద్యానవనాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ శనివారం పరిశీలించారు. ఉద్యానవనంలోని ఓపెన్ జిమ్, పిల్లలు ఆటలు ఆడుకోవడానికి ఏర్పాటు చేసిన ఆట వస్తువులను పరిశీలించారు. పిల్లల ఆటవస్తువులు శిథిలావస్థకు చేరుకున్నాయని వాటి స్థానంలో



కొత్త ఆటవస్తువులు ఏర్పాటు చేయాలని సూచించారు. ఓపెన్ జిమ్ ప్రాంగణంలో వేసిన రబ్బరు టైల్స్ పాడైపోయాయని వాటిని మార్చాలని, ఓపెన్ జిమ్ పరికరాలను మరమ్మత్తులు చేయించాలని మున్సిపల్ అధికారులకు సూచించా రు. ఉద్యానవనంలో మొక్కల పెంపకాన్ని పరిశీలించిన కలెక్టర్ నిర్వహణ బావుందని సంతృప్తి వ్యక్తం చేశారు. జయశంకర్ ఉద్యానవనం అభివృద్ధికి కావలసిన ప్రతి పాదనలు రూపొందించాలని మున్సిపల్ అధికారులను ఆదేశించా రు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయ లక్ష్మి, మున్సిపల్ కమిషనర్ రాజేశ్వర్, పట్టణ ప్లానింగ్ అధికారి సునీల్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపోరాటాలతోనే సమస్యల పరిష్కారం

## - సీపీఎం కేంద్రకమిటీ సభ్యులు జి.నాగయ్య

స్టేషన్‌ఘన్‌పూర్, డిసెంబరు 28 (ప్రభాతవార్త) :

ప్రజాపోరాటాల ద్వారానే సమస్యల పరిష్కారం అవుతాయని, పార్టీ కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు జి.నాగయ్య పిలుపునిచ్చారు. స్టేషన్‌ఘనపూర్ మండలకేంద్రంలోని మా గార్డెన్స్‌లో సిపిఎం రెండవ రోజు ప్రతినిధులసభకు అధ్యక్షవర్గంగా రాపర్తి రాజు, ఇర్రి అహల్య, బూడిద గోపి, మునిగెల రమేష్ వ్యవహరించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా మహాసభ పర్యవేక్షకులుగా జి.నాగయ్య హాజరై మాట్లాడుతూ దేశంలో బిజెపిపార్టీ అధికారంలో వచ్చిన నాటినుండి ఉపాధిహామీ పథకానికి నిధులు కేటాయించకుండా నీరుగారుస్తున్నటువంటి పరిస్థితి ఉందని, దీంతో నిరుద్యోగం తీవ్రస్థాయిలో పెరుగుతుందని, దేశంలో నిరుపేదలో కార్మికుల కర్షకులపై పన్నుల బారాలను మోపుతూ సంపన్నులకోసం ప్రతిబడ్జెట్ సమావేశాల్లో లక్షలవేలకోట్ల రూపాయలు రాయితీలు ఇస్తున్నటువంటి పరిస్థితి ఉందన్నారు. రైతాంగం సంవత్సరం పాటు ఢిల్లీ చుట్టూ 13నెలల పాటు 5లక్షలమంది రైతులు అక్కడే గుడారాలు ఏర్పాటు చేసుకుని




వండుకొని భార్యా పిల్లలు అనేకమంది పోరాటం చేసిన ఫలితంగా తెచ్చిన రైతు వ్యతిరేక నల్ల వ్యవసాయ మూడు చట్టాలను భారత పార్లమెంటు సాక్షిగా ఉపసంహరించు కుంటున్నట్లు దేశ రైతాంగానికి మూడు క్షమాపణలు చెప్పిన పరిస్థితి ఉందన్నారు. కానీ ఎన్నికలు సమీపిస్తున్నాయని గ్రహించి దేశ రైతాంగానికి ప్రధానమంత్రి రాతపూర్వకంగా హామీని ఇవ్వడం జరిగిందని ఇచ్చిన హామీలను నేటికీ అమలు చేయని కారణంగా తిరిగి దేశ రైతాంగం ఢిల్లీ చుట్టుపక్కల హరియానా, పంజాబ్, ఉత్తరప్రదేశ్ రైతాంగం పోరాటాలను ప్రారంభించి అమరణ నిరాహార దీక్షలు నిర్వహిస్తున్నారన్నారు. మోడీ ప్రభుత్వం ఇప్పటికైనా రైతాంగానికి స్వామినాథన్ కమిషన్ సిఫారసుల ప్రకారం గిట్టుబాటు ధరలు చట్టం చేయాలని, అదేవిధంగా ఫసల్ బీమాయోజన రైతులకు అనుకూలంగా మార్చాలని, కిసాన్ సామాన్ నిధి సంవత్సరానికి 10వేల రూపాయలకు పెంచాలని దేశవ్యాప్తంగా రైతాంగ రక్షణకోసం దేశవ్యాప్తంగా రుణ విమోచన చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఉపాధిహామీ పథకంపై దాడి రాజ్యాంగ విలువల మీదదాడి రాజ్యాంగం మీద దాడి ప్రజాస్వామ్యం లౌకికతత్వంపై దాడి ప్రాంతీయపార్టీల మీదదాడి మొత్తం భారతదేశ మనిత్వంపై మత విశ్వాసాలపై మతసామరస్యంపై దాడి చేస్తూ మతోన్మాద ధోరణులను పెంపొందిస్తూ భారతదేశ అస్తిత్వంపై దాడిచేస్తున్న ఆర్‌ఎస్‌ఎస్ బిజెపిని నిలువరించడం కోసం వామపక్షా పార్టీలతో కలిసి ఐక్య ఉద్యమాలను ఉధృతం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా నిర్మాణ గైడ్ కామ్రేడ్ ఎండి.అబ్బాస్, జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు రాపర్తి సోమయ్య, సింగారం రమేష్, సాంబరాజు యాదగిరి, బొట్ల శేఖర్, జిల్లా కమిటీ సభ్యులు జోగు ప్రకాష్, సుంచు విజయేందర్, భూక్యా చందు నాయక్, బెల్లంకొండ వెంకటేష్, చిట్యాల సోమన్న, కోడెపాక యాకయ్య, బోడ నరేందర్, పోతకమూరి ఉపేందర్, ఎండి.అజారుద్దీన్, ఎండి షబానా, ప్రజా సంఘాల నాయకులు ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి బానోతు ధర్మబిక్షం, గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి అజ్మీర సురేష్ నాయక్, మండల కార్యదర్శి మాచర్ల సారయ్య, గుండెబోయిన రాజు, గంగాపురం మహేందర్, సాదం రమేష్ ,నర్సింలు సౌందర్య, సుమ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులు మెళకువలను పాటించి సాగు చేస్తే అధిక దిగుబడులు

## -జిల్లా కలెక్టర్ సత్యశారద

నర్సంపేట, డిసెంబర్ 28, ప్రభాతవార్త

రైతులు పండించిన పంటలపై మెళకువలు పాటిస్తే ఉత్పత్తులకు మార్కెట్లో మంచి ధర దక్కి, సాగు లాభసాటిగా ఉంటుందని జిల్లా కలెక్టర్ డా.సత్యశారదా పేర్కొన్నారు. శనివారం వ్యవసాయ మార్కెటింగ్, ఉద్యానవనాల శాఖల సంయుక్త ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా నర్సంపేట మండలం మాదన్నపేట గ్రామ రైతు వేదిక వద్ద మిరప కోత అనంతరం తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఏర్పాటు చేసిన రైతు అవగాహన, శిక్షణ కార్యక్రమంలో కలెక్టర్ డా.సత్యశారద ముఖ్య అతిథిగా హాజరై పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నో వ్యయ ప్రయాసలకోర్చి, పంట పండించిన రైతన్నలు, కోతల సమయంలో కూడా తప్పనిసరిగా కొన్ని మెళకువలు పాటించాలని, లేనిచో తాలు అధికంగా వచ్చి, నిల్వలో అఫ్లోటాక్సిన్స్ వల్ల



నాణ్యత దెబ్బతినే ప్రమాదం ఉందని, ఈ సమస్యలను అధిగమించి, నాణ్యమైన దిగుబడులు, అధిక ధర పొందాలంటే కోతలు, అనంతరం కాయలు ఆరబెట్టే సమయంలో కూడా శాస్త్రీయ విధానాలను పాటించాల్సిన అవసరం ఉందన్నారు. నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి గ్రామంలో మిరప పంట సాగు సీజన్ కంటే ముందు జూన్ జులై మాసాలలో ఏర్పాటు చేయడం వలన రైతులకు పెట్టుబడి భారం తగ్గించడంతో పాటు నాణ్యమైన దిగుబడి సాధించి అధిక మార్కెట్ ధరలు పొందే అవకాశం ఉందన్నారు. ఉద్యానవన శాస్త్రవేత్తలు నాగరాజు, వీరన్న పాల్గొని మిరప పంటలో పీడల నివారణ చేయాల్సిన చర్యల పైకూలంకషంగా వివరించారు. అనంతరం క్షేత్రస్థాయిలో అధికారులు, రైతులతో కలిసి కలెక్టర్ మిర్చి పంటను పరిశీలించారు. జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అనురాధ, జడ్పీ సీఈవో రామిరెడ్డి, ఆర్డీవో రమాదేవి, మార్కెటింగ్ శాఖ జాయింట్ డైరెక్టర్ శ్రీనివాస్, డిప్యూటీ డైరెక్టర్ పద్మావతి, ఏనుమాముల మార్కెట్ కార్యదర్శి నిర్మల, మార్కెటింగ్ అధికారి సురేఖ, ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు రవీందర్‌రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

# ఇండ్ల సర్వే ప్రక్రియలో వేగం పెంచాలి

## - జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్

పాలకుర్తి, డిసెంబరు 28 (ప్రభాతవార్త):



పాలకుర్తి నియోజకవర్గ పరిధిలో కొనసాగుతోన్న ఇందిరమ్మ ఇళ్ల సర్వేను జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ పర్యవేక్షించారు. ఈసందర్భంగా దరఖాస్తుదారుల పూర్తి వివరాలను సేకరించి యాప్‌లో సక్రమంగా నమోదు చేయాలని, ఎటువంటి అలసత్వం వహించరాదని, అవసరమైన భూమిపత్రాలు, కరెంట్ బిల్లు వంటి వాటిని సరైన విధంగా పరిశీలించి, ఇంటి చిత్రాలను స్పష్టంగాతీసి సమగ్ర సమాచారాన్ని ఆన్లైన్‌లో పొందుపరచాలని ఆయన సూచించారు. అనంతరం స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపీవో, పంచాయతీ కార్యదర్శి, సర్వేయర్‌లతో నిర్వహించిన గూగుల్‌మీట్ ద్వారా వారికి తగిన సలహాలు, సూచనలు చేశారు. ఈనేపథ్యంలో సర్వేనిదానంగా జరిగే గ్రామాల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. అలాగే ఈ సర్వేప్రక్రియలో వేగంపెంచి, ఎక్కడా కూడా తప్పులు దొర్లకుండా నిర్దేశిత గడువులోగా పూర్తిచేయాలని ఆదేశించారు. పేదలకు ఇందిరమ్మ ఇళ్లను అందించుటకు, వారి కనీసజీవన ప్రమాణాలను మెరుగుపరచడం కోసం రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతతో ఈసర్వేను చేపట్టిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ రాములు, ఎంపిఓ రవీందర్, ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కడిపికొండ రాజీవ్ స్వగృహ ఇందిరమ్మ కాలనీలను సందర్శించిన కలెక్టర్

ప్రభాతవార్త సుబేదారి:



శనివారం వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు, నగర మేయర్ గుండు సుధారాణి, హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య, జి డబ్ల్యు ఎం సి కమిషనర్ అశ్విని తానాజీ వాకడే తో కలిసి కడిపికొండ లోని రాజీవ్ స్వగృహ, ఇందిరమ్మ ఇండ్ల కాలనీని సందర్శించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు వారి కాలనీలోని సమస్యలు త్రాగునీరు, డ్రైనేజీ, ఎలక్ట్రిసిటీ, రోడ్లు మరియు పాఠశాల లేదని తదితర సమస్యలను పరిష్కరించాలని శాసనసభ్యులు నాగరాజును కోరారు. కాలనీ వాసులను ఉద్దేశించి శాసనసభ్యులు మాట్లాడుతూ ఇక్కడ 16 బ్లాక్ లు ఉన్నాయని ప్రతి బ్లాకు నుంచి ఒకరిని తీసుకొని 16 మందితో కమిటీగా ఏర్పడాలని సూచించారు. నగర మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ కార్పొరేషన్ ద్వారా శానిటేషన్ కొరకు ఒక వాహనాన్ని ఏర్పాటు చేస్తామని అలాగే లైటింగ్ మరియు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కొరకు గౌరవ ముఖ్యమంత్రి ప్రకటించిన మాస్టర్ ప్లాన్ డిపిఆర్‌లో ఉంది అని అన్నారు. సమస్యలన్నింటినీ దశలవారీగా పరిష్కరిస్తామని అన్నారు. కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ నగరంలో ఉన్న అపార్ట్మెంట్లలో వలె మీరు కమిటీ వేసుకుని నిర్వహణ కొరకు కొంత ఫీజును వసూలు చేసి శానిటేషన్, ప్లంబింగ్,ఎలక్ట్రిసిటీ సమస్యలను మీరే పరిష్కరించుకోవాలని సూచించారు. మీరు కమిటీ ఏర్పాటు చేసుకుంటే జి డబ్ల్యూ ఎంసీ వార్డు అధికారిని కూడా కమిటీని సూపర్వైజర్ చేసే విధంగా చేస్తామని అన్నారు. ఇంటి లోపల రిపేర్ ను సొంత ఖర్చులతో చేసుకోవాలని బిల్డింగ్ బయట సేవరేజ్ లైను, రోడ్డు, శానిటేషన్, ఎలక్ట్రిసిటీ మా తరపున ఎమ్మెల్యే గారి సహకారంతో పూర్తి చేస్తామని అన్నారు. బయట సానిటేషన్ కొరకు ఒక ప్రత్యేక డ్రైవ్ ను చేపట్టి త్వరలో పూర్తి చేస్తామని అన్నారు. త్రాగునీరు కావలసినంత ఇస్తామని, బస్సు సౌకర్యాన్ని ఎమ్మెల్యే గారు ఏర్పాటు చేయిస్తారని,ఇంటి నెంబర్ల కొరకు కమిషన్ గారు చెప్పినట్లు ఆన్లైన్లో అప్లై చేసుకోవాలని సూచించారు. గృహ నిర్మాణ, మున్సిపల్, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

## సీఎం కప్ రాష్ట్రస్థాయి పోటీలు ప్రారంభం

ప్రభాతవార్త సుబేదారి:

పల్లెల నుండి ప్రపంచ స్థాయి విజేతల కొరకు సీఎం కప్ రాష్ట్రస్థాయి పోటీలు హనుమకొండ జేఎన్ఎస్ లో శుక్రవారం ప్రారంభమయ్యాయి. ఈ పోటీలను వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, వర్ధన్న పేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు,





హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య శనివారం తిలకించారు. రాష్ట్రస్థాయి సీఎం కప్ లో భాగంగా నిర్వహించిన పోటీలో హ్యాండ్ బాల్ ఆటను మేయర్, ఎమ్మెల్యేలు, కలెక్టర్, తదితరులు క్రీడాకారులతో కలిసి ఆడారు. రాష్ట్రంలోని పలు జిల్లాల నుండి వివిధ క్రీడాంశాలలో పాల్గొనేందుకు వచ్చిన క్రీడాకారులను మేయర్, ఎమ్మెల్యేలు, కలెక్టర్ పరిచయం చేసుకున్నారు. క్రీడల్లో పాల్గొంటున్న క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ గ్రం థాలయ సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్, జిల్లా యువజన, స్పోర్ట్స్ ఆఫీసర్ అశోక్ కుమార్, ఇతర అధికారులు, కోచ్ లు, వ్యాయమ ఉపాధ్యాయులు, క్రీడాకారులు పాల్గొన్నారు

## కమ్యూనిస్టులే దేశభక్తులు

**సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాస రావు వరంగల్ లో**

**కదం తొక్కిన కామ్రేడ్స్ వరంగల్ లో ఘనంగా సిపిఐ శత జయంతి ర్యాలీ**

హన్మకొండ బ్యూరో : ప్రభాత వార్త డిసెంబరు 28.

దేశంలో కమ్యూనిస్టులే నిజమైన దేశ భక్తులని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ శత జయంతి ఉత్స వాల సందర్భంగా వరంగల్ నగరంలోని రైల్వే స్టేషను నుండి వరంగల్ చౌరస్తా వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన తక్కళ్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ దేశంలో మతాలు, కులాల మధ్య విబేధాలు సృష్టిస్తున్న మతోన్మాదులు దేశ ద్రోహులని అన్నారు. సమ సమాజ నిర్మాణమే సిపిఐ ధ్యేయం అన్నారు. అంతరాలు లేని సమాజం కోసం కమ్యూనిస్టుల పోరాటం చేస్తున్నారని అన్నారు. అంతరాలు లేని సమసమాజ నిర్మాణమే ధ్యేయంగా సిపిఐ పనిచేస్తుందని అన్నారు.. అంతేకాకుండా స్వాతంత్రమే ధ్యేయంగా స్వాతంత్ర పోరాటంలో పాల్గొని దేశ స్వాతంత్ర కోసం పనిచేసిన ఏకైక పార్టీ సిపిఐ పార్టీ అని కొనియాడారు. ప్రజా సమస్యల పరిష్కారంలో కమ్యూనిస్టులదే కీలక పాత్ర అని, నిలువ నీడలేని ఎంతో మంది పేదలకు భూములు ఇండ్ల స్థలాలు ఇప్పించారని అన్నారు. వరంగల్ జిల్లాలో వేలాది మంది పేదలకు ఇండ్ల స్థలాలు ఇప్పించిన ఘనత సిపిఐ దేనని అన్నారు. ఈ




కార్యక్రమానికి సిపిఐ వరంగల్ జిల్లా కార్యదర్శి మేకల రవి అధ్యక్షత వహించగా కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు పంజాల రమేష్, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శులు షేక్ బాషు మియా, పనాస ప్రసాద్, జిల్లా కార్యవర్గ సభ్యులు దండు లక్ష్మణ్, బుస్సా రవీందర్, తోట చంద్రకళ, అక్కపల్లి రమేష్, వీరగోని శంకరయ్య, కందిక చెన్నకేశవులు, గడ్డం యాకయ్య, ఓర్సు రాజు, ఎండి అక్బర్, మేడిది అశోక్, తాళ్లపల్లి జాన్ పాల్, పరికరాల రమేష్, జన్ను రవి, ఆరె రాజు, శరత్, మస్క సుధీర్, చింత కింది కుమారస్వామి ,అయిత యాకుబ్, పాలక కవిత ,గోవర్ధనా చారి తదితరులు పాల్గొన్నారు.

## రైతు సమస్యలను పరిష్కరించాలి

ప్రభాతవార్త బాలసముద్రం

:డిసెంబర్ 28, 29 తేదీలలో బీహార్ రాష్ట్రం ముజఫర్ పూర్ లో జరుగుతున్న అఖిలభారత రైతు సమఖ్య జాతీయ కమిటీ సమావ్నేశ జాతీయ అధ్యక్షులు అనుభవ్ శాస్త్రి (ఉత్తరప్రదేశ్) అధ్యక్షతన సమావేశం నిర్వహించడం జరిగింది.. ఈ సమావేశానికి తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎన్ రెడ్డి హంస రెడ్డి గారు హాజరయ్యారు ఈ సందర్భంగా ఎన్ రెడ్డి హంస రెడ్డి ఈ సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రజాస్వామ్య పాలనా సూత్రాలకు కట్టుబడకపోవడాన్ని తీవ్రంగా నిరసిస్తున్నాము. న్యాయమైన డిమాండ్ల కోసం పోరాడుతున్న అన్ని రైతు సంఘాలు మరియు వేదికలతో రైతులతో సంప్రదింపులు జరపాలని సుప్రీంకోర్టు కూడా కోరింది. రైతు నాయకుడు జగ్జిత్ సింగ్ దల్లేవాల్ ప్రాణాలను కాపాడేలా కేంద్రప్రభుత్వాన్ని ఆదేశించాలని, ఢిల్లీకి పాదయాత్ర చేస్తున్న రైతులపై అణచివేత, బాష్పవాయువు ప్రయోగాలు ఆపాలని, గౌతం బుద్ధ నగర్‌లోని లక్సర్ జైలులో ఉన్న రైతులందరినీ విడుదల చేయాలని, తప్పుడు అభియోగాలను ఉపసంహరించుకోవాలని కోరుతున్నాము. ఢిల్లీ సరిహద్దుల్లో చారిత్రాత్మక రైతుల పోరాటం నేపథ్యంలో మూడు వ్యవసాయ చట్టాలను రద్దు చేసింది 9 ఆగస్టు 2024న దేశవ్యాప్తంగా వ్యవసాయంపై కార్పొరేట్ నియంత్రణకు వ్యతిరేకంగా రైతులు నిరసనను తెలియజేశారు. పోరాటాలపై రైతు సంఘాలతో చర్చలు జరపడానికి ప్రధాన మంత్రి శ్రీ.నరేంద్ర మోడీ సిద్ధంగా లేరు. పైగా, శాంతియుత ప్రదర్శనలు నిర్వహిస్తున్న రైతులపై టియర్ గ్యాస్, రబ్బర్ బుల్లెట్లు, వాటర్ ఫిరంగులు మరియు వందలాది మంది రైతులను జైళ్లలో పెట్టడం ద్వారా పంజాబ్



మరియు ఉత్తరప్రదేశ్‌లోని నోయిడాగ్రేటర్ నోయిడాలోని శంబు మరియు ఖనూరి సరిహద్దుల్లో రైతుల పోరాటాలను క్రూరంగా అణిచివేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఇది అత్యంత దురదృష్టకరం. కొత్త జాతీయ వ్యవసాయ మార్కెట్ విధానం మూడు వ్యవసాయ చట్టాలను దొడ్డి దారిన అమలు చేయాలనే కార్పొరేట్ ల వ్యూహంలో భాగం. పంజాబ్, హర్యానాలోని తిశిలీది మార్కెట్‌లలో పంటల సేకరణను అడ్డుకోవడానికి గత రెండేళ్లలో ప్రయత్నాలు చేస్తున్నారు, ఆహార సబ్సిడీపై నగదు బదిలీని ప్రోత్స హించడం ద్వారా నీది।ని నిర్వీర్యం చేయడం, ఆహార సబ్సిడీని రూ. 60,470 కోట్లు, ఎరువుల సబ్సిడీ రూ. 62,445 కోట్లు గత మూడు వరుస సంవత్సరాలలో తగ్గించింది .దేశంలో పరిమితంగా అమలవుతున్న లీలీశి, ఆహార భద్రత వ్యవస్థను నిర్వీర్యం చేసేందుకు కార్పొరేట్ శక్తులు ప్రయత్నిస్తున్నాయి. కార్పొరేట్ శక్తులు భారతదేశంలోని శ్రామిక ప్రజలను సవాలు చేస్తున్నాయి. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్లకు మాత్రమే సేవ చేసేందుకు పూనుకుంటున్నది. తక్షణమే ఈ డిమాండ్ లను పరిష్కారించాలని ఆయన అన్నారు.

## 30 న నిరసన కార్యక్రమం జయప్రదం చేయండి

నేరేడుచర్ల డిసెంబర్ 28 ప్రభాతవార్త..

అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన అమిత్ షా వెంటనే రాజీనామా చేసి బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ ఈనెల 30న జిల్లా. మండల. గ్రామాలలో వామపక్ష పార్టీల పిలుపుమేరకు నిర్వహించే నిరసన కార్యక్రమాలు జయప్రదం చేయాలని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ కోదాడ హుజూర్నగర్ సంయుక్త కార్యదర్శి వాసపల్లయ్య కోరారు. నేరేడుచర్ల లో శనివారం జరిగిన సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిరసన కార్యక్రమంలో పాల్గొని ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పి వై ఎల్ జిల్లా నాయకులు వాస కరుణాకర్, రైతు సంఘ జిల్లానాయకులు అంబటి బిక్షం, సైదులు, రజాక్, విజయ్, హుజూర్ నగర్ నియోజకవర్గ మహిళా సంఘం నాయకురాలు సిహెచ్. లక్ష్మి పావని, శ్యామల, సత్తెమ్మ, మాలాంబి నాగేంద్ర సయ్యద్ తదితరులు పాల్గొన్నారు

## ఏకశిలా జూనియర్ కళాశాల యజమాన్యం పై అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

ప్రభాతవార్త సుబేదారి:గత

బుధవారం రోజు ఏకశిలా జూనియర్ కళాశాల హాస్టల్ లో గుగులోతు శ్రీదేవి ఇంటర్ ఫస్టియర్ చదువుతున్న విద్యార్థి ఆత్మహత్య చేసుకున్న సంఘటనపై ఈరోజు అనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య గారిని కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సంఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని విజ్ఞప్తి చేయడం జరిగింది. కలెక్టర్ గారు స్పందిస్తూ సమగ్ర విచారణ జరిపిస్తా అని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ గారితో తెలంగాణ మాదిగ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు బొల్లి కొండ వీరేందర్, గివిళీనీ రాష్ట్ర అధ్యక్షులు పర్లపల్లి రవీందర్ మాట్లాడుతూ చదువుతోనే ఉన్నంత స్థాయికి చేరుకోవచ్చని భావించి పల్లెటూరు నుంచి పట్టణంకు విద్యను అభ్యాసించటానికి వస్తున్నారు విద్యార్థులు. పిల్లలను బాగా చదివించాలని వారి జీవితం బాగుపడాలని ఎన్ని డబ్బులు అయినా ఖర్చుపెట్టి ప్రైవేటు విద్యాసంస్థల్లో చదివిస్తున్నారు తల్లిదండ్రులు. కళాశాలలో చేర్చుకునే సమయంలో వసతులు, సౌకర్యాలు బాగుంటాయి భోజనము మరియు కొంతమంది మాత్రమే రూమ్ లో ఉంటారు చదువుకోటానికి ఏమి ఇబ్బందులు ఉండవు అని మాయమాటలతో విద్యార్థులను, తల్లిదండ్రులను మోసం చేస్తున్నారు ప్రైవేట్ యజమాన్యం. ఏకశిలా జూనియర్ కళాశాల యాజమాన్యం తీరుపై పలు అనుమానాలు ఉన్నాయి. ఏకశిలా యజమాన్యం నడిపిస్తున్న జూనియర్ కళాశాలకు సంబంధించిన హాస్టల్స్ కు ఎలాంటి పర్మిషన్స్ లేవు. ఫుడ్ సేఫ్టీ అధికారుల నుంచి గాని, బిజూలీది అధికారులు నుంచి గాని ఎలాంటి పర్మిషన్లు లేకుండా అక్రమంగా నడిపిస్తున్నారు. కాబట్టి ఏకశిలా జూనియర్ కాలేజ్ యజమాన్యం (గౌరు తిరుపతిరెడ్డి) పై చట్టరీత్యా చర్యలతో పాటు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో తెలుగు యువత పరకాల ఇంచార్జ్ నరేష్, బిసి అజిత్ స్టూడెంట్ ఫెడరేషన్ అధ్యక్షులు పంజాల రేవంత్, రామ్మోహన్, శివకుమార్ తదితరులు కలిశారు

## సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలంటూ ఉద్యోగులతో పాటు చిన్నారుల ఆట పాట

! ప్రభాతవార్త హనుమకొండ (విద్యా విభాగం) డిసెంబర్ 28

: జిల్లా కేంద్రం హన్మకొండలోని జయశంకర్ పార్క్ వద్ద సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగులు వినూత్న రీతిలో, తమ పిల్లలతో ఆట పాట నిర్వహించారు. సమగ్ర ఉద్యోగులందరూ సమైక్యంగా ఉండాలని, గత 18 సంవత్స రాలుగా వెట్టి చాకిరి చేస్తున్నామని, తమ డిమాండ్లను ఆమోదించే వరకు నిరసన కార్యక్రమాలు ఉంటాయని చిన్నారి పాట రూపంలో తెలియపరిచారు. తమ సర్వీస్ వెంటనే క్రమబద్ధీకరించాలని, తక్షణమే పే స్కేల్ అమలు చేయాలని, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని వారు కోరారు.

## మాట నిలబెట్టుకున్న మంత్రి

కొత్తగూడ డిసెంబర్ 28 ప్రభాత వార్త :



మండల కేంద్రం గాంధీనగర్ లోని ట్రైబల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలలో బుధవారం రోజు తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్ మరియు గ్రామీణభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు శ్రీ ధనసరి అనసూయ సీతక్క గురుకుల పాఠశాలను సందర్శించి విద్యార్థుల తో మాట్లాడారు ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థుల గురుకులంలో నీటి సమస్య ఉందని మంత్రి సీతక్క దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే స్పందించిన మంత్రి మాట్లాడుతూ అతి త్వరలో నే మీకు నీటి సమస్య తీరుస్తామని ఆ బాధ్యత కొత్తగూడ మాజీ సర్పంచ్ మల్లెల రణధీర్ చేపిస్తారని విద్యార్థులతో మంత్రి సీతక్క అన్నారు. మాట ఇచ్చిన మూడు రోజులు కాకముందే మల్లెల రణధీర్ ఆధ్వర్యంలో శనివారం రోజు బోర్ వేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీతక్క మాట ఇచ్చారు అంటే కచ్చితంగా పని చేస్తారని అనడానికి ఇదొక నిదర్శనం అని సర్కార్ చేతల ప్రభుత్వం అని రణధీర్ అన్నారు. ఈ కార్యక్రమం లో గురుకులం ప్రిన్సిపాల్ కల్పనా మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు గుమ్మడి సమ్మయ్య, వజ్జ బాలరాజు, సిరిగిరి సురేష్, ఈర్ప చందు, బోరు శీను, గురుకుల పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు